ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
31.10.2025
సంపుటి : 22
సంచిక : 39
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## సూప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నోటిఫికేషన్ విడుదల



**న్యూఢిల్లీ, (నినాదం):** సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నవంబర్ 24వ తేదీన జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న బీఆర్ గవాయ్ నవంబర్ 23వ తేదీన రిటైర్ కానున్నారు. అయితే సుప్రీంకోర్టులో జస్టిస్

➤ 2వ పేజిలో..

# తుపాను నష్టం రూ.5,265 కోట్లు



- వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు
- ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం
- ముందస్తు చర్యలతో నష్టాన్ని నివారించాం
- సకాలంలో విద్యుత్ పునరుద్ధరించాం
- అధికారులు సమన్వయంతో పనిచేయడంతో తప్పిన ముప్పు
- అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

**అమరావతి, (నినాదం):**'మొంథా' తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశామని, అందుకే నష్టం తగ్గిందన్నారు. వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. తుపాను వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోలేదన్న ఆయన.. 120 పశువులు మృత్యువాత పడినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి ఈసారి నష్టం తక్కువే ఉందన్నారు. తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నష్టం వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి కుటుంబాన్ని, ఇంటినీ జియోట్యాగింగ్ చేయగలిగాం. తుపాను వల్ల మారుతున్న పరిణామాలకు తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకున్నాం. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగినా 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగింది. అధికారులు అందరూ నిబద్ధతతో పని చేశారు. చాలా సంతోషంగా ఉందన్నారు. . ఓ వైపు వర్షం పడుతున్నా.. కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారు. గతంలో చెట్లు కూలితే.. తొలగించేందుకు వారం పట్టేది. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు.. ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాన్ మనతో దాగుడుమూతలు ఆడి.. సమస్యలు సృష్టించిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అయితే టెక్నాలజీ సాయంతో ఈ తుపాన్ నష్టాన్ని తగ్గించామని ఆయన చెప్పారు. అంతర్వేది వద్ద తీరం దాటడంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయన్నారు. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుపాన్ పరిస్థితిని అంచనా వేశామన్నారు. అంతర్వేది వద్ద తీరం దాటి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని చెప్పారు.అయితే కాకినాడలో ఈ తుపాన్ క్రాస్ చేస్తుందని అనుకున్నామని.. కానీ చివరకు నరసాపురం వద్ద తీరం దాటిందని సీఎం చంద్రబాబు వివరించారు. వారం రోజుల్లోనే పరిస్థితులను చక్కదిద్దామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేశామని.. అయితే అనుకున్న చోట కాకుండా వేరే ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వివరించారు. ఈ తుపాన్ తీరం దాటినా.. తెలంగాణలో వర్షాలు అధికంగా కురిశాయని తెలిపారు.

➤ మిగతా 2వలో..





# చంద్రబాబు ముందస్తు చర్యలతో నష్టనివారణ

- 46 వేల హెక్టార్లలో వరికి నష్టం కలిగింది
- 14 వేల హెక్టార్లలో దెబ్బతిన్న ఉద్యాన పంటలు
- కృష్ణాజిల్లా అవనిగడ్డలో పర్యటించిన డిప్యూటి సిఎం
- బాధిత రైతులతో మాట్లాడి భరోసా ఇచ్చిన పవన్ కళ్యాణ్

**విజయవాడ, (నినాదం):** ముందస్తుగా తీసుకున్న చర్యలతో తుఫాన్ నష్ట నివారణ కొంత వరకు తగ్గించగలిగామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని కొనియాడారు. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించారు.కోడూరు మండలం కృష్ణాపురం గ్రామంలో పర్యటించారు. 'మొంథా' తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కూడా ఉన్నారు. అలాగే పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బ తిన్నాయని వెల్లడించారు. చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. డ్రైన్ల పూడికతీతల ద్వారా నీరు నిల్వ లేకుండా చేశామన్నారు.

ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నేడు నష్టం చాలా వరకు తగ్గిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆక్వా రైతుల ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని.. సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామన్నారు. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేసేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## మున్నేరు, కృష్ణా ప్రవాహాలపై నిరంతర అప్రమత్తత

- ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందుతుంది
- రైతుల క్షేమం, సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం చొరవ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



మిగతా 2వ పేజిలో..

## ప్రజలు కష్టాల్లో ఉంటే అబద్ధాలు ప్రచారమా

జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు

మిగతా 2వ పేజిలో..



## దక్షిణ కొరియా వేదికగా చైనా, అమెరికా నేతల భేటీ

- జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతంగా సాగింది
- 10శాతం టారిఫ్‌లను తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన



**న్యూఢిల్లీ, (నినాదం):**అమెరికా–చైనాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ ఇరు దేశాల అధినేతలు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. దక్షిణ కొరియా వేదికగా వీరిద్దరూ గురువారం భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటల పాటు అంతర్గతంగా సమావేశమైన వీరు పలు కీలక అంశాలపై చర్చలు

➤ మిగతా 2వలో..

## తుపాన్‌తో వరిపంటకు తీవ్ర నష్టం



- పైరు పొట్ట దశలో ఉండగా తుపాను దెబ్బ
- 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి
- రైతులకు తోడుగా నిలబడాలని పార్టీ నేతలకు జగన్ పిలుపు

**అమరావతి, (నినాదం):**తుపాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మొంథా తుపాను నేపథ్యంలో పార్టీ నేతలతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను ప్రభావంపై పార్టీ నేతలతో చర్చించారు. పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది. దీనివల్ల దిగుబడులు బాగా దెబ్బతింటాయి. నేలకొరిగిన పంట తిరిగి నిలబడ్డం కష్టమయ్యే పరిస్థితి. దాదాపు 25 జిల్లా ల్లో ప్రభావం చూపింది. ఉన్న సమాచారం ప్రకా రం 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతి న్నాయి. 11 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం దాటి ల్లింది. 1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరు శనగ, 2 లక్షల ఎకరాల్లో మొక్క జొన్న, 1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయి. పార్టీ పరంగా రైతులకు తోడుగా నిలబడాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. మన ప్రభుత్వంలో ఆర్బీకేల

➤ మిగతా 2వలో..

## 3న కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా

కమిషనర్‌కి నోటీసు ఇచ్చిన కాంట్రాక్టర్లు



**విజయనగరం:** నగర పాలక సంస్థ లో పలు అభివృద్ధి పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు కు రావాల్సిన బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిపివేసి, నవంబర్ 3 తేదీన నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్యకు నోటీసు ఇచ్చినట్లు కాంట్రాక్టర్లు తెలియజేశారు.

➤ మిగతా 2వలో..

# రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్



- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- నష్టాలను అంచనా వేసి వివరాలను తెలియచేయాలి
- విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- వివరాలు ఎప్పటికప్పుడు మంత్రులకు చేరవేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి
- నేడు వరంగల్, హుస్నాబాద్‌లలో సిఎం పర్యటన

**హైదరాబాద్, (నినాదం):** ఇది వరి కోతల కాలం..కానీ అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అధికారుల అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్లు సీఎంకు వివరించారు. దెబ్బతిన్న పంటలు, రహదారులకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర ప్రభుత్వం నుంచి పొందే వరదసాయం అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తానని సీఎం రేవంత్ తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాల్టి వరంగల్ పర్యటనను వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. తుపాను ప్రభావిత జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు

➤ మిగతా 2వలో..

## జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య

- మంత్రివర్గ విస్తరణను వెంటనే ఆపాలి
- అజారుద్దీన్‌కు పదవి కేవలం మైనార్టీలను దువ్వడమే
- ఎన్నికల అధికారికి బిజెపి నేతల ఫిర్యాదు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసేలా చేస్తున్న మంత్రివర్గ విస్తరణను ఆపాలని బిజెపి ఎన్నికల సంఘాన్ని కోరింది. ఇది కేవలం ఓ వర్గం వారిని మచ్చిక చేసుకునే చర్య తప్ప మరోటి కాదని పేర్కొంది. ఓ వర్గం ఓట్ల కోసమే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేపట్టారని విమర్శించారు. అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్‌లో పోటీ చేశారని భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణను ఆపాలని సీఈవోను కోరారు. తెలంగాణ భాజపా నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి

➤ మిగతా 2వలో..



## 3న కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా

గురువారం ఉదయం కమిషనర్‌కు నోటీసు కాంట్రాక్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము గత 2 సంవత్సరములుగా పూర్తి చేసిన పనులుకు ఈ నాటి వరకు బిల్లులు చెల్లింపులు జరగలేదన్నారు. దీనివలన మేము ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అయినప్పటికినీ మీరు మమ్ములను పిలిచి క్రొత్తపనులకు టెండర్లు వేయండి పనులు చేసిన వెంటనే పేమెంటు ఇస్తానని చెప్పి మాట ఇచ్చారన్నారు. కానీ మేము సకాలంలో పనులు పూర్తి చేసినప్పటికి నేటి వరకు మాకు పేమెంటులు ఇవ్వటం జరగలేదన్నారు. గత బిల్లులు పేమెంట్సులు రాక క్రొత్త బిల్లులకు పేమెంటులు ఇవ్వకపోవడం వలన బ్యాంకుల నుండి మరియు ఇతర వ్యక్తుల నుండి తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని, మానసిక ఒత్తిడికి లోనువుతున్నామన్నారు. ఎన్ని ఇబ్బందులు పడుతున్నా మామీద త్వరితగతిన పనులు చేయమని మీరు మరియు ఇంజనీరింగు విభాగం వారు ఒత్తిడి తీసుకువస్తున్నారన్నారు. అంతే కాకుండా మాకు నోటీసులు జారీచేస్తుయున్నారన్నారు. ఈ విషయమై మా కోర్ కమిటీ సభ్యులు తమ పిలుపు మేరకు తే 25-10-2025ది శనివారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు మీరు సమావేశం నిర్వహించారు. కానీ మీరు మాకోర్ కమిటీ సభ్యులు చర్చించిన అంశాలు పై మీ నుండి మాకు సానుకూల స్పందన రాకపోవటం వలన తే 03-11-20258 సోమవారం నుండి ప్రస్తుతం చేస్తున్న పనులు నిలుపుదల చేసి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు ఎదుట ధర్నా చేయుటకు నిర్ణయించుకొని ఈ నోటీసు ద్వారా తెలియజేస్తున్నామన్నారు. నోటీసు ఇచ్చిన వారిలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టులు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.బంగార్రాజు, అర్.రాజ్కుమార్, గౌరవ అధ్యక్షులు ఎం.లింగారావు,పి.అశోక్, సబ్యులు నరేంద్ర, పి.శ్రీనివాసరాజు, డి.శ్రీనివాస్, వాసుదేవరావు, కె.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాస్, సత్యన్నారాయణ, సబ్యులు పాల్గొన్నారు.

## తుపాన్‌తో వరిపంటకు తీవ్ర నష్టం

వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది. ప్రతి పంటకూ ఇ-క్రాప్ చేసే వాళ్లం. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయం తో గట్టిగా పనిచేసేది. ఉచిత పంటలబీమాతో రైతులకు భరోసా ఉండేది. 80 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా అందుబాటులో ఉండేది. 70 లక్షల ఎకరాల పంట బీమా పరిధిలో ఉండేది. ఇవాళ ప్రీమియం కట్టిన రైతులు 19 లక్షలమందికి మాత్రమే బీమా అందుబాటులో ఉంది. మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు మనం అండగా ఉండాలన్నారు. 16 నెలల్లో అల్పపీడనలు, వాయుగుండాలు, తుపాన్లు కారణంగా 16 వచ్చాయి. ఎంతమందికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందింది, నష్టపోయిన రైతులను ఎంతమందిని ఆదుకున్నారు చూస్తే.. గుండుసున్నాయే కనిపిస్తుంది. ఏ రైతునూ ఆదుకున్న పరిస్థితి లేదు. ఇ-క్రాప్ అందించిన పరిస్థితి కూడా లేదు. వాళ్లు వేసిన అరకొర లెక్కల ప్రకారమే 5.5 లక్షలమంది రైతులకు రూ.600 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. మిర్చికి క్వింటాలుకు రూ.11,781కి కొనుగోలు చేస్తామన్నారు ఒక్క రూపాయికూడా రైతుకు ఇవ్వలేదు. పొగాకును కొనుగోలు చేస్తామ న్నారు దిక్కూ మొక్కూ లేదు. మామిడిని కిలో రూ.12లకు కొనుగోలు చేస్తామన్నారు. ఒక్క రైతుకూ మంచి చేయలేదు. తర్వాత హెక్టారుకు రూ.50వేలు ఇస్తామన్నారు. అదికూడా ఇచ్చిన పాపాన పోలేదని జగన్ విమర్శించారు.

## సూప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

సూర్యకాంత్ సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను నియమించాలంటూ కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సిఫార్సు చేసిన కొన్ని గంటల్లోనే జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్‌కు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన అధికారాలను వినియోగించి.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి నియమించారని తెలిపారు. 2025, నవంబర్ 24వ తేదీన భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారని పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బాధ్యతలు చేపట్టనున్న ఆయకు హృదయపూర్వక అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య

సుదర్శన్‌రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని అందులో పేర్కొన్నారు. మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్ణయించారు. ఈ నెల 31న విస్తరణకు అవకాశం ఉందని, అజారుద్దీన్‌కు ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కొందరు మంత్రుల శాఖల్లో మార్పులు జరగవచ్చని కూడా తెలుస్తోంది. ఈక్రమంలో సీఈవోను భాజపా నేతలు కలిసి ఫిర్యాదు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయ న్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని అంటూ పాయల్ శంకర్ అన్నారు. ఒకవేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలి అనుకుంటే ఎన్నిక తర్వాత ఇవ్వాలి. కానీ ఉన్నఫళంగా మంత్రివర్గ విస్తరణ చేయడం, అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ అంశాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. మర్రి శషిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల లబ్ది కోసం ఒక వర్గం ఓట్లు కోసం అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తున్నారు. ఆ వర్గంపై ప్రేమ ఉంటే గతంలో ఎందుకు ఇవ్వలేదు. మంత్రి పదవి ఆశ చూపి ఆ వర్గాన్ని మోసం చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. కోడ్ ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాలంటూ కోరాం. సినీ కార్మికులను ప్రభావితం చేసేలా ప్రకటనలు చేయడంకోడ్ ఉల్లంఘనే అవుతుందన్నారు.

## తెనాలిలో బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

**గుంటూరు:** మొంథా తుఫాన్ ప్రభావంతో తెనాలి పట్టణంలో అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న పేదలకు గురువారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు కాలనీలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న మంత్రి మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో 4,553 పునరావాస కేంద్రాలలో 9,451 మందికి ఆశ్రయం కల్పించామన్నారు.

పట్టణంలో 8 పునరావాస కేంద్రాలలో ఉన్న 615 మందికి 25 కేజీల చొప్పున బియ్యం, కూరగాయలు, సరుకులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనా సింహ, తహసిల్దార్ కెవి గోపాలకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక, కమిషనర్ బి రామ అప్పలనాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దక్షిణ కొరియా వేదికగా చైనా, అమెరికా నేతల భేటీ

జరిపారు. జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. జిన్‌పింగ్ తో భేటీ అద్భుతంగా జరిగింది. మా సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీకి దక్షిణకొరియాలోని బూసాన్ నగరంలో గల అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వేదికైంది. విమానాశ్రయంలో వీరిద్దరూ సమావేశమవడంపై కొంతమంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, షెడ్యూల్ కారణాల వల్లే మీటింగ్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. వాస్తవానికి ట్రంప్ బుధవారమే దక్షిణకొరియా నుంచి వెళ్లిపోవాల్సింది. దానికంటే ముందు నిన్న సాయంత్రం జిన్‌పింగ్‌తో భేటీ అవ్వాలని అమెరికా అధ్యక్షుడు భావించారు. సమయాభావం కారణంగా సమావేశాన్ని గురువారం ఉదయానికి మార్చారు. చివరి నిమిషంలో నిర్ణయం తీసుకోవడంతో.. ఎయిర్‌పోర్టులోనే భేటీకి ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం అనంతరం దక్షిణ కొరియా నుంచి ట్రంప్ వెళ్లిపోయారు. ఫెంటనిల్ తయారీలో వాడే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ తీవ్రంగా శ్రమిస్తారని నేను విశ్వసిస్తున్నా. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నా. దీంతో బీజింగ్‌పై మొత్తం టారిఫ్‌లు 57శాతం నుంచి 47శాతానికి దిగి రానున్నాయి. ఇక, అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కా రమైందని అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు. ఇకపై చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. ఈ ఖనిజాలను ఏడాది పాటు అగ్రరాజ్యానికి ఎగుమతి చేసేలా ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అరుదైన ఖనిజాల కారణంగానే ఇటీవల ట్రంప్ చైనాపై 100శాతం సుంకాల హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. తాజా డీల్‌తో బీజింగ్‌కు ఊరట లభించినట్లయ్యింది. ఇక చైనాతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్ గొప్ప నేత అని, ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తానని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం నా అమెరికాతో కలిసి పనిచేసేందుకు చైనా అంగీకరించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్యటిస్తానని వెల్లడించారు. ఆ తర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా అమెరికాకు వస్తారని అన్నారు.

# మున్నేరు, కృష్ణా ప్రవాహాలపై నిరంతర అప్రమత్తత

విజయవాడ: తెలంగాణ ప్రాంతంలో కురిసిన వర్షాలతో మున్నేరుకు వరద పోటెత్తుతోందని.. ఈ నేపథ్యంలో మున్నేరుతో పాటు కృష్ణానదిలోని వరద ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యతో కలిసి కీసర వంతెన వద్ద మున్నేరు వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు వివిధ ప్రాంతాల్లో మున్నేరు వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కృష్ణా, మున్నేరు, కట్టలేరు, వైరా, పాలేరులోని ప్రవాహాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామని.. మున్నేరుకు అటూఇటూ ఉన్న 40 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు. ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బందిలేకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామని.. గ్రామ సచివాలయాలు, పాఠశాలలను సిద్ధంగా ఉంచామని, ఏ ఇబ్బంది తలెత్తినా వెనువెంటనే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు. జాతీయ రహదారులు (ఎన్‌హెచ్), ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయ రహదారులకు సంబంధించి కూడా ప్రణాళికలు ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ల్గ÷తులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. నష్టాల తుది అంచనాల నివేదికలకు అనుగుణంగా నష్టపోయిన ప్రతిరైతుకూ పరిహారం అందించి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అన్నదాతల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని, సూచనలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీకి కూడా వరద నీరు పోటెత్తుందోని.. ఈ నేపథ్యంలో బ్యారేజీకి ఎగువున, దిగువున ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే హెచ్చరికలు జారీచేశామన్నారు.

# నేటినుంచి రేడియాలజిస్టుల మహాసభ

## గీతం వర్సిటీ వేదికగా మూడురోజుల సభలు



**విశాఖపట్నం:** గీతం మెడికల్ కాలేజ్ ఆడిటోరియం వేదిక గా ఈ నెల అక్టోబర్ 31, నవంబర్ 1, 2 తేదీలలో రాష్ట్ర రేడియాలజిస్టుల వార్షిక మహాసభ జరుగనుందని ఎపిఐఆర్ఐఎ అధ్యక్షుడు డాక్టర్ వి. సురేష్ (డాల్ఫిన్ డయాగ్నస్టిక్స్) తెలిపారు. గురువారం ఉదయం విశాఖపట్నంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ మహాసభలను పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ , రేడియాలజిస్టు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సంయుక్తంగా ప్రారంభిస్తారని గీతం ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ గీతాంజలి బాట్ మానాభనే, ఎన్ఆర్ఐ రేడియాలజిస్టు డాక్టర్ ముక్కమాల అప్పారావు, నేషనల్ ఐఆర్ఐఎ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.వి. మోహన్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. సదస్సు మొదటి రోజు, అక్టోబర్ 31న, ఫీటల్ రేడియాలజీపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నామని రాష్ట్రంలో తొలిసారిగా సిమ్యులేషన్ పద్ధతిలో భ్రూణ దశలోని శిశువుపై ఇమేజింగ్ ఆధారిత ఇంటర్వెన్షన్ విధానాలైన అమ్నియోసెంటీసిస్, షంట్ ప్లేస్‌మెంట్‌లను ప్రత్యక్షంగా ప్రదర్శించనున్నామని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు తమిళనాడుకు చెందిన డాక్టర్ భావహరణ్, మహారాష్ట్రకు చెందిన డాక్టర్ శిల్పా సతర్కర్, బెంగళూరుకు చెందిన డాక్టర్ కృష్ణ ప్రధాన ఫ్యాకల్టీగా వ్యవహరించ నున్నారని తేలిపారు. రెండవ ,మూడవ రోజుల్లో వైద్య ఉపన్యాసాలు, ప్యానెల్ చర్చలు శాస్త్రీయ పత్రాల ప్రదర్శనలు జరుగనున్నాయి. ఈసారి రికార్డు స్థాయిలో 160 రేడియాలజీ పరిశోధనా పత్రాలు సమర్పించబడ్డాయి. వీటిలో ఉత్తమ 12 పత్రాలను వేదికపై ప్రదర్శించి, అత్యుత్తమ మూడు పత్రాలకు పురస్కారాలు అందజేయనున్నామని అన్నారు. ప్రత్యేక ఆకర్షణగా రాష్ట్ర స్థాయి రేడియాలజీ క్విజ్ నిర్వహించనున్నారు. దీనిని ఎయిమ్స్ న్యూ ఢిల్లీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ రాజుశర్మ నిర్వహించనున్నారు. ఆయనే ఈ సంవత్సరపు ప్రతిష్ఠాత్మకమైన 'కాకర్ల సుబ్బారావు ఉపన్యాసం'ను కూడా ఇవ్వనున్నారని అదేవిధంగా తిరుపతికి చెందిన ఎస్.వి.ఐ.ఎం.ఎస్. ప్రొఫెసర్ ఆఫ్ రేడియాలజీ డాక్టర్ ఎ. వై. లక్ష్మి కి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందజేయనున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా పొరుగు రాష్ట్రాల నుంచి సుమారు 750 మంది రేడియాలజిస్టులు, వైద్య అధ్యాపకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల రేడియాలజీ విభాగాధిపతులు హాజరై వైద్య విద్యలో కొత్త ధోరణులు, టెక్నాలజీ వినియోగం, రేడియాలజీ శిక్షణలో అభివృద్ధి మార్గాలు వంటి అంశాలపై చర్చించనున్నారని తెలిపారు. ఈ సమావేశం సందర్భంగా ఎపి ఐఆర్ఐఎ జనరల్ బాడీ మీటింగ్‌లో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారని ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశంలో డాక్టర్ బుజ్జిబాబు (హెచ్.ఓ.డి., కె.జి.హెచ్.), ప్రొఫెసర్ ఉమా మహేశ్వరరావు, డాక్టర్ వర్మ (హెచ్.ఓ.డి., అపోలో ఆసుపత్రులు), డాక్టర్ రఘు (గీతం కళాశాల) పాల్గొన్నారు.

# పెన్నానదిలో భారీగా వరదప్రవాహం

## సంగం బ్యారేజీకి కొట్టుకు వచ్చిన భారీ బోటు - సమయస్ఫూర్తితో బోటును ఒడ్డుకు చేర్చిన అధికారులు

విజయవాడ: మొంథా తుఫాన్ ప్రభావంతో పెన్నా నదిలో ఉధృతంగా పెరిగిన వరద ప్రవాహం నెల్లూరు జిల్లాలోని సంగం బ్యారేజ్‌కు భారీ ప్రమాదం కలిగించే పరిస్థితి ఏర్పడింది. వరదలో కొట్టుకుపోయిన 30 టన్నుల భారీ బోటు బ్యారేజ్ గేట్లకు అడ్డంగా పడటంతో అధికారులు అప్రమత్త మయ్యారు. తక్షణ చర్యలు చేపట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. తుఫాన్ కారణంగా రికార్డు స్థాయిలో కురిసిన వర్షాలు వాగులు, వంకలు పొంగిపొర్లేలా చేశాయి. పెన్నా నదిపై ఉన్న సంగం బ్యారేజ్‌కు లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చింది. అదే సమయంలో భారీ బోటు ప్రవాహంలో కొట్టుకుపోయి బ్యారేజ్ వైపు చేరింది. అది గేట్లను తాకే పరిస్థితి వస్తే బ్యారేజ్‌కు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉండటంతో అధికారులు వేగంగా చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల సంఘటనా స్థలానికి చేరుకుని పర్యవేక్షణ చేపట్టారు. వారి ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు గస్తీ సిబ్బంది, పోలీసు విభాగం, వ్యవసాయ శాఖ అధికారులు సమిష్టిగా పని చేశారు. దాదాపు 100 మంది సిబ్బంది సహకారంతో ఆ బోటును విజయవంతంగా వెలికితీశారు. మొత్తం 3.85 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి ఆధారమైన సంగం బ్యారేజ్ ప్రమాదం నుంచి బయటపడడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. జిల్లా యంత్రాంగం సమయోచితంగా స్పందించిందని సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. హోం మంత్రి వంగలపూడి అనిత కూడా అధికారులను అభినందిస్తూ, ఆ బోటు అలాగే కిందకు వెళ్లి ఉంటే బ్యారేజ్ గేట్లను ఢీకొని భారీ నష్టం జరిగేదేనని పేర్కొన్నారు. అధికారుల ప్రకారం, బిరపేరు, బొగ్గేరు వాగుల్లో అకస్మాత్తుగా నీటి మట్టం పెరగడంతో బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు సంగం బ్యారేజ్ వద్ద నీరు 11 అడుగులకు చేరుకుంది. ఈ వరద వేగం కారణంగా వంతెన రైలింగ్‌కు కట్టిన మూడు బోట్ల తాళ్లు తెగిపోయాయి. వాటిలో ఒకటి ఇసుక తిన్నెల్లో చిక్కుకోగా, మరోటి కనిగిరి రిజర్వాయర్ వైపుకు వెళ్లింది. మూడో బోటు మాత్రం బ్యారేజ్‌కు కేవలం 400 మీటర్ల దూరంలో నిలిచిపోవడంతో వెంటనే చర్యలు తీసుకుని రక్షించారు. అధికారుల చాకచక్యంతో నెల్లూరు సంగం బ్యారేజ్ పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకుందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

## అజారుద్దీన్ కోసం ప్రత్యేకం - రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు

**హైదరాబాద్తై :** తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గురికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే తనకు హామీ ఇచ్చి పక్కన పెట్టారని రాజగోపాల్ రెడ్డి పదేపదే విమర్శలు చేస్తున్నా ఆయనకు మాత్రం అవకాశం దక్కకపోవడం గమనార్హం.

# రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్

క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. దానికి అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని తెలిపారు. దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రోడ్లపై బ్రిడ్జిలు, లోలెవల్ కాజ్‌వేల వద్ద వరద నీరు నిలిచినా, రోడ్లు దెబ్బతిన్నా.. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు, కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలియజేయాలని పేర్కొన్నారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రాజెక్టుల ఇన్ ఎ÷-లో, అవుట్ ఎ÷-లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వివరించారు. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నట్లు రేవంత్ వెల్లడించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారులు బాధితులను ఆదుకునే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## తుపాను నష్టం రూ.5,265 కోట్లు

గతంలో బుడమేరు వరదను సైతం ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.భారీ వర్షాల కారణంగా ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేశామన్నారు. విపత్తుల సమయంలో అన్నింటినీ సరిచేశామని చెప్పారు. ఇక గ్రామ, వార్డు సచివాలయాలను యాక్టివ్ చేశామన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలో అధికంగా వర్షాలు పడ్డాయని తెలిపారు. వర్షాల వల్ల వరదలు వచ్చాయని.. పులిచింతల వద్ద భారీగా వరద నీరు వచ్చి చేరిందని వివరించారు. పంట నష్టంపై నివేదిక అందజేయాలని అధికారులను సీఎం చంద్రబాబు కోరారు. ఐదు రోజుల్లో పంట నష్టంపై నివేదిక అందజేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ తుపాన్ కారణంగా.. వరి, మొక్కజొన్న, పత్తి, అరటి, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే.

## ప్రజలు కష్టాల్లో ఉంటే అబద్దాలు ప్రచారమా

విజయవాడ:రాష్ట్ర ప్రజలు కష్టాల్లో ఉంటే.. గదిలో కూర్చొని జగన్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి.. సిగ్గులేకుండా అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మొంథా తుపాను నేపథ్యంలో కృష్ణా జిల్లా పెనమలూరు, వెంట్రుపగడలో మంత్రి పర్యటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదు రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా.. కేవలం విమానం లేదన్న సాకుతో బెంగళూరు నుంచి రాని వ్యక్తి.. గదిలో కూర్చొని విష ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పంటల బీమాపై జగన్ పచ్చి అబద్దాలు చెబుతున్నారు. దమ్ముంటే టెలీకాన్ఫరెన్స్‌లో చేసిన వ్యాఖ్యలపై జగన్ చర్చకు రావాలి. వాస్తవ నివేదికలతో మేం కూడా చర్చకు వస్తాం. గత ప్రభుత్వం 40? కూడా చేయని ఈ-క్రాప్‌ను మేం 95శాతం చేశాం. మామిడికి కేజీకి రూ.4 ఇచ్చి రూ.300 కోట్లు ఖర్చు పెడితే.. మామిడి రైతులను పట్టించుకోలేదని దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ బీమా వాటా చెల్లించలేదని సాక్షాత్తు అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి బహిరంగంగా చెప్పారు. రైతుల ప్రతి విషయంలోనూ అబద్దాలు ప్రచారం చేస్తూ.. వైకాపా నేతలు అభాసుపాలవుతున్నారని అచ్చెన్నాయడు అన్నారు.?

## అజారుద్దీన్‌ఎందుకీ అక్కసు

- బిజెపి తీరుపై మండిపడ్డ కాంగ్రెస్
- దేశానికి కీర్తి తెచ్చిన ఘనత అజ్జూదన్న భట్టి
- బిజపి విమర్శలను కొట్టి పారేసిన పిసిసి చీఫ్

హైదరాబాద్తై: మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ భాజపా నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ను ఆశ్రయించడాన్ని కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇందులో అజారుద్దీన్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, మన కీర్తిపతాకలను రెపరెపలాడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవద్దని లేఖలు రాస్తున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన క్రీడాకారుడని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలి. కానీ.. మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖ రాయడం దురదృష్టకరం అంటూ విమర్శించారు. భారత రాష్ట్ర సమితిని గెలిపించడంలో భాగంగానే భాజపా నేతలు లేఖ రాశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాజపాకు భారాస సహకరించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాజపా ఎలాగూ గెలవదు కాబట్టి బలహీన వ్యక్తిని నిలబెట్టింది. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా గవర్నర్‌పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో అన్నారు. ఇంతకన్నా దారుణం ఏముంటుందన్నారు. మైనార్టీలకు బిజెపి వ్యతిరేకమని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. నాడు భారత క్రికెట్ జట్టుకు అజారుద్దీన్ సేవలందించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు. అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి కేబినెట్‌లోకి తీసుకోవాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మైనార్టీకి అవకాశమిస్తే అడ్డుతగిలేలా విషం వెళ్లగక్కుతున్నారు. ఈసీ వద్ద ఆపాలని భాజపా నేతలు ప్రయత్నిస్తున్నారు. గొప్ప క్రీడాకారుడికి మంత్రివర్గంలో అవకాశం వస్తుంటే అనైతికంగా అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. మైనార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో కేబినెట్‌లో అవకాశం ఆలస్యమైంది. అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం ద్వారా మైనార్టీలకు సంక్షేమానికి పాటుపడుతున్నాం. భాజపా ద్వంద్వ వైఖరిని ప్రజలు తెలుసుకోవాలి. ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. రాజస్థాన్‌లో ఉపఎన్నిక వేళ భాజపా అభ్యర్థిని మంత్రిగా చేశారు. భాజపాకు రాజస్థాన్‌లో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఉంటుందా అని పిసిసి చీఫ్ ప్రశ్నించారు. అజారుద్దిన్‌ను కేబినేట్‌లోకి తీసుకుంటే బిజెపికి వచ్చిన నొప్పి ఏంటని మంత్రి పొన్నం అన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లవి ద్వంద్వ నీతి అని ఎద్దేవాచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారు అంటూ ఫైర్ అయ్యారు పాయల్ శంకర్.

# UNITY యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ — డిమాండ్ నోటీసు
సెక్షన్ 13(2) క్రింద

రిజిస్టర్డ్ కార్యాలయం: బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057. కార్పొరేట్ ఆఫీసు: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతాక్రజ్ (ఈ), ముంబయి-400098

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లో [illegible] యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") [illegible] నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని 60 రోజులలోగా [illegible] రుణగ్రహీత(లు)ను కోరడమైనది. [illegible] ప్రచురించడం ద్వారా జారీ చేయడమైనది.

| క్ర.సం. | రుణ ఖాతా వివరాలు | సెక్యూర్డ్ అస్తులు |
|---|---|---|
| 1 | రుణగ్రహీత(లు) పేరు: 1. [illegible] (రుణగ్రహీత)<br>2. [illegible] (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. [illegible] (సహ-రుణగ్రహీత)<br>4. [illegible] (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 30/08/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDGCTL000003292<br>రుణ మొత్తం: రూ. 1,99,00,000/-.<br>ఎన్‌పిఏ తేది: 02/10/2025.<br>డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 2,02,85,349.82 [illegible] | అస్తి 1: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, [illegible] 18-8-589/1/82, 83, 90 & 91 [illegible] అస్తి 2: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, [illegible] 18-8-589/1/82, 83, 90 & 91 [illegible] |
| 2 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>మంజూరు తేది: 24/06/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDMSME000001743<br>రుణ మొత్తం: రూ. 20,31,171/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 21,11,306.24 [illegible] | యాదాద్రి భువనగిరి [illegible] సర్వే నెం. 84/1లో 800 [illegible] 668.88 [illegible] |
| 3 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>మంజూరు తేది: 26/05/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005009872<br>రుణ మొత్తం: రూ. 12,38,006/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 12,25,221.09 [illegible] | మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ [illegible] 50.16 [illegible] 300 [illegible] 10-315 [illegible] 1195007159 [illegible] 10-314 [illegible] 10-316. |
| 4 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>మంజూరు తేది: 31/01/2022<br>రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005001633<br>రుణ మొత్తం: రూ. 18,00,000/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 16,21,442.62 [illegible] | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, [illegible] 80.00 [illegible] 11-13-85 [illegible] 1-13-85 [illegible] 1-13-84. |
| 5 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>మంజూరు తేది: 30/03/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005017613<br>రుణ మొత్తం: రూ. 25,51,494/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 25,96,830.80 [illegible] | [illegible] 564 [illegible] 217.0 [illegible] 181.44 [illegible] 100 [illegible] 4-398 [illegible] |
| 6 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>మంజూరు తేది: 30/06/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005010749<br>రుణ మొత్తం: రూ. 51,00,129/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 49,29,424.24 [illegible] | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, [illegible] 83 [illegible] 248 [illegible] 207.32 [illegible] 3-1-6/4 [illegible] 1010301472 [illegible] 3-1-6/13 [illegible] 3-1-6/3/1. |
| 7 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>మంజూరు తేది: 11/11/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDMSME000006263<br>రుణ మొత్తం: రూ. 25,37,237/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 26,39,814.08 [illegible] | [illegible] 197.00 [illegible] 164.69 [illegible] 200.0 [illegible] 1170902077 [illegible] 197 [illegible] |
| 8 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>మంజూరు తేది: 26/09/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005012495<br>రుణ మొత్తం: రూ. 31,74,424/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 15/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 31,37,182.80 [illegible] | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం. 12, [illegible] 83.6 [illegible] 8-2-684/166 [illegible] 1180811262 [illegible] |
| 9 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>మంజూరు తేది: 27/04/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDMSME000000147<br>రుణ మొత్తం: రూ. 99,03,540/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 97,81,955.58 [illegible] | గిఫ్ట్ డీడ్ [illegible] 3259/2024 [illegible] 63/2/4/2, 62/2/5/2, 63/2/5/2, 62/2/4/2 [illegible] 1815 [illegible] 1269.21 [illegible] |
| 10 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>మంజూరు తేది: 25/09/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDMSME000003928<br>రుణ మొత్తం: రూ. 35,71,339/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 15/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 37,06,392.84 [illegible] | షెడ్యూల్-1: రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మం., [illegible] 302, 302/5, 308, 308/4 & 308/5 [illegible] 135 [illegible] 874 [illegible] 888. షెడ్యూల్-2: [illegible] 890 [illegible] 873 [illegible] 891 [illegible] 889. |
| 11 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>మంజూరు తేది: 27/04/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDMSME000000274<br>రుణ మొత్తం: రూ. 99,36,615/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 98,55,883.06 [illegible] | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, [illegible] 63/2/4/2 [illegible] 1815.00 [illegible] 1269.21 [illegible] |
| 12 | రుణగ్రహీత(లు) పేరు: [illegible]<br>2. కేతావత్ మంగ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 22/03/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005017031<br>రుణ మొత్తం: రూ. 5,13,463/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 5,33,745.22 (రూపాయలు ఐదు లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల నలభై ఐదు మరియు పైసలు ఇరవై రెండు మాత్రమే) | అస్తి 1: [illegible] 60.48 చ.మీ.ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాటు యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: రోడ్డు, పడమర: లక్ష్మమ్మ ప్లాటు, ఉత్తరం: కేస్లి ప్లాటు, దక్షిణం: బిచ్చ ప్లాటు. అస్తి 2: రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి, రిజిస్ట్రేషన్‌సబ్ జిల్లా మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా, తాలకొండపల్లి మం॥, తాలకొండపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 178/1లో 72 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 01 యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: రోడ్డు, పడమర: లక్ష్మమ్మ ప్లాటు, ఉత్తరం: కేస్లి ప్లాటు, దక్షిణం: బిచ్చ ప్లాటు. |
| 13 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. కౌండిన్య ఫాస్ట్ ఫుడ్ సెంటర్ (రుణగ్రహీత)<br>2. నాగరాజ్ గౌడ్ కె(సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. కొప్పుల పెంటమ్మ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 28/08/2022<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005004703<br>రుణ మొత్తం: రూ. 15,23,052/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 14,58,943.50 (రూపాయలు పద్నాలుగు లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై మూడు మరియు పైసలు యాభై మాత్రమే) | సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా తూప్రాన్, జెడ్‌పి మెదక్, ఎంపి తూప్రాన్, జిపి నాగులపల్లి పరిధిలో తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, తూప్రాన్ మం॥, నాగులపల్లి గ్రా॥ వద్ద మొత్తం 294.0 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 245.81 చ॥మీ॥ల విస్తీర్ణములో 720.00 చ॥అ॥ల (గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి ఇంటి జిపి ఇంటినెం. 1-16తో స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: సిసి రోడ్డు, పడమర: కె రామచంద్రన్ రెడ్డి ఖాళీ స్థలం, ఉత్తరం: మెయిన్ రోడ్డు, దక్షిణం: చిట్టబోయిన దుర్గయ్య మరియు మల్లేష్ ఇల్లు. |
| 14 | రుణగ్రహీత(లు) పేరు: 1. లక్ష్మి నర్సింహ కిరాణ అండ్ జనరల్ స్టోర్ (రుణగ్రహీత)<br>2. అవునిగోని కృష్ణయ్య (సహ-రుణగ్రహీత)<br>3. అవునిగోని సరస్వతి (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరు తేది: 21/11/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005013646<br>రుణ మొత్తం: రూ. 10,58,734/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 10,54,495.86 (రూపాయలు పది లక్షల యాభై నాలుగు వేల నాలుగు వందల తొంభై ఐదు మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మం॥, రావిచెడ్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 274/8లో 185 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ 11 యావదాస్తి.<br>సరిహద్దులు:<br>తూర్పు: నక్క రామచంద్రయ్య ఇల్లు,<br>పడమర: 20 అడుగుల రోడ్డు,<br>ఉత్తరం: 20 అడుగుల రోడ్డు,<br>దక్షిణం: చాకలి బాలకిష్టయ్య ఖాళీ ప్లాటు. |
| 15 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. మహాదేవ్ సర్వీసెస్ (రుణగ్రహీత)<br>2. వేముల సంతోష్ బాబు (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. వేముల కళ్యాణి (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 25/07/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005011239<br>రుణ మొత్తం: రూ. 33,50,000/-.<br>ఎన్‌పిఏ తేది: 02/10/2025.<br>డిమాండ్ నోటీసు తేది: 15/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 34,56,872.94 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) | మేడ్చల్ (మల్కాజ్‌గిరి) జిల్లా, కీసర మం॥, దమ్మాయిగూడ గ్రామపంచాయతీ వద్ద నాగారం గ్రా॥, దమ్మాయిగూడ హెచ్/ఓ వద్ద "శ్రీ స్వామి అయ్యప్ప కాలనీ ఫేజ్ -3", సర్వే నెం. 409 & 410 లలో 330.0 చ॥గ॥లు లేదా 275.88 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 61తో స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 60, దక్షిణం: ప్లాట్ నెం. 62, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి ప్లాటు.<br>అస్తి షెడ్యూల్-1: మేడ్చల్ (మల్కాజ్‌గిరి) జిల్లా, కీసర మం॥, దమ్మాయిగూడ గ్రామపంచాయతీ, నాగారం గ్రా॥, దమ్మాయిగూడ హెచ్/ఓ వద్ద "శ్రీ స్వామి అయ్యప్ప కాలనీ ఫేజ్ -3", సర్వే నెం. 409 & 410 లలో (330.0 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 275.88 చ॥మీ॥లలో) 30.0 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 61లోని "వి.వి. రెసిడెన్సీ" లో నిర్మించబడిన 950 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, కామన్ ఏరియా కలుపుకొని మరియు కార్ పార్కింగ్ ఏరియాతో రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 203తో నివాస ఇంటి నెం. 7-840/203 (పిటిఐఎన్ నెం. 1226203401)తో స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 202, తూర్పు: స్టెయిర్‌కేస్, కారిడార్ & లిఫ్ట్, పడమర: ఖాళీ ప్రదేశం. |
| 16 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. మల్లన్న డైరీ ఫామ్ (రుణగ్రహీత)<br>2. బాలగోని అనిత (సహ-రుణగ్రహీత)<br>3. మల్లేష్ బాలగోని (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరు తేది: 30/03/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005009124<br>రుణ మొత్తం: రూ. 10,17,139/-.<br>ఎన్‌పిఏ తేది: 02/10/2025.<br>డిమాండ్ నోటీసు తేది: 15/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 9,97,981.51 (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఏడు వేల తొమ్మిది వందల ఎనభై ఒక్కటి మరియు పైసలు యాభై ఒక్కటి మాత్రమే) | రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్ క్రింద, యాదాద్రి భువనగిరి జెడ్‌పి, మండల పరిషత్ నారాయణపూర్, కొత్తగూడెం గ్రామపంచాయతీ క్రింద, యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపూర్ మం॥, కొత్తగూడెం గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 150 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 125 చ॥మీ॥ల విస్తీర్ణము (బిల్టప్ ఏరియా కలుపుకొని మరియు ఖాళీ స్థలం)లో ఎసిసి రూఫ్‌తో కవర్‌చేయబడి 506 చ॥అ॥ల ఎసిసి రూఫ్ బిల్టప్ ఏరియాతో ఇటుక గోడలతో నిర్మించబడిన ఇంటి నెం. 2-96, అసెస్‌మెంట్ నెం. 267 యావదాస్తి.<br>సరిహద్దులు: ఉత్తరం: బాలగోని బిక్షపతి ఇల్లు,<br>దక్షిణం: 20' వెడల్పు రోడ్డు,<br>తూర్పు: కొత్తగూడెం నుండి జనగాం రోడ్డు,<br>పడమర: బాలగోని యాదయ్య ఇల్లు. |
| 17 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. ఎంజి బేకరి అండ్ ఫాస్ట్ ఫుడ్ (రుణగ్రహీత)<br>2. కాసుల పావని (సహ-రుణగ్రహీత)<br>3. కాసుల సురేష్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరు తేది: 29/04/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005009556<br>రుణ మొత్తం: రూ. 25,47,911/-.<br>ఎన్‌పిఏ తేది: 02/10/2025.<br>డిమాండ్ నోటీసు తేది: 15/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 25,02,060/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల రెండు వేల అరవై మాత్రమే) | జి.పి. పెద్దగూడెం, రిజిస్ట్రేషన్‌జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా బీబీనగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి, జూలూర్ గ్రా॥, పెద్దగూడెం హెచ్/ఓ వద్ద 177.33 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 148.247 చ॥మీ॥లు (ఆర్‌సిసి రూఫ్‌తో ప్లింత్ ఏరియా 1869 చ॥అ॥లు) రెండు అంతస్తులతో కూడిన ఇంటి నెం. 2-13, (గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు బెడ్‌రూమ్‌లు, ఒక హాల్, వంటగది, పూజ గది, టాయిలెట్‌లు, ఓపెన్ ప్లేస్ & మొదటి అంతస్తులో రెండు బెడ్‌రూమ్‌లు, ఒక హాల్, వంటగది, పురాజ్ గది, టాయిలెట్‌లు & బాల్కనీ ఉన్నాయి) యావదాస్తి.<br>సరిహద్దులు:<br>తూర్పు: 3.0" కంబైన్డ్ లేన్ & దొంతిరెడ్డి సత్తిరెడ్డి ఇల్లు.<br>పడమర: దొంతిరెడ్డి సత్తిరెడ్డి ఇల్లు.<br>ఉత్తరం: 15.0" వెడల్పు గల రోడ్డు<br>దక్షిణం: మాన్నే పెంటారెడ్డి ఇల్లు |
| 18 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. నైస్ చికెన్ అండ్ ఎగ్ సెంటర్ (రుణగ్రహీత)<br>2. అనంత శైలు (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. నరేందర్ మన్నె (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 31/10/2020<br>రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005000186<br>రుణ మొత్తం: రూ. 15,00,000/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 12,34,590.04 (రూపాయలు పన్నెండు లక్షల ముప్పై నాలుగు వేల ఐదు వందల తొంభై మరియు పైసలు నాలుగు మాత్రమే) | ఎస్.ఆర్.ఓ. మహేశ్వరం క్రింద రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మం॥, కందుకూర్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 543 (కొత్త సర్వే నెం. 737)లో 131.00 చ॥గ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసి రూఫింగ్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1179.00 చ॥అ॥లు, ఆర్‌సిసి రూఫింగ్ యొక్క మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 1179.00 చ॥అ॥లతో ఇంటి 3/4వ వంతు వాటా కలిగి ఇంటి నెం. 7-168తో యావదాస్తి.<br>సరిహద్దులు:<br>ఉత్తరం: 15'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: కందుకూర్ క్రాస్ రోడ్డు నుండి మీర్‌ఖాన్‌పేట వరకు రోడ్డు, తూర్పు: జర్పుల వెంకటేష్ ఇల్లు,<br>పశ్చిమం: 15'-0" వెడల్పు రోడ్డు. |
| 19 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. పాండురంగ కిరాణ అండ్ జనరల్ స్టోర్ (రుణగ్రహీత)<br>2. ఇ జయశ్రీ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. ఇ పాండురంగ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరు తేది: 30/09/2023 & 28/10/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005012733 & USFBHYDMSME000005556.<br>రుణ మొత్తం: రూ. 76,36,372/-.<br>ఎన్‌పిఏ తేది: 02/10/2025.<br>డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది).<br>డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 74,81,479.18 (రూపాయలు డెబ్బై నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది మరియు పైసలు పద్దెనిమిది మాత్రమే) | షెడ్యూల్-1: జిల్లా రిజిస్ట్రార్ రంగారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ తాండూర్ అధికార పరిధి క్రింద, జీవని గ్రామపంచాయతీ, వికారాబాద్ జిల్లా, బషీరాబాద్ మం॥, జీవని గ్రా॥ వద్ద 121 చ॥గ॥లు లేదా 101 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 8-34 స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: సేరి & కుర్వ ఆశప్ప ఇల్లు, పడమర: సి.సి. రోడ్డు, ఉత్తరం: సేరి & కుర్వ సాయిలు, దక్షిణం: సిసి రోడ్డు.<br>షెడ్యూల్-2: జిల్లా రిజిస్ట్రార్ రంగారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ తాండూర్ అధికార పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం, వికారబాద్ జిల్లా, బషీరాబాద్ మం॥, జీవని గ్రా॥ వద్ద 142 చ॥గ॥లు లేదా 118.72 చ॥మీ॥ల విస్తీర్ణములో 200 చ॥అ॥ల ప్లింత్‌ఏరియా నిర్మాణం, షాబాద్ స్టోన్ స్లాబ్డ్ రూఫ్‌తో కవర్‌చేయబడి ఇంటినెం. 5-69 పాతది, జీవంగి కొత్త నెం. 7-41 స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): ఇంటి నెం. 5-69 పాతది, కొత్త నెం. 7-41 సరిహద్దులు: ఉత్తరం: ఆర్ & బి రోడ్డు నుండి బషీరాబాద్, దక్షిణం: జగంగ నాగయ్య ఇల్లు, తూర్పు: జి.పి. రోడ్డు, పడమర: సేరి & కె. లాలమ్మ. |
| 20 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. పూలె మెడికల్ అండ్ సర్జికల్స్ (రుణగ్రహీత)<br>2. పానుగంటి ప్రవీణ్ కుమార్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. పానుగంటి ఎల్లమ్మ (సహ-రుణగ్రహీత)<br>4. పానుగంటి నవీన్(సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 28/02/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005016423.<br>రుణ మొత్తం: రూ. 99,99,999/-.<br>ఎన్‌పిఏ తేది: 02/10/2025.<br>డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది).<br>డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 1,01,31,629.90 (రూపాయలు ఒక కోటి ఒక లక్ష ముప్పై ఒక్క వేల ఆరు వందల ఇరవై తొమ్మిది మరియు పైసలు తొంభై మాత్రమే) | షెడ్యూల్-1: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, పీర్జాదిగూడ గ్రా॥ వద్ద సర్వే నెం. 37లో ప్లాట్ నెం. 78/భాగము & 79లలో మొత్తం భూమి 451 చ॥గ॥లు లేదా 377.08 చ॥మీ॥ల 24 చ॥గ॥లు లేదా 20.06 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతో నిర్మించబడిన "శ్రీ సాయి ఆదిత్య రెసిడెన్సీ"లోని 825 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, కమాన్ ఏరియా కలుపుకొని మరియు కార్ పార్కింగ్ ఏరియాలతో 4వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 401, డోర్ నెం. 1-48/401 (అసెస్‌మెంట్ నెం. 1198000243) యావదాస్తి. ప్లాట్ నెం. 78/భాగము & 79లో 311 చ॥గ॥లు గల ఇంటి నెం. 1-48 కి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం. 78/భాగము, తూర్పు: 20 వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. ప్లాట్ నెం. 78/భాగము: 140 చ॥గ॥లకు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 78/భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 77, తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401 కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 402, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: 6'-6" కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. షెడ్యూల్-2: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, చేర్యాల గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 296/2/2లో 1815 చ॥గ॥లు లేదా 1517.34 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎం. మల్లేష్ భూమి, దక్షిణం: అనిల్ భూమి, తూర్పు: సర్వే నెం. 283 లోని భూమి, పడమర: బండ్ల దారి. |
| 21 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. ప్రభాకర్ కన్‌స్ట్రక్షన్ (రుణగ్రహీత)<br>2. వి ఈశ్వరమ్మ (సహ-రుణగ్రహీత)<br>3. బాబు వొల్లెపు (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరు తేది: 24/03/2023 & 22/03/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005008580 & USFBHYDLOAN000005017398.<br>రుణ మొత్తం: రూ. 10,58,734/- & రూ. 30,89,337/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 41,49,975.94 (రూపాయలు నలభై ఒక్క లక్షల నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బాచుపల్లి గ్రా॥ మరియు మం॥ వద్ద గ్రామకంఠం లోపల భూమి విస్తీర్ణము 60 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 50.16 చ॥మీ॥లలో ఎసిసితో 200 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల నివాస ఇంటి నెం. 3-10-170 (పిటిఐఎన్ నెం. 1266314232) ఆస్తి యావదాస్తి.<br>సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):<br>తూర్పు: 20-0 వెడల్పు రోడ్డు,<br>పడమర: గల్లి/పాత్‌వే,<br>ఉత్తరం: 8 వెడల్పు గల్లి/పాత్‌వే,<br>దక్షిణం: ఇంటి నెం. 3-10/171. |
| 22 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. రవికుమార్ డైరీ ఫామ్ (రుణగ్రహీత)<br>2. జక్కుల రవి కుమార్ (సహ-రుణగ్రహీత)<br>3. వనమ్మ జక్కుల (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరు తేది: 26/12/2022.<br>రుణ ఖాతా నెం. USFBWARLOAN000005006629.<br>రుణ మొత్తం: రూ. 10,63,876/-.<br>ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 10,24,329.37 (రూపాయలు పది లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల ఇరవై తొమ్మిది మరియు పైసలు ముప్పై ఏడు మాత్రమే) | సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి మరియు వరంగల్ అర్బన్ జిల్లా (ఇంతకుముందు హన్మకొండ మం॥), ఇనవోలు మం॥, కొండపర్తి రెవెన్యూ గ్రా॥, ముల్కాలగూడెం హామ్లేట్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 231.11 చ॥గ॥లు లేదా 193.23 చ॥మీ॥ల విస్తీర్ణములో 280.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగి ఎం. టైల్స్ రూఫ్‌తో ఖాళీ స్థలం జి.పి. ఇంటి నెం. 3-40 భాగము యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 18 అడుగుల వెడల్పు గల రోడ్డు మరియు ఆ తరువాత దాతకు బహుమతిగా ఇచ్చిన బహిరంగ స్థలం, పడమర: జక్కుల మల్లేశం జి.పి.హెచ్. నెం. 3-47, ఉత్తరం: జక్కుల వెంకటస్వామి జి.పి.హెచ్. నెం. 3-41, దక్షిణం: పతి సారయ్య జి.పి.హెచ్. నెం. 3-47/1. |
| 23 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. రోలర్ కోస్టర్ రెస్టో (రుణగ్రహీత)<br>2. శంషాబాద్ జయమ్మ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. ఎస్ బాబు బాబు (సహ-రుణగ్రహీత)<br>4. శంషాబాద్ శ్రీకాంత్ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 31/12/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014903<br>రుణ మొత్తం: రూ. 51,58,356/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 50,00,669.86 (రూపాయలు యాభై లక్షల ఆరు వందల అరవై తొమ్మిది మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, అమనగల్ మండలం, పోలేపల్లి గ్రామంలో ఉన్న సర్వే నెం. 230/వియు/3/1/1 లో 33 గుంటలు లేదా 3993 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న వ్యవసాయేతర/ఖాళీ భూమి యావదాస్తి.<br>అస్తి సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):<br>తూర్పు: కె. నర్సియ్య భూమి,<br>పడమర: పడయ్య భూమి,<br>ఉత్తరం: 33 వెడల్పు రోడ్డు,<br>దక్షిణం: కె. నారయ్య భూమి |
| 24 | రుణగ్రహీత(లు) పేరు: 1. సాగర్ ఫుట్‌వేర్ (రుణగ్రహీత)<br>2. మొహమ్మద్ వహీద్ ఖాన్ (సహ-రుణగ్రహీత)<br>3. నసీర బేగం (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>4. మొహమ్మద్ వసీఫ్ ఖాన్ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 28/02/2021<br>రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005000416<br>రుణ మొత్తం: రూ. 30,00,000/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 18,08,613.08 (రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనిమిది వేల ఆరు వందల పదమూడు మరియు పైసలు ఎనిమిది మాత్రమే) | శ్రీమతి నసీరా బేగం కు చెంది ఉండి తెలంగాణ-500005, హైదరాబాద్‌లు, ఫలక్‌నుమా, చంద్రాయణగుట్ట లోని నెం. 19-4-7/బి/35/ఎ, పాత ఇంటి నెం. 19-4-7/బి/35 భాగం కలిగిన ఇంటి స్థిరాస్తి యావదాస్తి.<br>సరిహద్దులు: సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం):<br>ఉత్తరం: ఇంటి నెం. 194-7/బి/35 భాగం<br>దక్షిణం: ఇంటి నెం. 19-4-7/బి/35 భాగం<br>తూర్పు: 20 అడుగుల వెడల్పు ఉప-రహదారి<br>పడమర: 15 అడుగుల వెడల్పు ఉప-రహదారి |
| 25 | రుణగ్రహీత(లు) పేరు: 1. సాయి లంగరు (రుణగ్రహీత & తనఖాదారు)<br>2. లంగరు ఉమ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 28/03/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005017146<br>రుణ మొత్తం: రూ. 8,13,712/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 8,38,799.92 (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల ఏడు వందల తొంభై తొమ్మిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి గ్రా॥ & మం॥ వద్ద 180.0 చ॥గ॥లు లేదా 150.48 చ॥మీ॥ల విస్తీర్ణములో 100 చ॥అ॥ల ఎసిసి రూఫ్‌తో ఒక గది మరియు ఖాళీ యార్డ్ కలిగి ఇంటి నెం. 8-10 (పిటిఐ నెం. 1258202292) యావదాస్తి.<br>సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):<br>తూర్పు: లంగరు సత్తయ్య ఇల్లు, పడమర: 18'-0' వెడల్పు రోడ్డు, ఉత్తరం: లంగరు నవీన్ ఇల్లుచ దక్షిణం: లంగరు సావిత్రి ఇల్లు. |
| 26 | రుణగ్రహీత(లు) పేరు: 1. సరళ మైసమ్మ డైరీ ఫామ్ (రుణగ్రహీత)<br>2. గుండ్ల భాగ్యమ్మ (సహ-రుణగ్రహీత)<br>3. గుండ్ల సాయి రెడ్డి (సహ-రుణగ్రహీత)<br>4. జి. యాదగిరి రెడ్డి (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరు తేది: 26/02/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005007915<br>రుణ మొత్తం: రూ. 10,15,249/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 10,02,723.34 (రూపాయలు పది లక్షల రెండు వేల ఏడు వందల ఇరవై మూడు మరియు పైసలు ముప్పై నాలుగు మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, ఎస్.ఆర్.ఓ. రిజిస్ట్రేషన్ ఇబ్రహీంపట్నం అధికార పరిధి క్రింద, దండుమైలారం గ్రామపంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం రెవెన్యూ మం॥, దండుమైలారం గ్రా॥ వద్ద ఏరియా విస్తీర్ణము: 106 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 88.62 చ॥మీ॥లు, ఆర్‌సిసి రూఫ్‌తో (గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా: 663 చ॥అ॥లు గల నివాస ఇంటి నెం. 2-46 (అసెస్‌మెంట్ నెం. 146) స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాత ఖాళీ స్థలం (గుండ్ల బాగ్యమ్మ), పడమర: రోడ్డు, ఉత్తరం: దాత ఖాళీ స్థలం (గుండ్ల బాగ్యమ్మ) & గుండ్ల శ్రీనివాస్ రెడ్డి & బుచ్చి రెడ్డి ఇల్లు, దక్షిణం: రోడ్డు. |
| 27 | రుణగ్రహీత(లు) పేరు: 1. షేక్ సబిహా (రుణగ్రహీత & తనఖాదారు)<br>2. షేక్ అబ్దుల్ గప్పర్ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 31/10/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005013412<br>రుణ మొత్తం: రూ. 50,75,850/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 49,19,354/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల మూడు వందల యాభై నాలుగు మాత్రమే) | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మం॥, పోచారం మున్సిపాలిటీ క్రింద నారపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 27లో 200.0 చ॥గ॥లు లేదా 167.2 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 176 యావదాస్తి.<br>సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):<br>తూర్పు: ప్లాట్ నెం. 175, పడమర: 25'0" వెడల్పు రోడ్డు,<br>ఉత్తరం: 25'-0" వెడల్పు రోడ్డు<br>దక్షిణం: ప్లాట్ నెం. 161 |
| 28 | రుణగ్రహీత(లు) పేరు: 1. శ్రీ గార్మెంట్స్ (రుణగ్రహీత)<br>2. శోభ రాణి వడ్డేపల్లి (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. కటకం కృష్ణ శ్రీ రాఘవేంద్ర (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 16/12/2024 & 23/01/2025<br>రుణ ఖాతా నెం. USFBHYDMSME000008228 & USFBHYDMSME000009610<br>రుణ మొత్తం: రూ. 70,00,000/- & రూ. 70,00,000/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 1,46,58,956.14 (రూపాయలు ఒక కోటి నలభై ఆరు లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై ఆరు మరియు పైసలు పద్నాలుగు మాత్రమే) | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, నాగారం గ్రా॥ మరియు మున్సిపాలిటీలోని రాజ్‌సుఖ్ నగర్, వార్డు నెం. 16 వద్ద సర్వే నెంలు. 140 మరియు 141 లలో 125 చ॥గ॥లు లేదా 104.5 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 67 దక్షిణ భాగములో 1010 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో నివాస ఇంటి నెం. 12-37/3/8తో స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 25'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 93, ఉత్తరం: ప్లాట్ నెం. 67 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం. 68. |
| 29 | రుణగ్రహీత(లు) పేరు: 1. సిగ్మ కెమ్ (రుణగ్రహీత)<br>2. మహేందర్ రెడ్డి తుడి (సహ-రుణగ్రహీత)<br>3. తుడి రాధిక (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరు తేది: 05/07/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDMSME000001838<br>రుణ మొత్తం: రూ. 99,00,831/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 1,02,11,344.72 (రూపాయలు ఒక కోటి రెండు లక్షల పదకొండు వేల మూడు వందల నలభై నాలుగు మరియు పైసలు డెబ్బై రెండు మాత్రమే) | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, జిహెచ్‌ఎంసి ఉప్పల్ సర్కిల్ క్రింద, ఉప్పల్ కలాన్ గ్రా॥, చిలకానగర్, వార్డు నెం. 2 వద్ద సర్వే నెంలు. 18, 19, 20 & 21 లలో 265 చ॥గ॥లు లేదా 221.54 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 37 & 38 భాగములోని మున్సిపల్ ఇంటి నెం. 2-20-97/38/ఏ (పిటిఐఎన్ నెం. 1020211268), (పాత నెం. 20-97/37/1 భాగము) స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: పొరుగువారి భూమి,పడమర: ఇంటి నెం. 20-97/37/1 భాగము, ప్లాట్ నెం. 38 భాగము, ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: పార్కు |
| 30 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. సింధు బోటిక్ అండ్ ఆధ్య బ్యూటీ పార్లర్ (రుణగ్రహీత)<br>2. కనకమామిడి లావణ్య (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. షాపురం నరేందర్ గౌడ్ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 09/10/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDMSME000004689<br>రుణ మొత్తం: రూ. 45,93,692/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 47,05,281.98 (రూపాయలు నలభై ఏడు లక్షల ఐదు వేల రెండు వందల ఎనభై ఒక్కటి మరియు పైసలు తొంభై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, శేరిలింగంపల్లి మం॥, హాఫీజ్‌పేట గ్రా॥ వద్ద 104.16 చ॥గ॥లు లేదా 87.08 చ॥మీ॥ల విస్తీర్ణము (208 చ॥గ॥లలోనిది)లో 450 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (ఎసిసి) కలిగిన మున్సిపల్ ఇంటినెం. 1-57/19/1 తూర్పు భాగము (పిటిఐ నెం. 1129914756) స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: నరసింహ ఇంటి నెం. 1-57/18, పడమర: కనకమామిడి మమత ఇంటి నెం. 1-57/19/1 యొక్క పడమటి భాగం, ఉత్తరం: 14 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: అక్తర్ ఇంటి నెం. 1-57/22. |
| 31 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. శ్రీ రేణుక ఎల్లమ్మ వెల్డింగ్ వర్క్స్(రుణగ్రహీత)<br>2. పప్పుల నరేందర్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. పప్పుల లావణ్య (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 06/10/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005012874<br>రుణ మొత్తం: రూ. 12,19,301/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 12,50,789.82 (రూపాయలు పన్నెండు లక్షల యాభై వేల ఏడు వందల ఎనభై తొమ్మిది మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే) | యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మం॥, వనపర్తి గ్రా॥ వద్ద 75 చ॥గ॥లు దానికి సమానమైన 62.70 చ॥మీ॥ల విస్తీర్ణములో 252 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో ఇంటి జి.పి. నెం. 5-45 (అసెస్‌మెంట్ నెం. 923) యావదాస్తి.<br>సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):<br>ఉత్తరం: 15 వెడల్పు రోడ్డు,<br>దక్షిణం: పప్పుల మహేందర్ ఇల్లు,<br>తూర్పు: గ్యార ప్రకాష్ ఇల్లు,<br>పడమర: 15 వెడల్పు రోడ్డు. |
| 32 | రుణగ్రహీత(లు) పేరు: 1. సువర్ణ డైరీ ఫామ్ (రుణగ్రహీత)<br>2. పొన్న ముత్యాలు (సహ-రుణగ్రహీత)<br>3. పొన్న సువర్ణ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరు తేది: 21/03/2022 & 14/06/2023<br>రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005002285 & USFBHYDLOAN000005010707<br>రుణ మొత్తం: రూ. 6,00,000/- & రూ. 5,00,000/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 10,04,541.80 (రూపాయలు పది లక్షల నాలుగు వేల ఐదు వందల నలభై ఒక్కటి మరియు పైసలు ఎనభై మాత్రమే) | ఎస్.ఆర్.ఓ. బీబీనగర్ క్రింద, ఎంపిపి బీబీనగర్, జి.పి. కొండమడుగు, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా బీబీ నగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మం॥, కొండమడుగు గ్రా॥ వద్ద 110 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 91.96 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన నివాస ఖాళీ ప్లాట్ ఇంటి నెం. 1-35 ఆస్తి (ప్లాన్‌తో జయచేయబడింది) యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: జిపి రోడ్, పడమర: బాషబోయిన యాదగిరి ఇల్లు, ఉత్తరం: చొప్పపాడు గోపాల్ తండ్రి పెంటయ్య ఇల్లు, దక్షిణం: పెంటబోయిన మల్లేష్ మరియు వెంకట స్వామి ఇల్లు. |
| 33 | రుణగ్రహీత(లు) పేరు: 1. యూనిక్ గ్లాస్ (రుణగ్రహీత)<br>2. గోరి బేగం (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. సయ్యద్ ఆసీఫ్ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 29/11/2023<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014177<br>రుణ మొత్తం: రూ. 50,86,883/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 48,14,991.82 (రూపాయలు నలభై ఎనిమిది లక్షల పద్నాలుగు వేల తొమ్మిది వందల తొంభై ఒక్కటి మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే) | హైదరాబాద్, ఎస్.ఆర్. నగర్, బాపు నగర్‌లో ఉన్న 158 చ॥గ॥లలో 79 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 66.044 చ॥మీ॥ల భూమి విస్తీర్ణముతో పాత ఇంటి నెం. 7-1-632/28/2, ఇంటి నెం. 7-1-632128/2/ఏ భాగము యావదాస్తి. సరిహద్దులు ఈ క్రింది విధముగా ఉన్నవి: సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ఇంటి భాగము, పడమర: పొరుగువారి ఇల్లు, ఉత్తరం: లేన్, దక్షిణం: పొరుగువారి ఇల్లు. |
| 34 | రుణగ్రహీత(లు) పేరు:<br>1. విక్రమ్ ఎలక్ట్రానిక్స్ సెలెక్ట్రికల్స్ (రుణగ్రహీత)<br>2. మురళీధర్ సురాగ్ క్యాప్స్ డి (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. ఎస్ మంజు సురాగ్ (సహ-రుణగ్రహీత)<br>4. మరలిధర్ సురాగ్ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 18/09/2020<br>రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005000081<br>రుణ మొత్తం: రూ. 20,00,000/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 12,99,509.06 (రూపాయలు పన్నెండు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల తొమ్మిది మరియు పైసలు ఆరు మాత్రమే) | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి హైదరాబాద్ పరిధి క్రింద, కూకట్‌పల్లి గ్రా॥, మం॥ మరియు సర్కిల్, జగద్గిరిగుట్ట, వెంకటేశ్వర నగర్ వద్ద 160 చ॥గ॥లు లేదా 133.77 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఉన్న ఇంటి నెం. 4-33-236 (పిటిఐ నెం. 1140402532) యావదాస్తి.<br>సరిహద్దులు:<br>ఉత్తరం: 60'-0" వెడల్పు రోడ్డు,<br>దక్షిణం: ఇంటి నెం. 4-33-234,<br>తూర్పు: ఇంటి నెం. 4-33-234,<br>పడమర: ఇంటి నెం. 4-33-235 |
| 35 | రుణగ్రహీత(లు) పేరు: 1. యాదమ్మ డైరీ ఫామ్ (రుణగ్రహీత)<br>2. బోగారం యాదమ్మ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. బోగారం వెంకయ్య (సహ-రుణగ్రహీత)<br>4. బోగారం రాజశేఖర్ (సహ-రుణగ్రహీత)<br>5. బోగారం రాజేందర్ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 29/01/2024<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005015403<br>రుణ మొత్తం: రూ. 20,45,958/-. ఎన్‌పిఏ తేది: 02/10/2025. డిమాండ్ నోటీసు తేది: 14/10/2025 (23-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 14/10/2025 నాటికి రూ. 20,73,440/- (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై మూడు వేల నాలుగు వందల నలభై మాత్రమే) | యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మం॥, ఆరూర్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద మొత్తం ఏరియా 240 చ॥గ॥లు లేదా 200.64 చ॥మీ॥ల (బిల్టప్ ఏరియా మరియు ఖాళీ స్థలంతో కలుపుకొని)లో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ బిల్టప్ ఏరియా 1406 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ బిల్టప్ ఏరియా 1406 చ॥అ॥లు, మొత్తం ప్లింత్ ఏరియా 2812 చ॥అ॥లలో ఇటుక గోడలతో నిర్మించబడిన నివాస ఇంటి నెం. 10-37/ఏ1 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: బజారు, పడమర: పులగల్ల నర్సింహ ఖాళీ స్థలం, ఉత్తరం: ఖాళీ ప్లాటు, దక్షిణం: బిటి రోడ్డు. |
| 36 | రుణగ్రహీత(లు) పేరు: 1. సోను పౌల్ట్రీ ఫామ్ (రుణగ్రహీత)<br>2. సోను పౌల్ట్రీ ఫామ్ (రుణగ్రహీత)<br>3. భూక్య రవి (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేది: 21/06/2024<br>రుణ ఖాతా నెం. USFBWARLOAN000005010050<br>రుణ మొత్తం: రూ. 5,15,975.00/-. ఎన్‌పిఏ తేది: 03/07/2025. డిమాండ్ నోటీసు తేది: 27-10-2025 (29-10-2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 27/10/2025 నాటికి రూ. 5,33,973.66 (రూపాయలు ఐదు లక్షల ముప్పై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై మూడు మరియు పైసలు అరవై ఆరు మాత్రమే) | జిల్లా రిజిస్ట్రార్ మహబూబాబాద్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ పరిధి మరియు మహబూబాబాద్ జిల్లా & గూడూరు మం॥, గుండెంగ గ్రా॥ వద్ద సర్వే నెం. 147/ఏ/2/1/2లో మొత్తం విస్తీర్ణము: ఎ. (0.0480) గుంటలు, 580.80 చ॥గ॥ల విస్తీర్ణముతో ఆస్తి యావదాస్తి.<br>సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: భూక్య లాచ భూమి, ఉత్తరం: భూక్య లాచ భూమి, దక్షిణం: భూక్య నందు భూమి. |

ఒక వేళ పైన తెలిపిన బకాయిలు 60 (అరవై) రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైతే సదరు చట్టంలోని నిబంధనల క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఈ క్రింది సంతకముదారు చర్యలు తీసుకొనెదరు. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. సదరు చట్టములోని నిబంధన క్రింద ఉల్లంఘించినచో నేరము మరియు శిక్షార్హులు.

డిమాండ్ నోటీసు యొక్క కాపీ క్రింది సంతకముదారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరుకున్నట్లయితే వాటిని ఈ క్రింది సంతకముదారు నుండిఏదైన పని దినములలో కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

సం/- (అధీకృత అధికారి)
ప్రదేశం: తెలంగాణ, తేది: 31.10.2025 — యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# హైబిజ్ వన్ కార్పొరేట్ కార్యాలయం ప్రారంభం



హైదరాబాద్, అక్టోబర్ 30 (నినాదం) : ప్రీమియం ఈవెంట్ మేనేజ్‌మెంట్, బ్రాండ్ అనుభవ సంస్థ అయిన హైబిజ్ వన్, హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36, వెస్ట్‌ఎండ్ మాల్, 4వ అంతస్థులో తన కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించింది. కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి జి. కిషన్ రెడ్డి చేతులు మీదుగా ఈ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ అనుభవంతో హైబిజ్ వన్ సంస్థ స్థాపించిన యాజ మాన్యాన్ని అభినందించారు. హైబిజ్ వన్ ప్రయా ణంలో నూతన శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సంస్థ వ్యవస్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంధ్యా రాణి, సంస్థ ఛైర్మన్ రవి ఓప్రిస్ మాట్లా డారు. హైబిజ్ వన్, కార్పొరేట్, గవర్నమెంట్, లైఫ్‌స్టైల్ విభాగాలలో ఎండ్-టు-ఎండ్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ పరిష్కారాలను అందించే ప్రముఖ సంస్థ అని తెలిపారు. సమావేశాలు, బ్రాండ్ లాంచ్‌లు, అవార్డు వేడుకల నుంచి పెద్ద ఎత్తున పబ్లిక్ ఈవెంట్‌ల వరకు అన్ని కార్యక్రమాలను హైబిజ్ వన్ అద్భుతంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ ప్రారంభోత్సవం సంస్థకు మొదటి మైలురాయిగా పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆశీర్వాదంతో హైబిజ్ వన్ మరింత ఉత్సాహంగా, బలంగా ముందుకు సాగుతాము" అని మేనేజింగ్ డైరెక్టర్ సంధ్యా రాణి పేర్కొన్నారు. "హైదరాబాద్‌లోని ఈ కొత్త కార్యాలయం మా క్లయింట్లకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశాన్ని కల్పి స్తుంది" అని ఛైర్మన్ రవి ఓప్రిస్ చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో హైబిజ్ టీవీ వ్యవ స్థాపకులు, ఎండీ మాడిశెట్టి రాజగోపాల్, భారతీ సిమెంట్స్ మార్కెంటింగ్ డైరెక్టర్ ఎం రవీందర్ రెడ్డి, ఏఆర్‌కు గ్రూప్ సీఎండీ రామ్‌రెడ్డి, బొలినేని గ్రూప్ వ్యవస్థాపకులు బొలినేని శీన య్య, శ్రీచక్ర మిల్క్ ఎండీ చేపూరి రావ్ మల్లికార్జున, ఎల్లారెడ్డిగూడ మాజీ ఎమ్మెల్యే సురేందర్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**పునరావాస కేంద్రాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు**
**ఫిర్యాదు చేసేందుకు 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 30(నినాదం):** మొంథా తుపాన్ ప్రభావం వలన ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తుపానుతో ఎగువ జిల్లాల్లో మున్నేరు పరీవాహకంలో భారీ వర్షాలు కురవడంతో మూడవ ప్రమాద హెచ్చరికతో 25 అడుగుల మేరకు ఖమ్మం కాల్వొడ్డు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు ప్రవాహాన్ని గురువారం, నగర మేయర్ పునకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మున్నేరు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయించి, ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీచేయించి ధంసలాపురం పాఠ శాల, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నయాబజార్ కళాశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయించి, పలు కాల నీల ప్రజలను పునరావాస కేంద్రాలకు వాహనాల్లో తర లించినట్లు తెలిపారు. నెమ్మదిగా పెరుగుతున్న మున్నేరు నీటిమట్టం ప్రవాహాన్ని అధికారులు పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదే శించారు. అనంతరం మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజల సహాయక చర్యలలో భాగంగా నయాబజార్ స్కూల్, నయాబజార్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు కల్పించిన వసతులు, భోజనం నాణ్యత, హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి సమకూర్చిన సౌకర్యాల పై ఆరాతీ సారు. చిన్న పిల్లలు, వృద్దులు, మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అవస రమైన మెరుగైన వసతు లు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తుపాన్ భారీ వర్షాలతో ఎగువ ప్రాంతంలో నుండి ఉధృతంగా వచ్చే వరదతో మున్నేరుకి వరద ముప్పు పెరుగు తుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 25 అడుగుల మేర ప్రవహిస్తోందని, అధికార యంత్రాం గం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినవెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశా మని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలనిఆదేశించారు. వరద పెరిగినందున మున్నే రు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్ర త్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సంద ర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీ షనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీ ల్దార్ సైదులు, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ..

నిజామాబాద్ ప్రతినిధి, (నినాదం) : మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ముగ్గురికి జైలు శిక్ష, 12మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన 15 మందికి గురువారం ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. వీరిలో 12 మందికి రూ.18,500 జరిమానా, ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

Vishnu Institute of Pharmaceutical Education & Research (VIPER)
(Sri Vishnu Educational Society)
UGC Autonomous, NBA, NAAC - Accredited
FACULTY POSITIONS
Professor, Associate Professor & Assistant Professor
in Department of Pharmaceutical Chemistry & Pharmacology
Date: 07-11-2025 Mode of Interview: Online/Offline
Eligibility: As Per PCI Norms the eligible candidates can apply through email on principal@viper.ac.in
Opp:BVRIT, Vishnupur, Narsapur, Medak Dist – 502313. Phone: 08458-222088
principal@viper.ac.in, www.viper.ac.in Cell: 9494604750, 8099940666

HINDUJA HOUSING FINANCE
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN U65922TN2015PLC100093, www.hindujahousingfinance.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015
అనుబంధము IV స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ |
| --- | --- | --- | --- |
| 1 | 1. శ్రీ ఐత్తం ప్రసాద్ (రుణగ్రహీత), 2. శ్రీమతి ఐత్తం సువర్ణ (సహ-రుణగ్రహీత), ఇ.నెం. 2-23, బాపురం గ్రామం, ఆత్మకూర్ (ఎస్) మండలం, సూర్యాపేట, తెలంగాణ- 508221. రుణ ఖాతా నెం. AP/HDB/SRPT/A000000193 | 20.06.2025 Rs.5,08,246/- | 30-10-2025 |

[illegible]
ప్రదేశం: తెలంగాణ, తేది: 31.10.2025 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# తపస్వి రామారావు మహారాజ్ వర్ధంతి

**ఎమ్మెల్యే భూపతిరెడ్డి నివాళులు**
**త్వరలో బంజారా భవనానికి శంకుస్థాపన**
**తెలంగాణ యూనివర్సిటీలో ఎస్సీ హాస్టల్ మంజూరు**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (నినాదం)** : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంజారా సోదరులతో కలిసి తపస్వి రామారావు మహా రాజ్ 5వ వర్ధంతి సందర్భంగా ధర్పల్లిమండల కేంద్రంలో ఆయన విగ్రహానికి గురువారం నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకుల పల్లి భూపతిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బంజారా సోదరులందరికీ తపస్వి రామారావు మహారాజ్ ఆశీస్సులు, జగదాంబమాత కరుణ ఎల్లవేళలా లభించాలని ఆకాంక్షించారు. బంజారాల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. భూములు, ఇండ్లు, రిజర్వేషన్లు అన్నీ కాంగ్రెస్ హయాంలోనే లభించాయని, బంజారాల అభివృద్ధి కాంగ్రెస్ చేతనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. త్వరలో మంత్రి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా బంజారా భవనానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఎస్‌టిహాస్టల్ భవనం మంజూరు చేయిం చామని త్వరలో శంకుస్థాపన చేసి భవనం నిర్మిస్తామన్నారు. మూడు మండలాల్లో బం జారా భవనాల నిర్మాణం త్వరలో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపా రు. అలాగే ధర్పల్లి మండల కేంద్రంలో బంజారా సోదరులు కోరిన కళ్యాణ మండపం నిర్మాణానికి అవసరమైన చర్యలుతక్షణమే ప్రారంభిస్తామనిహామీ ఇచ్చారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల నరసయ్య, సురేందర్ గౌడ్, మనోహర్ రెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బాబు రామ్ నాయక్, మంగిత్య నాయక్, లౌడియ శ్రీనివాస్, రవి, లాల్ సింగ్ అలాగే వివిధ గ్రామాల బంజారా సోదరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్ష పదవితో సంతృప్తిగా ఉన్నాను

**అజారుద్దీన్‌ని ఖచ్చితంగా మంత్రివర్గంలోకి తీసుకుంటాం**
**నేను డిప్యూటీ సీఎం పదవి రేసులో లేను: పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (నినాదం)** : టీపీసీసీ అధ్యక్ష పదవితో సంతృప్తిగా ఉన్నానని, తాను డిప్యూటీ సీఎం రేసులో లేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నిజామా బాద్ జిల్లా కేంద్రంలో ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేటి క్రీడాకారుడు అజారుద్దీన్ కేబినేట్ లోకి తీసుకోవాలని భావిస్తే బీజేపీ, బిఆర్ఎస్ అడ్డుకోవాలని చూస్తున్నాయన్నారు. కెప్టెన్ గా అజారుద్దీన్ దేశానికి సుదీర్ఘ కాలం సేవలు అందించారని, బీజేపీ, బిఆర్ఎస్ చీకటి ఒప్పందాన్ని ప్రజలు అర్థం చేసుకోవా లన్నారు. క్రీడా ప్రపంచానికే కాదు ఎంపీగా అజారుద్దీన్ ప్రజలకు సేవలందించారని, అజారుద్దీన్ ను మంత్రి కాకుండా ఎలక్షన్ కమిషన్ కు బీజేపీ నేతలు ఫిర్యాదు చేయడం విచారకరమన్నారు. అనైతికంగా అజారుద్దీన్ మంత్రి కాకుండా బీజేపీ,బీఆర్ఎస్ అడ్డు కునే ప్రయత్నం చేస్తుందన్నారు. బీజేపీ ద్వంద్వ వైఖరి ప్రజలకు తెలియాల్సిన అవసరముందని,గతంలో బీజేపీ రాజస్థాన్ లో ఉప ఎన్నిక అభ్యర్థి ని మంత్రిని చేశారని గుర్తు చేశారు. గంగానగర్ జిల్లా కరణ్ పూర్ నియోజకవర్గం ఉప ఎన్నిక బీజేపీ అభ్యర్థిగా ఉన్న సురేంద్ర పాల్ సింగ్ ఉపఎన్నికకు 20 రోజుల ముందు సురేంద్ర పాల్ సింగ్ ను మంత్రి వర్గంలోకి తీసుకున్నారని తెలిపారు. ఉప ఎన్నిక అభ్యర్థిని మంత్రిగా చేస్తే తప్పులేనిది? అజారుద్దీన్ మంత్రి చేస్తే తప్పేంటి అని బీజేపీ నేతలను సూటిగా అడుగుతున్నానన్నారు. అజారుద్దీన్ తో ప్రమాణ స్వీకారం చేయించకుండా రాష్ట్ర గవర్నర్ పైన బీజేపీ ఒత్తిడి తీసుకు వస్తోందని, బీజేపీ తో బిఆర్ఎస్ కుమ్మక్కై ఉందనికేసీఆర్ కూతురు కవిత స్వయంగా చెప్పారన్నారు. మైనార్టీలకు లబ్ది చేకూరుతుందనే ఉద్దేశ్యంతోనే అజారుద్దీన్ ప్రమాణస్వీ కారాన్ని బీజేపీ అడ్డుకుంటోందని,గవర్నర్ పై కేంద్రంలోని బీజేపీ ఒత్తిడి తెస్తుందన్న సమాచారం ఉందన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞులు. కాంగ్రెస్ పార్టీకిపట్టం కట్టడం ఖాయమన్నారు. అజారుద్దీన్, కోదండరాంను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసి కేబినేట్ గవర్నర్‌కి పంపిందని,అక్కడ పెండింగ్ ఉందని కోర్టులో గెలిచితీరుతామన్న నమ్మకముందన్నారు. అజారుద్దీన్ కేబినేట్‌లోకి రావడం ఖాయ మని, మంత్రిగా అజారు ద్దీన్ మైనార్టీల శ్రేయస్సుకోసం కృషి చేస్తారన్న నమ్మక ముందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, జావిద్ అక్రమ్ తదితరులున్నారు.

# గ్యాస్ సిలిండర్ లారీ బోల్తా

## తప్పిన పెను ప్రమాదం



**మణుగూరు అక్టోబర్ 30 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో గ్యాస్ సిలిండర్లతో వెళుతున్న లారీ బోల్తా కొట్టి పెను ప్రమాదం నుంచి బయటపడిన సంఘ టన గురువారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఇలా ఉన్నాయి గ్యాస్ సిలిండర్ లోడుతో వెళ్తున్న లారీ మణుగూరు పట్టణంలో సాయిబాబా గుడి వద్ద రోడ్డుపై ఉన్న గుంతల్లో పడి అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ పైకి ఎక్కి బోల్తా కొట్టడంతో, లారీలో ఉన్న గ్యాస్ సిలిండర్లని ఫుల్‌సిలిండర్‌గా ఉండటం ఒక్కసారిగా సిలిండర్లన్నీ రోడ్డుపైకి దల్లుకుం టూ రావడంతో, గ్యాస్‌సిలిండర్ పేలడంగానీ ఫైర్ అవడం గాని జరగకపోవడంతో పెద్దపెను ప్రమాదం నుంచి బయటపడినట్టు అధికారులు తెలిపారు. వెంటనే అగ్నిమాపకశాఖ సిబ్బంది మున్సిపాలిటీ సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకొని ప్రమాదంగురైన లారీని సురక్షితంగా తీసిరోడ్డుపక్కన పెట్టడం జరిగింది.

# పలకా బలపం పట్టాల్సిన చేతులు..పలుగు పార చేతబట్టి





**పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డు లేక చిన్నారుల శ్రమదానం**
**పాలకులు మారుతున్నా తీరని పెద్దతోగు గ్రామస్థుల వెతలు**
**రోడ్డుకు మోక్షం కలిగేదెన్నడో ?**
**ప్రజా ప్రభుత్వంపై గంపెడు ఆశలు పెట్టుకున్న గ్రామం**

**గుండాల అక్టోబర్ 30 (నినాదం):** పలకా బలపం పట్టి బడిలో ఉండాల్సన చిన్నారులు పలుగు పార చేత పట్టి రోడ్డు మరమ్మత్తు పనులు చేసుకుంటున్నారు. మండల పరిధిలోని ముత్తాపురం గ్రామపంచాయతీ నుండి పెద్దతోగు గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేక ఆ గ్రామ ప్రజలు నానా అవస్థల పడుతున్నారు దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్న మా రోడ్డు దుస్థితి మారడం లేదని, ఇక మా బ్రతుకులు ఇంతేనని పెద్దతోగు గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్యం బాగోలేక, అత్యవసర పరిస్థితుల్లో నరకయాతన అనుభవిస్తున్నామని వారు వాపోతున్నారు. ఇక వర్షాకాలంలో ప్రజల బాధలు వర్ణనాతీతం. జ్వరం వచ్చినా, పాము కరిచినా, పురుగుల మందు తాగిన అత్యవసర సమయంలో కనీసం 108 వాహనం రావడానికి కూడా వీలు లేకుండా రోడ్డు మొత్తం గుంతలు పడి తెగిపోయింది. 108 వాహనం రావాలన్నా ముత్తపురం నుండి ఒక కిలోమీటర్ వరకు మాత్రమే వస్తుంది. పెద్దతోగు గ్రామం నుండి 7 కిలోమీటర్లు ద్విచక్ర వాహనంపై ఇబ్బందులు పడుతూ 108వాహనం దగ్గరకు చేరుకోవాల్సినదుస్థితి ఆ గ్రామ ప్రజలకు ఏర్పడింది.గతంలో గుండాల ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న ముత్యం రమేష్ పెద్దతోగు గ్రామా నికి వెళ్లే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి క్రింద పడ్డ ఘటనలు అనేకం ఉన్నాయి. అత్యవసర సమయంలో పెద్దతోగు గ్రామానికి 108 వాహనం రావాలంటే ఇబ్బంది అని గ్రామస్థులు తమ సొంత ఖర్చుతో తెగిపోయిన రోడ్డును, గుంతలను మట్టితో పుడుస్తూ తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు.గత సంవత్సరం అకాల వర్షాలతో రోడ్డుమొత్తం తెగిపోయి బీటలుగా మారింది. గ్రామ ప్రజలు కుటుంబానికి 5000 కూడుకొని రోడ్డు పోసుకున్నారు. ప్రతి సంవత్సరం వర్షాల కార ణంగా రోడ్డు గుంతలుపడి తెగిపోతుందని, ప్రభుత్వాన్ని కోరగా ముత్తపురం నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దతోగు గ్రామానికి గతంలో సుమారు రెండు కోట్ల ఐదు లక్షలరూపాయలతో రోడ్డుమంజూరు చేయగా ఇప్పటికీ పనులు మొదలుపెట్టలేదని, ఇప్పుడున్న పినపాక శాసనసభ్యుల్ని రెండుసార్లు కలిసిన ఫారెస్ట్ అధికారుల నుండి పర్మిషన్ వచ్చిన వెంటనే పనులు మొదలు చేపిద్దామని చెప్పు కొచ్చారని గ్రామస్థులు తెలిపారు. ఎలక్షన్ సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 2సంవత్సరాలు కావస్తున్నా తమ సమ స్యపై దృష్టి పెట్టట్లే దని, తమ ఊరివైపు కనీసం తిరిగి చూడట్లే దని, రోడ్డు సమస్యను పట్టించు కోవట్లేదని పెద్దతోగు గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ 27 కలెక్టర్ ఆఫీస్ లో వినతి పత్రాలు సమర్పిం చామని వారు తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వం లోనైనా మా రహదారి, బ్రతుకులు మారుతా యని గంపెడు ఆశతో పెద్దతోగు గ్రామస్థులు వేచి చూస్తున్నారు.

# స్కూల్, ప్రైవేట్ బస్సులు తనిఖీ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (నినాదం) :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు పోలీస్ శాఖ, మోటార్ వాహనాల శాఖ ఆధ్వర్యంలో స్కూల్ బస్సులు, ప్రైవేట్ బస్సులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఇన్స్యూరెన్స్ వివరాలను పరిశీలించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు చేపట్టారని అధికారులు తెలిపారు.నియమాలను ఉల్లంఘించిన వాహనాలపై కేసులు నమోదు చేసి , డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశారు.

# ముంపుప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలి

**అర్బన్ తాసిల్దార్ సైదులు సీఐ భాను ప్రకాష్**




ఖమ్మం, అక్టోబర్ 30(నినాదం): మొంథా తుఫాన్ ప్రభావంతో ఇతర జిల్లాలో భారీగా వర్షం వస్తున్నందున, ఆ వరద నీరు మన జిల్లాకి ఎక్కువ మోతదులో వస్తుంది. ఇప్పటికే 25 మీటర్ల వరకు వరద నీరు చేరింది. దీనిలో భాగంగా గురువారం ఖమ్మం మున్నేరు వరద పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్లు మండల అధికారులు, పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో మున్నేరు వరద ప్రాంతకాలనీలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకుతరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కోవలోనే ఖానాపురం హవేలీ స్టేషన్ పరిధిలోని దంసలాపురం కాలనీ పరిసరాలలో ముంపు ప్రాంత ప్రజలనుపునరావాస కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తాసిల్దార్ సైదులు, సిఐ భాను ప్రకాష్ పోలీస్, రెవిన్యూఅధికారులు పాల్గొన్నారు.

# అమెరికా వేదికపై సర్వజ్ఞ పాఠశాల విద్యార్థిని ప్రతిభ





ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 26 (నినాదం):ఖమ్మం పట్టణంలోని వీడీఓ కాలనీలో గల సర్వజ్ఞ స్కూల్ విద్యార్థిని అంతర్జాతీయ వేదికపై తమ ప్రతిభను చాటుకుంది. అమెరికా టెక్సాస్ రాష్ట్రం ఆస్టిన్ నగరంలో అక్టోబర్ 26 నుంచి నవంబర్ 13 వరకు నిర్వహించిన అంతర్జాతీ య సాంస్కృతిక నృత్య ప్రదర్శనల్లో భాగంగా ఈ పాఠశాల విద్యార్థిని అద్భుత నృత్య ప్రదర్శన చేసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. నగరంలోని మమత మెడికల్ కళాశాల ప్రిన్సి పల్ డా, వెంకటేశ్వరరావు అనిత దంపతుల కుమార్తె అయిన మాన్వి కూచిపూడి నృత్యంలోని మెలుకు వలను, భావ వ్యక్తీకర ణను, పండిత పామురులకు అర్థమయ్యేలా ప్రాదర్శించి ప్రేక్షకులను అలరింప చేసింది. భారతీయ సంస్కృతిని కళలకు అద్దం పట్టేలా మాన్వి చేసిన ప్రద ర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. అక్కడఉన్న పలువురు ఈ ప్రదర్శన పై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మెన్ ఆర్ వి.నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ మన విద్యా ర్థిని భారతీయ సంస్కృ తిని ప్రపంచ వేదికపై ప్రతిష్టాత్మ కంగా నిలబెట్టిందని కొనియాడారు. సర్వజ్ఞ విద్యార్థిని అంతర్జాతీయ స్థాయి ప్రదర్శన మా పాఠశాల గౌరవాన్ని మరింత పెంచింది. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరింత మంది విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్త వహించండి

**నయాబజార్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ**




**ఖమ్మం, అక్టోబర్ 30(నినాదం):** తుఫాన్ వల్ల వరద ప్రభావిత ప్రాంతాల్లో నివాస ఉంటున్న ప్రజలు త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతిభాయ్ అన్నారు. గురువారం ఖమ్మం నగర పరిధిలోని తుఫా న్ ప్రభావం వల్ల గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రభావితమైన 47 వ డివిజన్ బొక్కలగడ్డ ఏరియా లోని మంచికంటినగర్ ఆర్సి, మున్నేరు వొడ్డు ప్రాంతాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి సందర్శించి ప్రజలతో మాట్లాడారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందు జాగ్రత్తగా ఇళ్లలోకి వచ్చిన వరద నీరు త్రాగు నీటి వసతులతో కలుషితం కాకుండా చూసుకోవాలని, తాజాగా వండిన వేడి ఆహారాన్ని తీసుకోవాలని, ఆహార పదారాలను సురక్షితంగా నిల్వ చేసుకోవాలని, గోరువెచ్చని నీరు తాగాలని, జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి వొళ్ళునొప్పులు వీరేచనలు, వంతులు మొదలైన ఆరోగ్య సమస్యలు వుంటే సమీప ప్రాంతంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సందర్శించి తక్షణ వైద్య సేవలు తీసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వెంకటేశ్వర నగర్ పరిధిలోని జూబ్లీపుర సబ్ సెంటర్ , నయా బజార్ స్కూల్లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సందర్శించి ఓ.పి రిజిస్టర్ ను తనిఖీ చేశారు. శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డా. నాగమణి , హెల్త్ సూపర్వైజర్లు జయపాల్,శారద,ఏ.ఎన్.ఎం.శిరీష మొదలైన వారికి విధుల్లో పాటించాల్సిన విషయాలను తెలిపారు.

# వైన్‌షాపును తొలగించాలని వినతిపత్రం అందజేత



**పాలేరు, అక్టోబర్ 30( నినాదం):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్, ప్రక్కన సిహెచ్ సి హాస్పటల్‌కు వెళ్లే దారిలో వున్నా వైన్ షాపు తొలగించలని. బిఎస్‌పిపార్టీ పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాల యాలకు వివిధ పనుల మీద వచ్చే ప్రజలకు,హాస్పటల్‌కు వచ్చే రోగులకు, అలాగే డ్యూటీ డాక్టర్లకు. వైన్‌షాప్ ఇక్కడ ఉండటం వలన.మద్యంప్రియుల ద్వారా తీవ్ర అసౌకర్యంనకు గువుతున్నారు అలాగే చదువుకోవాల్సిన విద్యార్థులు,ఈ దారి గుండా వెళ్లడానికి, భయపడుతున్నారు చుట్టుపక్కల ఉన్న వాతావరణం ద్వారా చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశం కూడ ఉంది.దీని ద్వారా వారి జీవితాలను అంధాకారం చేసుకునే పరిస్థితులలోకి నెట్టబడతాయి, వీరిపై ఎన్నోఆశలు పెట్టుకొని తల్లిదండ్రులు హాస్టల్ లో చదువు కుంటారని ఇక్కడ పంపిస్తే, ఇక్కడ పరిస్థితులు వారిని వేరొకవైపులాగేలా చేస్తున్నాయి,ఇదే విషయం పై గతంలో ప్రజా వాణి, ఎక్సైంజ్. సీఐని కూడ వివరించం, ఎన్నోసార్లు ఫిర్యాదులు చేశాము, అయినా ప్రభుత్వం స్పందించలేదు ఇప్పటికైనా నూతనంగా టెండర్ దక్కించుకున్న వారు ఏర్పాటు చేయబోయే వైన్‌షాపును, ప్రభుత్వ ఎక్సైజ్‌శాఖ వారి నియమ నిబంధనలను అనుసరించి, బడులకు, గుడులకు దూరంగా, మరియు ప్రభుత్వ కార్యాలయాలకు అలాగే , ప్రజల సౌకర్యార్థం దూరంగా నూతన వైన్ షాప్ ను ఉంచాలని బిఎస్పీ పార్టీ డిమాండ్ చేస్తుంది. అలాగే గ్రామపంచాయతీ నుండి ఎన్‌ఓసి సర్టిఫికెట్ ఇవ్వవద్దని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మట్టె నాగేశ్వరావు, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిని పట్టుకున్న పోలీసులు.. వ్యక్తి అరెస్టు




**మణుగూరు అక్టోబర్ 30 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో గంజాయిని సరఫరా చేస్తూ ఇంట్లో గంజాయిని దాసి ఉంచిన ప్రదేశాన్ని గుర్తించిన స్థానిక పోలీసులు గంజాయితో పాటు ఒక వ్యక్తిని అదుపులో తీసుకోగా, మరో ఇద్దరు వ్యక్తుల్ని ములుగు జిల్లా పోలీసులు అదుపులో తీసుకోవటం జరిగిందని మణుగూరు డిఎస్పి రవీంద్రరెడ్డి కార్యాలయంలో జరిగినవిలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం పాత మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్లో ఓ ఇంట్లో నిల్వ ఉన్న 3.5 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకొని విచారించగా ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తిని పై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే మిగతా ఇద్దరు వ్యక్తులపై ములుగు జిల్లా పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఆ ఇద్దరు వ్యక్తులను ములుగు పోలీసులకు అప్పచెప్పడం జరిగినట్లు డిఎస్పి తెలిపారు. ఈ సంఘటనలో సిఐ నాగబాబు ఎస్ఐలు నగేష్ శ్రావణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# బియ్యం అక్రమ రవాణా వ్యాపారాలు మధ్య భగ్గుమన్న విభేదాలు





**మణుగూరు అక్టోబర్ 30 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో అక్రమ బియ్యం వ్యాపారుల మధ్య విభేదాలు బగ్గుమన్నాయి.కారు, టాటా మ్యాజిక్, ఆటోను పెట్రోల్ పోసి దగ్ధం చేసిన సంఘటన బుధవారం అర్ధరాత్రి గుట్ట మల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన ప్రదేశంలో ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ప్రకారం గుట్ట మల్లారం గ్రామానికి చెందిన చక్రపాణికి చెందిన ఓఆటో టాటా మ్యాజిక్, కారు, ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి పెట్రోల్ పోసి ఈవాహనాలను దగ్ధం చేసినట్లు వారు పేర్కొన్నారు. వాహనాలు దగ్ధమైపోతుండగా చక్రపాణి, గ్రామ స్తులు పరిస్థితిని గమనించి పోలీసు లకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది హుటా హుటిన చేరుకున్నట్లు వారు తెలిపారు. అప్పటికే టాటా మ్యాజిక్ ఆటో పూర్తిగా దగ్ధమైందని కారు పాక్షికంగా దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. కాగా ఇద్దరువ్యా పారస్తులు మధ్య విభేదాలు తారస్థాయికి చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు అందించిన సమాచారం ప్రకారం తెలుస్తుంది. కక్షతో ఈ సంఘటనకు పాల్పడినట్లు ప్రత్యక్ష పరోక్ష సాక్షులు అందించిన సమాచారం బట్టి తెలుస్తుంది.

# ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు

**కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన కార్పొరేటర్ విజయ**



**ఖమ్మం, (నినాదం):** రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం అని నిజమైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వస్తాయని. 42 డివిజన్ కార్పొరేటర్ విజయనిర్మల శేషగిరి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలో ప్రభుత్వం నుండి మంజూరైన సంక్షేమ పథకాలను స్థానిక అధికారులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న మంత్రి దృష్టికి తీసుకుని వెళ్తున్నానని, వేను వెంటనే ఆ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు డివిజన్ కి వస్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మంజూరైన కళ్యాణ లక్ష్మీ %డ%షాది ముబారక్ చెక్కులను ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 42 డివిజన్లోని లబ్ధిదారులకు స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మలశేషగిరి నేరుగా చెక్కులను ఇంటి ఇంటికి వెళ్ళి మహిళలు లబ్ధిదారులకు అందజేశారు . కార్యక్రమంలో GPO శైలజ, డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు సమద్, సాదిక్,గౌస్, షోకత్,అష్వాక్, నసీమ,పర్వీన్, సమీనా, తదితరులు పాల్గొన్నారు

# తుఫాన్ నష్టం రూ.5,265 కోట్లు

**వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు**

**ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం**

**ముందస్తు చర్యలతో నష్టాన్ని నివారించాం**

**అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు**





**అమరావతి,అక్టోబర్ 30 (నినాదం):** 'మొంథా' తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమి కంగా అంచనా వేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశామని, అందుకే నష్టం తగ్గిందన్నారు. వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. తుపాను వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోలేదన్న ఆయన.. 120 పశువులు మృత్యువాత పడినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి ఈసారి నష్టం తక్కువే ఉందన్నారు. తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నష్టం వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి కుటుంబాన్ని, ఇంటినీ జియోట్యాగింగ్ చేయగలిగాం. తుపాను వల్ల మారుతున్న పరిణామాలకు తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకున్నాం. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగినా 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగింది. అధికారులు అందరూ నిబద్ధతతో పని చేశారు. చాలా సంతోషంగా ఉందన్నారు. . ఓ వైపు వర్షం పడుతున్నా.. కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారు. గతంలో చెట్లు కూలితే.. తొలగించేందుకు వారం పట్టేది. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు.. ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాన్ మనతో దాగుడుమూతలు ఆడి.. సమస్యలు సృష్టించిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అయితే టెక్నాలజీ సాయంతో ఈ తుపాన్ నష్టాన్ని తగ్గించామని ఆయన చెప్పారు. అంతర్వేది వద్ద తీరం దాటడంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయన్నారు. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుపాన్ పరిస్థితిని అంచనా వేశామన్నారు. అంతర్వేది వద్ద తీరం దాటి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని చెప్పారు. అయితే కాకినాడలో ఈ తుపాన్ క్రాస్ చేస్తుందని అనుకున్నామని.. కానీ చివరకు నరసాపురం వద్ద తీరం దాటిందని సీఎం చంద్రబాబు వివరించారు. వారం రోజుల్లోనే పరిస్థితులను చక్కదిద్దామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేశామని.. అయితే అనుకున్న చోట కాకుండా వేరే ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వివరించారు. ఈ తుపాన్ తీరం దాటినా.. తెలంగాణలో వర్షాలు అధికంగా కురిశాయని తెలిపారు. గతంలో బుడమేరు వరదను సైతం ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేశామన్నారు. విపత్తుల సమయంలో అన్నింటినీ సరిచేశామని చెప్పారు. ఇక గ్రామ, వార్డు సచివాలయాలను యాక్టివ్ చేశామన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలో అధికంగా వర్షాలు పడ్డాయని తెలిపారు. వర్షాల వల్ల వరదలు వచ్చాయని.. పులిచింతల వద్ద భారీగా వరద నీరు వచ్చి చేరిందని వివరించారు. పంట నష్టంపై నివేదిక అందజేయాలని అధికారులను సీఎం చంద్రబాబు కోరారు. ఐదు రోజుల్లో పంట నష్టంపై నివేదిక అందజేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ తుపాన్ కారణంగా.. వరి, మొక్కజొన్న, పత్తి, అరటి, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే.

# గీతం వర్సిటీ వేదికగా మూడురోజుల సభలు



**విశాఖపట్నం,అక్టోబర్30(నినాదం):** గీతం మెడికల్ కాలేజ్ ఆడిటోరియం వేదిక గా ఈ నెల అక్టోబర్ 31, నవంబర్ 1, 2 తేదీలలో రాష్ట్ర రేడియాలజిస్టుల వార్షిక మహాసభ జరుగనుందని ఎపిఐఆర్ఐఏ అధ్యక్షుడు డాక్టర్ వి. సురేష్ (డాల్ఫిన్ డయాగ్నస్టిక్స్) తెలిపారు. గురువారం ఉదయం విశాఖపట్నంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ మహాసభలను పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ , రేడియాలజిస్టు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సంయుక్తంగా ప్రారంభిస్తారని గీతం ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ గీతాంజలి బాట్ మానాభనే, ఎన్ఆర్ఐ రేడియాలజిస్టు డాక్టర్ ముక్కమాల అప్పారావు, నేషనల్ ఐఆర్ఐఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.వి. మోహన్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. సదస్సు మొదటి రోజు, అక్టోబర్ 31న, ఫీటల్ రేడియాలజీపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నామని రాష్ట్రంలో తొలిసారిగా సిమ్యులేషన్ పద్ధతిలో బ్రూణ దశలోని శిశువుపై ఇమేజింగ్ ఆధారిత ఇంటర్వెన్షన్ విధానాలైన అమ్నియోసెంటీసిస్, షంట్ ప్లేస్‌మెంట్‌లను ప్రత్యక్షంగా ప్రదర్శించనున్నామని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు తమిళనాడుకు చెందిన డాక్టర్ భావహరణ్, మహారాష్ట్రకు చెందిన డాక్టర్ శిల్పా సతర్కర్, బెంగళూరుకు చెందిన డాక్టర్ కృష్ణ ప్రధాన ఫ్యాకల్టీగా వ్యవహరించ నున్నారని తెలిపారు. రెండవ ,మూడవ రోజుల్లో వైద్య ఉపన్యాసాలు, ప్యానెల్ చర్చలు శాస్త్రీయ పత్రాల ప్రదర్శనలు జరుగనున్నాయి. ఈసారి రికార్డు స్థాయిలో 160 రేడియాలజీ పరిశోధనా పత్రాలు సమర్పించబడ్డాయి. వీటిలో ఉత్తమ 12 పత్రాలను వేదికపై ప్రదర్శించి, అత్యుత్తమ మూడు పత్రాలకు పురస్కారాలు అందజేయనున్నామని అన్నారు. ప్రత్యేక ఆకర్షణగా రాష్ట్ర స్థాయి రేడియాలజీ క్విజ్ నిర్వహించనున్నారు. దీనిని ఎయిమ్స్ న్యూ ఢిల్లీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ రాజుశర్మ నిర్వహించనున్నారు. ఆయనే ఈ సంవత్సరపు ప్రతిష్ఠాత్మకమైన 'కాకర్ల సుబ్బారావు ఉపన్యాసం'ను కూడా ఇవ్వనున్నారని అదేవిధంగా తిరుపతికి చెందిన ఎస్.వి.ఐ.ఎం.ఎస్. ప్రొఫెసర్ ఆఫ్ రేడియాలజీ డాక్టర్ ఎ. వై. లక్ష్మి కి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందజేయనున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సులో రాష్ట్ర వ్యాప్తంగా పొరుగు రాష్ట్రాల నుంచి సుమారు 750 మంది రేడియాలజిస్టులు, వైద్య అధ్యాపకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల రేడియాలజీ విభాగాధిపతులు హాజరై వైద్య విద్యలో కొత్త ధోరణులు, టెక్నాలజీ వినియోగం, రేడియాలజీ శిక్షణలో అభివృద్ధి మార్గాలు వంటి అంశాలపై చర్చించనున్నారని తెలిపారు. ఈ సమావేశం సందర్భంగా ఎపి ఐఆర్ఐఏ జనరల్ బాడీ మీటింగ్‌లో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారని ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశంలో డాక్టర్ బుజ్జిబాబు (హెచ్.ఓ.డి., కె.జి.హెచ్.), ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ వర్మ (హెచ్.ఓ.డి., అపోలో ఆసుపత్రులు), డాక్టర్ రఘు (గీతం కళాశాల) పాల్గొన్నారు.

# చంద్రబాబు ముందస్తు చర్యలతో నష్టనివారణ

**46 వేల హెక్టార్లలో వరికి నష్టం కలిగింది**

**14 వేల హెక్టార్లలో దెబ్బతిన్న ఉద్యాన పంటలు**

**కృష్ణాజిల్లా అవనిగడ్డలో పర్యటించిన డిప్యూటి సిఎం**

**బాధిత రైతులతో మాట్లాడి భరోసా ఇచ్చిన పవన్ కళ్యాణ్**



**విజయవాడ, అక్టోబర్ 30(నినాదం):** ముందస్తుగా తీసుకున్న చర్యలతో తుఫాన్ నష్ట నివారణ కొంత వరకు తగ్గించగలిగామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని కొనియాడారు. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించారు. కోడూరు మండలం కృష్ణాపురం గ్రామంలో పర్యటించారు. 'మొంథా' తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కూడా ఉన్నారు. అలాగే పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బ తిన్నాయని వెల్లడించారు. చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. డ్రైన్ల పూడికతీతల ద్వారా నీరు నిల్వ లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నేడు నష్టం చాలా వరకు తగ్గిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆక్వా రైతుల ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని.. సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామన్నారు. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేసేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# తుఫాన్‌తో వరిపంటకు తీవ్ర నష్టం

**పైరు పొట్ట దశలో ఉండగా తుపాను దెబ్బ**

**15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి**

**రైతులకు తోడుగా నిలబడాలని పార్టీ నేతలకు జగన్ పిలుపు**



**అమరావతి,అక్టోబర్ 30 (నినాదం):** తుపాను కారణం గా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మొంథా తుపాను నేపథ్యంలో పార్టీ నేతలతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను ప్రభావంపై పార్టీ నేతలతో చర్చించారు. పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది. దీనివల్ల దిగుబడులు బాగా దెబ్బతింటాయి. నేలకొరిగిన పంట తిరిగి నిలబడ్డం కష్టమయ్యే పరిస్థితి. దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం చూపింది. ఉన్న సమాచారం ప్రకారం 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 11 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం దాటిల్లింది. 1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరు శనగ, 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయి. పార్టీ పరంగా రైతులకు తోడుగా నిలబడాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది. ప్రతి పంటకూ ఇ-క్రాప్ చేసే వాళ్లం. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయం తో గట్టిగా పనిచేసేది. ఉచిత పంటల బీమాతో రైతులకు భరోసా ఉండేది. 80 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా అందుబాటులో ఉండేది. 70 లక్షల ఎకరాల పంట బీమా పరిధిలో ఉండేది. ఇవాళ ప్రీమియం కట్టిన రైతులు 19 లక్షలమందికి మాత్రమే బీమా అందుబాటులో ఉంది. మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు మనం అండగా ఉండాలన్నారు. 16 నెలల్లో అల్పపీడనలు, వాయుగుండాలు, తుపాన్లు కారణంగా 16 వచ్చాయి. ఎంతమందికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందింది, నష్టపోయిన రైతులను ఎంతమందిని ఆదుకున్నారు చూస్తే.. గుండుసున్నాయే కనిపిస్తుంది. ఏ రైతునూ ఆదుకున్న పరిస్థితి లేదు. ఇ-క్రాప్ అందించిన పరిస్థితి కూడా లేదు. వాళ్లు వేసిన అరకొర లెక్కల ప్రకారమే 5.5 లక్షలమంది రైతులకు రూ.600 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. మిర్చికి క్వింటాలుకు రూ.11, 781కి కొనుగోలు చేస్తామన్నారు ఒక్క రూపాయికూడా రైతుకు ఇవ్వలేదు. పొగాకును కొనుగోలు చేస్తామన్నారు దిక్కూ మొక్కూ లేదు. మామిడిని కిలో రూ.12లకు కొనుగోలు చేస్తామన్నారు. ఒక్క రైతుకూ మంచి చేయలేదు. తర్వాత హెక్టారుకు రూ.50వేలు ఇస్తామన్నారు. అదికూడా ఇచ్చిన పాపాన పోలేదని జగన్ విమర్శించారు.

# భారీ వర్షాలకు నిండుకుండలా ప్రాజెక్టులు

**పులిచింతల రిజర్వాయర్ కు భారీ వరద నీరు**

**శ్రీశైలం జలాశయానికి పెరిగిన వరద ఉధృతి**



**గుంటూరు,అక్టోబర్30(నినాదం):** ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలకు ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. పల్నాడు జిల్లాలోని పులిచింతల రిజర్వాయర్ కు భారీ వరద నీరు చేరుకుంది. దీంతో ప్రాజెక్ట్ 9 గేట్లు ఎత్తి నీటిని కిందికి విడుదల చేశారు. వరద ఇన్ ఫ్లో 5లక్షల వరుకు చేరే అవకాశం ఉన్నందున ముందుగానే దిగువకు 4.9లక్షల క్యూసెక్కులు నుంచి 5.5 లక్షల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. దీని వలన ప్రకాశం బ్యారేజి నుంచి వరద నీటిని దిగువకు విడుదల చేయనున్నారు. లోతట్టు ప్రాంత లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శ్రీశైలం జలాశయానికి వరద నీరు కొనసాగుతుంది. దీంతో జలాశయం వద్ద సైరన్ మోగించి మృత్యకారులకు హెచ్చరికలను జారీ చేశారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని రజాల గ్రామం దగ్గర శారదా నదికి గండి పడింది. దీంతో ఉధృతంగా ప్రవహిస్తున్న శారద నది అక్కడున్న వందల ఎకరాల్లో ఉన్న పంట భూములను నేలమట్టం చేసింది. శారద నది ఉధృతికి శంకరం దగ్గర 100 ఎకరాలు పంట పొలాలు నీట మునిగాయి. దీంతో హరిజాల గ్రామం పూర్తిగా వరద నీటిలో చిక్కుకున్నది. ప్రకాశం బ్యారేజి వద్ద ప్రస్తుతానికి ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 2.74 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రకాశం బ్యారేజి వద్ద సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. వరద ఎ÷-లో 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరే అవకాశం ఉండగా, క్రమంగా వరద తగ్గే అవకాశం ఉంది. లంక గ్రామ ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. నదిలో ప్రయాణం, ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం లాంటివి చేయరాదు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ "నెం. 167-169", 2వ అంతస్తు, అన్నాసాలై, సైదాపేట్, చెన్నై-600015.

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinance.com

డిమాండ్ నోటీసు

[illegible]

తేది: 31.10.2025 ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్, లిమిటెడ్

రిజి ఆఫీస్ "నెం. 167 169", 2వ అంతస్తు, అన్నాసాలై, సైదాపేట్, చెన్నై, 600015.

www.hindujahousingfinance.com, CIN U65922TN2015PLC10093

అనుబంధం-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

# మున్నేరు, కృష్ణా ప్రవాహాలపై
# నిరంతర అప్రమత్తత

**ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందుతుంది**

**రైతుల క్షేమం, సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం చొరవ**

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ,అక్టోబర్ 30(నినాదం):** తెలంగాణ ప్రాంతంలో కురిసిన వర్షాలతో మున్నేరుకు వరద పోటెత్తుతోందని.. ఈ నేపథ్యంలో మున్నేరుతో పాటు కృష్ణానదిలోని వరద ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యతో కలిసి కీసర వంతెన వద్ద మున్నేరు వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు వివిధ ప్రాంతాల్లో మున్నేరు వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కృష్ణా, మున్నేరు, కట్టలేరు, వైరా, పాలేరులోని ప్రవాహాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామని.. మున్నేరుకు అటూఇటూ ఉన్న 40 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు. ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బందిలేకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామని.. గ్రామ సచివాలయాలు, పాఠశాలలను సిద్ధంగా ఉంచామని, ఏ ఇబ్బంది తలెత్తినా వెనువెంటనే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు. జాతీయ రహదారులు (ఎన్‌హెచ్), ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయ రహదారులకు సంబంధించి కూడా ప్రణాళికలు ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ల్గ÷తులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. నష్టాల తుది అంచనాల నివేదికలకు అనుగుణంగా నష్టపోయిన ప్రతిరైతుకూ పరిహారం అందించి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అన్నదాతల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని, సూచనలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీకి కూడా వరద నీరు పోటెత్తుందోని.. ఈ నేపథ్యంలో బ్యారేజీకి ఎగువన, దిగువన ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే హెచ్చరికలు



# సహాయ, పునరావాసం తక్షణ కర్తవ్యం కావాలి!

ఎడిటోరియల్

మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. వాగులు, వంకలు చెరువులు ఏరులయ్యాయి. వేల ఎకరాల్లో పంటలు మునిగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి, పత్తి, మక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షం వచ్చినా వరదలు వచ్చినా, తుఫాన్లు వచ్చినా తొలుత నష్టపోయేది మాత్రం రైతన్నలే. ఇరు తెలుగు రాష్ట్రాల్లో రైతులు భారీగా నష్టపోయారు. పంటలు నీటమునిగాయి. వరిచేలు నీట మునిగింది. కొన్నిచోట్ల ఆరపోసిన ధాన్యం కొట్టుకు పోయింది. కోతదశకు వచ్చిన పంట నేలకొరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేల ఎకరాల వరకూ వరి పంటకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించారు. నేలకు ఒరిగిన పంటను పైకి లేపి కట్టలుగా కట్టాలని అధికారులు సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో పంట నేలవాలడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. అరటి పంటలు సైతం దెబ్బతిన్నాయి. ఇప్పుడు ప్రభుత్వాలు తొలుత ఆదుకోవాల్సింది రైతన్నలనే. నివేదికలతో ఆలస్యం చేయకుండా రైతులను తొలుత ఆదుకోవాలి. నీరు చేరడంతో నానిన పంటలను కొనుగోలు చేయాలి. మునిగిన పంటలకు వెంటనే పరిహారం చెల్లిచాలి. దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చాలి. అతిభారీ వర్షాలతో వాగులు,వంకలు ఉగ్రరూపం తో ప్రవహిస్తున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో, పాతాళగంగ దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. నల్లమలలోనూ చెరువులు, కుంటలు నీటితో నిండిపోయాయి. చెరువులు నిండుకుండల్లా తయారయ్యాయి. వందల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో తీరం దాటిన మొంథా తీవ్ర తుపాను.. అతిభారీ వర్షాలు, బలమైన గాలులతో ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్ని ముంచేసింది. ఇటు తెలంగానలో ఖమ్మం, వరంగల్, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాలను ముంచెత్తింది. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోనూ భారీవర్షాలతో వాగులు పొంగి ప్రవహించడంతో జనజీవనం అతలాకుతలం అయ్యింది. సముద్రం 20-30 మిటర్లు ముందు కొచ్చింది. వందల గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలు నేలవాలడంతో సరఫరా స్తంభించింది. ప్రభుత్వ చర్యలతో చాలాచోట్ల పునరుద్ధరించారు. సాధారణ స్థితికి రావడానికి మరికొంత కాలం పట్టవచ్చు. తీరప్రాంత మండలాల్లో గాలుల దెబ్బకు చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. కొన్నిచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కోల్‌కతా-చెన్నై జాతీయరహదారిపై రాకపోకలు నిలిచాయి. ముందే ముప్పును గుర్తించి చాలామందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నంద్యాల పట్టణం మధ్యలో ప్రవహించే కుందూనది, మద్దిలేరు, చామకాలువ కూడా ఉప్పొంగడంతో పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. శ్రీశైలం-హైదరాబాద్ మార్గంలో సున్నిపెంట దాటిన తర్వాత కొండ చరియలు విరిగిపడ్డాయి. పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది. భారీ వృక్షాలు నేలకూలి రహదారులకు అడ్డంగా పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. భారీ వర్షాలకు జలాశయంలో పెద్దఎత్తున నీరు చేరడంతో విజయనగరం జిల్లా పరిధిలోని తాటిపూడి రిజర్వాయరు గేట్లు ఎత్తేశారు. ఆ నీటి ఉధృతికి విశాఖ జిల్లా భీమిలి మండలంలోని గోస్తనీ నది పరీవాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. గత వారం రోజుల పాటు ప్రజలను గజగజలాడించిన మొంథా తుఫాను ప్రభావం ఉపశమించడంతో, ప్రమాదం నుండి బయట పడ్డామని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసాయి. తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో భారీగా వర్షాలు అతలాకుతలం చేశాయి. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వరదలతో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. పలు ప్రాంతాలను వరదనీరు ముంచెత్తింది. వరద నీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లాపై మొంథా తుఫాన్ పంజా విసిరింది. భారీ వర్షాలతో వరంగల్‌లో రహదారులు నీట మునిగాయి. ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలం తీగల బంజర వద్ద పగిడేరు వాగు ఉధృతంగా పారడంతో 20 గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వాలు పునరుద్దరణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయాలు పక్కన పెట్టి క్షేత్రస్తాయిలో నష్టం అంచనాలు వేసి సహాయ, పునరావాస కార్యక్రమాలు ముమ్మరం చేయాలి. రోడ్లను మరమ్మత్తులు చేసి రాకపోకలు పునరుద్దరించాలి. పంటల నష్టాలను అంచనా వేసి రైతులకు ముందుగా తాత్కాలిక ఉపశమనం కలిగించాలి. ఇళ్లు వాకిళ్లు కొట్టుకుపోయిన వారిని గుర్తించి వారికి నిత్యావసరాలతో పాటు జీవనోపాధి కింది పరిహారం అందించాలి. యుద్ధప్రాతిపదికన ఇవి చేపడితే తప్ప ప్రజలు కోలుకోలేరు. ప్రభుత్వాలు వెంటనే ఈ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. కేంద్రం కూడా నివేదికల కోసం ఎదురు చూడకుండా ముందుగా తక్షణ సాయంగా కొంత డబ్బును రాష్ట్రాలకు అందించాలి. అవసరమైతే గ్రామాల వారిగా బాధజతులను గుర్తించి అక్కడిక్కడే పరిహారం చెల్లింపులు చేయాలి. గతంలో లాగా నెలల తరబడి వేచిచూసే ధోరణికి స్వస్తి పలకాలి.

# బ్లూస్టార్ ఆపరేషన్‌కు బలైన ఇందిరా ప్రియదర్శిని

## అక్టోబర్ 31.. ఇందిరా గాంధీ వర్ధంతి



భారత దేశానికి మూడవ ప్రధాని, దేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి, 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసిన శ్రీమతి ఇందిరాగాంధీ అక్టోబరు 31, 1984 న్యూఢిల్లీ లోని సఫ్దార్‌జంగ్ రోడ్డు లోని తన నివాసంలో 09:20 కు ఆమె తమ అంగరక్షకులయిన సత్వంత్‌సింగ్, బియాత్‌సింగ్ లచే హత్య గావింప బడ్డారు. ఈ హత్య అమృత్‌సర్ లోని స్వర్ణ దేవాలయంలో భారత సైన్యం జూన్ 1984 న జరిపిన ఆపరేషన్ బ్లూస్టార్ కు ప్రతీకారంగా జరిగింది. ఈ దారుణ సంఘటన పూర్వాపరాలు పాఠకులకు తెలిపే ప్రయత్నం ఇది. 1984 అక్టోబర్ 30 మధ్యాహ్నం ఇందిరా గాంధీ చేసిన చివరి ప్రసంగాన్ని ఎప్పటి లాగే ఆమె సమాచార సలహాదారు హెచ్‌వై శారదాప్రసాద్ తయారు చేశారు. ఆరోజు ఆమె ముందుంగా తయారు చేసుకున్న ప్రసంగ పాఠం కాకుండా సొంతంగా మాట్లాడారు. ఆమె మాట్లాడే తీరులోనూ మార్పు కనిపించింది. ఇదిర ప్రసంగం ఇలా సాగింది: "నేనీ రోజు ఇక్కడున్నాను. రేపు బహుశా ఇక్కడ ఉండక పోవచ్చు. నేను ఉంటానా, ఉండనా అన్న దానిపై నాకేమీ బాధ లేదు. నేను సుదీర్ఘ కాలమే జీవించాను. నేను ప్రజాసేవలో నా జీవితాన్ని గడిపినందుకు గర్వపడుతున్నా. నేను నా చివరి శ్వాస వరకూ సేవ చేస్తూనే ఉంటాను. నేను చనిపోతే నా ఒక్కో రక్తం బొట్టూ దేశాన్ని పటిష్ఠం చేయడానికి తోడ్పడుతుంది." ఆ రాత్రి ఢిల్లీకి చేరుకునే సరికి ఇందిర బాగా అలసి పోయారు. ఆ రోజు రాత్రి ఆమె చాలా తక్కువ సేపు నిద్రపోయారు. ముందు గదిలో పడుకున్న సోనియా ఉదయం 4 గంటల సమయంలో ఆస్థమా మందు వేసుకోవడం కోసం బాత్రూంకు వెళ్లినప్పుడు ఇందిర మెలకువతోనే ఉన్నారు. ఆమె కూడా తన వెనుకే బాత్రూం వరకూ వచ్చారనీ, మందు వెదకడంలో తనకు సహాయం చేశారనీ సోనియా గాంధీ తన పుస్తకం 'రాజీవ్'లో రాశారు. మళ్లీ ఇబ్బంది కలిగితే తనను పిలవమనీ, తాను మెలకువ తోనే ఉంటానని ఇందిర తనకు చెప్పారని సోనియా రాశారు. తక్కువ అల్పాహారం తీసుకుని, ఉదయం ఏడున్నరకల్లా ఇందిర తయారయ్యారు. ఆ రోజు ఆమె నల్లటి అంచున్న కాషాయ రంగు చీర కట్టుకున్నారు. మొదటి అపాయింట్‌మెంట్ పీటర్ ఉస్తీనోవ్‌తో. ఆయన ఇందిరా గాంధీపై ఒక డాక్యుమెంటరీ తీస్తున్నారు. ఒక రోజు ముందు జరిగిన ఒడిశా పర్యటనలో కూడా ఉస్తీనోవ్ ఆమెను చిత్రీకరించారు. మధ్యాహ్నం ఆమె బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి జేమ్స్ కాలెఘన్‌నూ, మిజోరం నాయకుడొకరినీ కలవాల్సి ఉంది. ఆ రాత్రి ఆమె బ్రిటన్ రాకుమారి యాన్‌కు విందు ఇవ్వాల్సి ఉంది. అల్పాహారం తర్వాత మేకప్ మ్యాన్ ఆమె ముఖంపై పౌడర్, బ్లషర్ అద్దుతుండగా డాక్టర్ కేపీ మాథుర్ అక్కడికి చేరుకున్నారు. ఆమెను చూడడానికి ఆయన రోజూ వచ్చే సమయం అదే. ఆమె డాక్టర్ మాథుర్‌ను లోపలికి పిలిచి అక్కడే మాట్లాడారు. తొమ్మిది గంటల 10 నిమిషాలకు ఆమె బయటికి వచ్చినప్పుడు ఎండ తీవ్రంగా ఉంది. ఆమెపై ఎండ పడకుండా ఉండేందుకు ఓ సైనికుడు నారాయణ్ సింగ్ నల్లరంగులో ఉన్న గొడుగును పట్టుకొని ఆమె పక్కన నడుస్తున్నారు. ఆమెకు కాస్త వెనకాల ఆర్కే ధావన్, ఇందిరా గాంధీ వ్యక్తిగత సహాయకులు నాథు రామ్ ఇంకొంచం వెనుక ఉన్నారు. అందరి కన్నా వెనుక ఆమె ప్రైవేట్ సెక్యూరిటీ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ రామేశ్వర్ దయాళ్ ఉన్నారు. ఇందిర అక్బర్ రోడ్ వైపు నుంచి వికెట్ గేట్ వైపు వెళుతున్నప్పుడు ఆమె ధావన్‌తో మాట్లాడు తున్నారు. ఆరోజున కార్యక్రమాల గురించి ధావన్ ఆమెకు వివరిస్తున్నారు. ఇంతలో అక్కడ డ్యూటీలో ఉన్న ఓ సెక్యూరిటీ గార్డు బియాంత్ సింగ్ రివాల్వర్ తీసి ఇందిరా గాంధీపై కాల్పులు జరిపాడు. బుల్లెట్ ఆమె కడుపులో దిగింది. పాయింట్ బ్లాంక్ రేంజిలో మరో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. దీంతో ఆమె భుజం, గుండె, వీపుపై తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి నుంచి ఐదడుగుల దూరంలో సత్వంత్ సింగ్ తన థామ్సన్ ఆటో కార్బైన్ గన్ పట్టుకొని అక్కడే నిలబడి, ఇందిరా గాంధీ కింద పడుతున్నప్పుడు దిగ్భ్రాంతి చెంది కదలలేక పోయాడు. బియాంత్ సింగ్ అతనిని కాల్పులు జరపమని గట్టిగా అరిచాడు. సత్వంత్ సింగ్ వెంటనే తన థామ్సన్ ఆటో కార్బైన్‌లో ఉన్న మొత్తం 25 బుల్లెట్లను ఆమె శరీరంలోకి దించాడు.

# కబ్జా!

**20 గుంటలు.. రూ 100 కోట్లు!**

**రిట్ పిటిషన్లు.. స్టే ఆర్డర్లతో డ్రామా..!**

**కిబాలతో కోర్టులను తప్పుదారి!**

**వెలుగులోకి తెచ్చిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి..!**

**జగిత్యాల జిల్లా కేంద్రం ప్రధాన కూడలి లో 20 గుంటల ప్రభుత్వ స్థలం కబ్జా వ్యవహారం బట్ట బయలు కావడంతో జిల్లా ప్రజలు ఆశ్చర్యాన్ని గురవుతున్నారు. ఇన్నేళ్లు ఆస్తి తమదేనంటూ ప్రచారం చేసుకుంటున్న వ్యాపారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పతినిధులు అధికారులు అక్రమార్కులతో అంటకాగిన బండారం బయటపడింది. మునిసిపాలిటీ చర్యలు తీసుకునే వరకు కొనసాగండి అంటూ కోర్టు ఇచ్చిన తీర్పును వక్రీకరించి తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని ప్రజల కళ్ళకు గంతలు కట్టి.. అధికారులను మేనేజ్ చేస్తూ.. స్థానిక ప్రజాప్రతినిధులకు ఫండింగ్ ఇస్తూ వైట్ కాలర్లకు బిస్కెట్లు వేస్తూ జగిత్యాల పట్టణ నడిబొడ్డున ఉన్న 100 కోట్లకు పైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని దర్జాగా అనుభవిస్తున్న ఓ పెట్రోల్ పంపు యజమాని కబ్జా కథ ఇది..!**

– జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 30 (నినాదం):



జగిత్యాల జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ ప్రధాన కూడలి సర్వే నెంబర్ 138 లో 20 గుంటల స్థలంలో పెట్రోల్ పంపు యజమాని మంచాల కృష్ణ కు ఏ విధమైన యాజమాన్యకు హక్కులు లేకుండా చట్టవిరుద్ధంగా అనుభవిస్తున్నారు. ఈ స్థలంలో కమర్షియల్ వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్న పట్టించుకునే నాధుడే లేడు. ఎట్టకేలకు ఇద్దరు ప్రజా ప్రతినిధుల మధ్య ముదిరిన వైరం పెట్రోల్ పంప్ యజమాని అనుభవిస్తున్న మున్సిపల్ స్థలం లోగుట్టు వీడింది. మంచాల కృష్ణ ఈ స్థలం పై యాజమాన్య హక్కుల కోసం డబ్ల్యూ పి నెంబర్ 16 23 ఆఫ్ 2005 మరియు 2064 ఆఫ్ 2005 లకు సంబంధించి సింగిల్ జడ్జి ఉత్తర్వులపై డివిజన్ బెంజ్ ఆపిల్ కి వెళ్ళగా మునిసిపల్ రిజల్యూషన్ నెంబర్ 140 అమలు ఉత్తర్వులను నిలిపివేస్తూ 2004లో తీర్పు ఇచ్చింది. మంచాల కృష్ణ తెలివిగా కిబాలకు సంబంధించి పత్రాలు సమర్పించలేక అర్థం గాని ఫోటో స్టేట్ (జిరాక్స్) పత్రాన్ని కోర్టుకు సమర్పించారు. ఇందులో జన్యునిటీ లేకపోవడంతో కోర్టుకు యాజమాన్య హక్కులు కల్పించడం వీలు కాదని తేల్చి చెప్పింది.. 2008లో తీర్పు ప్రకారం మున్సిపల్ అధికారులు చట్టప్రకారంగా భూ ఆక్రమణలు తొలగించే వరకు కొనసాగండి అని తీర్పు ఇచ్చింది. దీనిని వక్రీకరించి మున్సిపల్ స్థలంలో ఇష్టరాజ్యాంగ నిర్మాణాలు చేసి తాతల ఆస్తి అంటూ అన్నదమ్ములు పంపకాలు వేసుకొని జగిత్యాల జిల్లా ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారు. 1952 నుంచి ఇప్పటివరకు మంచాల కృష్ణ 20 గుంటల భూమి పైన ఎలాంటి యాజమాన్య హక్కులు లేకపోవడంతో పాటు కిబాల అనే ఓ పేరును తెరపైకి తీసుకువచ్చి జిరాక్స్ పేపర్ తో కోర్టులను తప్పుదారి పట్టించినట్లు తేటతెల్లమైంది. మున్సిపల్ అధికారులను లంచగొండులుగా మారుస్తూ వైట్ కలర్ లను అధికారులపై ముసిగొలుపుతూ 100 కోట్ల ఆస్తిని అనుభవిస్తున్న పెట్రోల్ పంప్ యజమాని పై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రిని అధికారులను కోరారు.

### ఇది స్థలం కథ..

సర్వే నబర్ 138 లో 14 ఎకరాల నాలుగుటల భూమిని ఎనుముల నర్సింగరావు అనే వ్యక్తి వద్ద 1952లో జగిత్యాల మున్సిపాలిటీ లోకల్ ఫండ్ ను హెచ్చించి పట్టణ అభివృద్ధి కోసం కొనుగోలు చేసింది. ఈ 14 ఎకరాల్లోనే ప్రస్తుతం కొత్త బస్టాండ్లు, మున్సిపల్ పార్కు , అగ్ని మాపక కేంద్రం, సబ్ స్టేషన్ , ఆర్అండ్ బి తదితర కార్యాలయలు ఏర్పాటు చేయగా 24 గుంటల భూమి మిగిలింది .ఇందులో నాలుగు గుంటలు ప్రస్తుతం చేపల మార్కెట్ నిర్వహిస్తున్నారు. మిగిలిన 20 గుంటలకాగా నాలుగు గుంటలు మాత్రమే పెట్రోల్, డీజిల్, కిరోసిన్ అమ్ముకోవడం కోసం బర్మా సెల్ కంపెనీ తో డీలర్షిప్ కుదుర్చుకున్న దారం వీర మల్లయ్యకు అప్పగించింది.. వీటన్నింటికీ పక్కా మున్సిపల్ రెవెన్యూ రికార్డులు ఉన్నాయి. కాలక్రమంలో దారం వీర మల్లయ్య చనిపోగా ఆయన వారసులు మంచాల కృష్ణ కుటుంబ సభ్యులు తెరపైకి వచ్చారు. నాలుగు గుంటలతో పాటు 16 గుంటలను కబ్జా చేసుకుని. 20 గుంటల స్థలం తమదేనని రికార్డులు తయారు చేసుకోవడం కోసం అనేక అవస్థలు పడ్డ సాధ్యం కాలేదు. శకుని పన్నాగాలలో ఒకటైన కిబాల అనే ఒక ఉర్దూ పేపర్ను సృష్టించి ప్రస్తుతం అది జిరాక్స్ కాపీ మాత్రమే కోర్టుకు చూపిస్తూ రిట్ పిటిషన్లు.. స్టే ఆర్డర్ల తో న్యాయస్థానాలను నమ్మిస్తూ ఏళ్ల తరబడినెట్టుకొస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులను మేనేజ్ చేయడం కోసం కొంతమంది వైట్ కలర్ లను అంటిపెట్టుకొని అధికారాలను నిలువరింపజేస్తూ వస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఎన్నికల సమయంలో ఫడింగ్ కోసం ఆశపడి ఈ స్థలాన్ని చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వచ్చారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి తో పాటు 38 సంవత్సరాలు ప్రజాక్షేత్రంలో ఉన్న కూడా ఎల్ రమణ కూడా ఇందులో దోషులే.. ఏడు సంవత్సరాల ఎమ్మెల్యే పదవిలో ఉన్న డాక్టర్ సంజయ్ కుమార్ జీవన్ రెడ్డి ఎల్ రమణ తోవలోనే నడుస్తున్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే జగిత్యాల నుంచి గెలిచిన ఎమ్మెల్యేకు తొత్తుగా మారడం ఈ పెట్రోల్ పంప్ యజమాని నైజం.. మున్సిపాలిటీ అనుమతి లేకుండా రాత్రి పూట భవన నిర్మాణాలు చేసి లక్షల్లో కిరాయిలు వసూలు చేస్తున్నారు. ఈ దుర్మార్గాలన్నింటికీ కాపలాగా ఉన్న వైట్ కాలర్లు ప్రజాప్రతినిధులు అధికారులు పెంచి పోషించారు

### ఇంకా బుకాయింపే...!


కోర్టు తీర్పులు.. రెడ్ పిటిషన్ల కాపీలు స్టే ఆర్డర్ కాపీలు.. మున్సిపల్ తీర్మానాలు.. వీటన్నింటినీ క్రోడీకరించి సాక్షాలు ఆధారాలతో ముందు పెట్టిన ఈ స్థలం తమ తాతలు కొనుగోలు చేశారని ఈ ఆధారం లేకుండా పెట్రోల్ పంప్ యజమాని చందమామ కథలు చెబుతున్నారు. కొనుగోలు చేసిన డాక్యుమెంట్లు ఉండి ఉంటే ఇప్పటికే యాజమాన్య హక్కులు పొంది ఉండేవారు. ఇంతమందిని పోషించాల్సిన అవసరం ఉండేది కాదు. ఈ విషయం ప్రభుత్వం వద్దకు చేరకుండా పెట్రోల్ పంపి యజమాని ఇంకా ప్రయత్నం చేస్తూనే ఉన్నట్టు తెలుస్తుంది. . 50 ఏళ్ల నుంచి ఎలాంటి యాజమాన్య హక్కులు పొందని పెట్రోల్ పంప్ యజమాని ఇప్పుడు ఈ స్థలం నాదని వాదించడంలో అర్థమే లేదు. ఒకవేళ మున్సిపాలిటీ నుంచి స్థలం కొనుగోలు చేస్తే ఇప్పటికే ఆయన వద్దనున్న పత్రాలతో యాజమాన్య హక్కులు పొందేవారు. కోర్టు చుట్టూ తిరుగుతూ రిట్పి పిటిషన్లు స్టే ఆర్డర్లతో ఎందుకు నెట్టుకోస్తారు సమాధానం లేని ప్రశ్న. ప్రభుత్వ శాఖలు అవినీతితో అధికారులు లంచాలకు మరిగితే ఇలాంటి విలువ గల స్థలాలు భావితరాలకు ఉపయోగపడే ప్రభుత్వ స్థలాలు వ్యాపారుల చేతుల్లోకి వెళ్లి ప్రైవేట్ స్థలాలుగా మారుతున్నాయి. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందనే విషయాన్ని మర్చిపోవద్దు. హైడ్రా పేరుతో విలువైన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 100 కోట్లకు పైబడిన మున్సిపల్ స్థలాన్ని నిర్ధారణ చేసి స్వాధీనం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ప్రజలు కోరుతున్నారు.

కిబాల ఉర్దూలో ఉన్న జిరాక్స్ పేపర్.. వందల కోట్ల విలువ చేసే ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు వ్యక్తి అనుభవించుటకు , న్యాయస్థానాలను తప్పుదారి పట్టించుటకు ఉపయోగపడిన ఓ (ఫొటోస్ స్టేట్ కాపీ) జిరాక్స్ పేపర్. ఉర్దూ నుంచి తెలుగులోకి అనువాదం చేసిన అర్థం దొరకని మిస్టరీ.. ఇంగ్లీషులో అనువదించిన ఫలితం ఇవన్నీ పత్రం. ఈ పత్రాన్ని పట్టుకొని జగిత్యాల కేంద్రం ప్రధాన కూడలిలో ఏళ్ల తరబడి కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలంలో వ్యాపారం చేస్తూ కోట్లు గడించిన వ్యాపారి అక్రమాన్ని బయటపెట్టిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి.!

# నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసిన ఘనుడు ఉక్కుమనిషి 'సర్దార్'

## అక్టోబర్ 31...ఉక్కు మనిషి జయంతి

సర్దార్ వల్లభభాయ్ పటేల్ పేరు వినగానే- దేశ స్వాతంత్ర్యం అనం తరం స్వదేశీ సంస్థానాల విలీనం అంశం ఎవరికైనా గురుకొస్తుంది. 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్ నిజాం పైకి భారత సైన్యంతో దాడి చేయించి, రజాకార్లను పారద్రోలి, ఆ సంస్థానాన్ని ఇండియన్ యూనియలో విలీనం చేసిన పటేల్ ఘనత అందరికీ స్ఫురణకు వస్తుంది. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, మీర్ ఉస్మాన్ అలీఖాన్ ను లొంగ దీసుకున్న మహా సాహసి మన 'సర్దార్'. 'ఉక్కుమనిషి'గా దేశ ప్రజ లంతా కీర్తించిన ఆయనను సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. 1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నడియాలో పటేల్ జవేరి భాయ్, లాడ్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించారు. భారతదేశంలో కలిసేందుకు విముఖంగా ఉన్న, విభేదిస్తున్న పలు రాష్ట్రాలను జాతీయవాది అయిన పటేల్ ఒప్పించి, ఏకం చేసి భారతదేశంలో ఐక్యం చేసిన నేపథ్యంలో ఆయన్ను భారత దేశ ఉక్కు మనిషి (ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా) అని కూడా పిలుస్తుంటారు. ఇంట్లో అన్నలు తనపై అధికారం చెలాయించిన క్రమంలో ఆయన తరుచూ ఎదురు తిరిగేవారు. ఆ మనస్తత్వ ప్రభావమే పెద్దయ్యాక ఆయనలో స్పష్టంగా కనిపించింది. బాల్యంలో ఆకతాయిగా తిరుగుతూ చదువుపై అంతగా ధ్యాస పెట్టని పటేల్ ఏళ్ల వయసులో మాత్రం ఆంగ్లభాషపై మమకారం పెంచుకున్నారు. నాలుగేళ్లు కష్టించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాక, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద వృత్తిని చేపట్టారు. లండన్ వెళ్లి 'బారిస్టర్' చదవనిదే తనకు గౌరవం దక్కదని భావించి, మూడేళ్ళు శ్రమించి తగిన ధనాన్ని సంపా దించారు. సోదరుడు విఠల్ భాయ్ పటేల్ కోరికపై తాను సంపాదించిన డబ్బుతో అతడిని బారిస్టర్ చదివించారు. అన్న తిరిగి వచ్చాక, మళ్లీ సంపాదించిన డబ్బుతో లండన్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేశారు. తాను చదివిన విద్యా సంస్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల బహుమానాన్ని పొందారు. స్వదేశం వచ్చాక సూటు, బూటు, హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. లో ఒకరోజు స్నేహితులతో కలిసి క్లబ్లో పేకాడుతున్న సమయంలో గాంధీజీ అక్కడికి వచ్చి, జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. అపుడు గాంధీజీ వైపు పటేల్ కన్నెత్తైనా చూడలేదు. అయితే, అదే ఏడాది గాంధీజీ అధ్యక్షత వహించిన గుజరాత్ కాంగ్రెస్ సభకు పటేల్ కార్యదర్శిత్వం వహించాల్సి వచ్చింది. అపుడు మహాత్ముని ప్రభావంతో పటేల్ జీవితం దేశానికి అంకితమైంది. 1918లో కైరా జిల్లాలో కరవు కారణంగా పన్ను మినహా యింపు ఇవ్వాలని రైతులు చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం పట్టించు కోలేదు. కైరా సత్యాగ్రహాన్ని పటేల్ విజయ వంతంగా పూర్తి చేయగా, తనకు సరైన అనుచరుడు, కార్యదీక్షా పరుడు లభించాడని గాంధీ ప్రశంసించారు. ఆ తర్వాత అహమ్మదాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 1928లో బార్డోలీ సత్యాగ్రహ సారథిగా, 1931లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 1932లో క్విట్ ఇండియా ఉ



ద్యమంలో పటేల్ చురుకైన పాత్ర నిర్వహించారు. దేశ విభజన సమయంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాల విలీనంలో పటేల్ నాయకత్వ పటిమ ఉపయోగపడింది. గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్షకునిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలో చిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలం దించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్దిసేపు కళ్లుమూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగిం చారు. ఆ తర్వాత అందరికీ తెలిసింది ...ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ- 'కుళ్లిన అవ యవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజ నకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉండదు. మొత్తాన్ని కోల్పోవడం కంటే కొంత వదులుకోవడానికే నేను ఇష్టపడతాను' అని ఆయన చెప్పేవారు. బార్డోలి సత్యాగ్రహం సందర్భంగా... 'తక్కువ మాట్లాడండి, ఎక్కువ సాధించండి, విప్లవం.. అని కేకలు వేయకండి, అలా కేకలు వేసే నాయకులకు కొదవ లేదు. క్రమశిక్షణాశీలురైన అనుచరులు లేనిదే పోరాటం విజయవంతం కాదు. మంచి సైనికులుగా తయారుకండి' అని పటేల్ పిలుపు నిచ్చారు. కాగా, జాతీయోద్యమ సమయాన పటేల్ నెహ్రూతో విభేదించారు. 1938 నాటి కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలిజాన్ని పటేల్ వ్యతిరేకించారు. సంస్థానాల విలీనంలో నెహ్రూ శాంతి కాముకతను కాదని, సైనిక చర్యలు చేపట్టి సర్దార్ విజయం సాధించారు. పాకిస్తాన్ కు 55 కోట్ల రూపాయలు ఇవ్వరాదని నెహ్రూతో వాదించారు. తొలి రాష్ట్రపతి ఎన్నికలలో నెహ్రూ రాజగోపాలా చారిని సమర్ధించగా, పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతులైనారు. భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా అంబేద్కర్‌ను నియమించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. 1950లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ కృపలానీని సమర్ధించగా, పటేల్ పురుషోత్తమ్ దాస్ టాండన్ ను గెలిపించారు. కేంద్ర హెూం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు. పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో 'భారతరత్న' పురస్కారం ప్రకటించింది. అఖండ భారతావని సమగ్రతకు సమైక్యతకు చిత్త శుద్ధితో కృషి సల్పిన సర్దార్ పటేల్ ఖ్యాతిని అంతర్జాతీయంగా చిరస్థాయిగా నిలపాలని నరేంద్రమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారీ పటేల్ విగ్రహం ఏర్పాటుకు సంకల్పించి శ్రీకారంచుట్టారు. విగ్రహాన్ని గుజరాత్‌లో నర్మదానది మధ్యలో సర్దార్ సరోవర్ డ్యాంకు మూడు కిలోమీటర్ల దూరంలో నిర్మించేందుకు నిర్ణయించి నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. ఈ విగ్రహం నిర్మాణం అక్టోబర్ 2014లో ప్రారంభించి అక్టోబర్ 2018 లో అంటే 4 సంవత్సరాల కాలంలోనే పూర్తి చేశారు. ఐక్యతా ప్రతిమను సర్దార్ వల్లభభాయి పటేల్ 143వ జయంతి సందర్భంగా 2018 అక్టోబర్ 31వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గుజరాత్‌లో 182 నియోజక వర్గాలున్న నేపథ్యంలో పటేల్ విగ్రహం ఎత్తు 182 మీటర్లు ఉండేట్లుగా నిర్మించారు. ఈ విగ్రహం ఎత్తు 597 అడుగుల ఎత్తుతో 19వేల చదరపు కిలోమీటర్ల వ్యాసార్ధంలో 3000 కోట్ల భారీ ఖర్చుతో పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీని కోసం 75వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్, 5వేల 700 టన్నుల ఉక్కు, 18వేల 500 టన్నుల స్టీలు రాడ్లు, 22వేల 500 టన్నుల రాగి షీట్లు వినియోగించారు. 2500 మందికి పైగా కార్మికులు పనిచేశారు. అమెరికాలోని స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహానికి రెండింతలు పెద్దదియైన సర్దార్ పటేల్ ఐక్యత స్మారక చిహ్నం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం కావడం భారతీయులకు గర్వకారణం.

-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# చర్మం పొడిగా మారి పగులుతుందా..?



చలికాలంలో సాధారణంగా ఎవరికైనా సరే చర్మం పగులుతుంది. కానీ కొందరికి అన్ని సీజన్లలోనూ ఈ సమస్య ఉంటుంది. చర్మం పగిలేందుకు అనేక కారణాలు ఉంటాయి. శరీరంలో వేడి అధికంగా ఉండడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కొన్ని రకాల అనారోగ్య సమ స్యలు ఉండడం, మందులను ఎక్కువగా వాడడం, థైరాయిడ్ వంటి సమస్యలు ఉండడం వల్ల కూడా చర్మం పగులుతుంది. అయితే చర్మం పగి లే సమస్య ఉన్నవారు కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో శరీరానికి పోషకాలు లభిస్తాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మానికి పోషణను అందిస్తాయి. అలాగే పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. చర్మాన్ని సురక్షితంగా ఉంచుకునేందుకు గాను పలు రకాల ఆహారాలను రోజూ తీసుకోవడం తప్పని సరి అని వైద్యులు సూచిస్తున్నారు.

**క్యారెట్లు, బీట్ రూట్..**

క్యారెట్లు మనకు ఎల్లవే ళలా అందుబాటులో ఉంటాయి. వీటిల్లో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. క్యారెట్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. అందువల్ల క్యారెట్లను తింటే బీటా కెరోటిన్ మన శరీరంలో విటమిన్ ఎగా మార్పు చెందుతుంది. ఇది చర్మా న్ని సురక్షితంగా ఉంచ డంలో సహాయం చేస్తుం ది. గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. చ ర్మానికి తేమ లభించి చర్మం పగలకుండా ఆరో గ్యంగా ఉంటుంది. చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల కూడా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బీట్ రూట్ జ్యూస్‌ను రోజూ తాగు తుంటే ఎంతగానో ఫలితం ఉంటుం ది. దీని వల్ల చర్మం కాంతివంతంగా మారి ప్రకా శిస్తుంది. శరీరంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. చర్మ సమస్యల నుంచి బయట పడవచ్చు. బీట్ రూట్‌లోని యాంటీ ఆక్సి డెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల చర్మ కణాలకు జరిగే నష్టం నివారించబ డుతుంది. చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం పగలకుండా చూసుకోవచ్చు.

**బ్రోకలీ, నారింజ..** బ్రోకలిని ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మేలు జరుగుతుంది. ఇందులో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మానికి సంరక్షణను అందిస్తాయి. బ్రోకలిలోని విటమిన్ సి వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మ కణాలకు మరమ్మత్తులను నిర్వహిస్తుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొత్త చర్మ కణాలు వృద్ధి చెందుతాయి. చర్మం పగలకుండా సురక్షితంగా ఉంటుంది. కాంతివంతంగా కనిపిస్తుంది. అలాగే చర్మాన్ని సంరక్షించడంలో నారింజ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే సిట్రిక్ యాసిడ్ చర్మాన్ని పగలకుండా చేస్తుంది. దీని వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఈ పండ్లలోని విటమిన్ సి కూడా చర్మాన్ని పగలకుండా సురక్షితంగా ఉంచుతుంది. రోజుకు ఒక నారింజ పండును తింటున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది.

**దానిమ్మ..**

చర్మం ఆరోగ్యంగా ఉండేందుకు గాను రోజూ ఒక దానిమ్మ పండును కూడా తినవచ్చు. ఈ పం డ్లలో నీరు అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల చర్మానికి తేమ లభిస్తుంది. చర్మం ఎల్ల ప్పుడూ మృదువుగా ఉంటుంది. చర్మం పగల కుండా సురక్షితంగా ఉంటుంది. కాంతివంతంగా మారు తుంది. దానిమ్మ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను తొల గించి చర్మ కణాలకు నష్టం జరగకుండా చూస్తాయి. దీంతో చర్మం పునరుత్తేజం చెందుతుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపి స్తారు. ఇలా పలు రకాల ఆహారాలను రోజూ తీసుకుంటే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకో వచ్చు. చర్మం పగలకుండా సురక్షితంగా ఉంటుంది.

### మరో 2వేలు తగ్గిన

# పసిడి ధరలు

**హైదరాబాద్:**బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. దీపావళి సమయంలో రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర, ప్రస్తుతం తగ్గుముఖం పడుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాల వల్ల పసిడితో పాటు వెండి ధరలు కూడా తగ్గుతున్నాయి. గత రెండు వారాల్లో పసిడి భారీగా తగ్గింది. ఈ క్రమంలో బంగారం ధర గురువారం కూడా భారీగా పడిపోయింది. దాదాపు రూ.2 వేలు తగ్గింది. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా బంగారం ధరలు పతనమవుతున్నాయి. భారత్‌లో నిన్న 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం రూ.1,22,400 ఉంది. ఇవాళ రూ.1,910 మేర తగ్గి రూ.1,20,490 చేరింది. దీంతో పసిడి ప్రియులు కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు.



# కరూర్ ఘటన తరవాత మళ్లీ ప్రజల్లోకి విజయ్

### పార్టీ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొంటున్న నేత



**చెన్నై:** కరూర్ రోడ్‌షోలో 41 మంది దుర్మరణం సంఘటన తర్వాత పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్న తమిళగ వెట్రి కళగం నేత విజయ్ మళ్ళీ పార్టీ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఇటీవల కరూర్ మృతుల కుటుంబ సభ్యులను మహాబలిపురం రిసార్ట్‌కు రప్పించి వారికి క్షమాపణ చెప్పి, గాయపడిన వారికి తలా రూ.2 లక్షలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన తర్వాతే ఆయన ధాన్యం కొనుగోలు వ్యవహారంపై డీఎంకే ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ సుదీర్ఘ ప్రకటన చేశారు. బుధవారం సాయంత్రం పార్టీ సీనియర్ నేతలతో సమావేశమై 28 మంది సభ్యులతో కొత్త కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మళ్ళీ పార్టీ వ్యవహారాలను చురుకుగా సాగించాలని ఆయన నిర్ణయించారు. ఆ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ అధ్యక్షతన పనయూరులోని పార్టీ కార్యాలయంలో కొత్త కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నిర్మల్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ నిర్వాహక కమిటీ తొలిసమావేశం సాఫీగా సాగిందని, మళ్ళీ పార్టీ వ్యవహారాలను చురుకుగా కొనసాగించాలని పార్టీ నాయకులంతా సూచించినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. కరూర్ దుర్ఘటన పార్టీ వ్యవహారాలను పూర్తిగా స్తంభింపజేసిందని, ఆ శోకం నుండి పూర్తిగా బయటపడి పార్టీ నాయకుడు విజయ్ మళ్ళీ చురుకుగా పార్టీపై దృష్టిసారిస్తున్నారన్నారు. అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుంటారా? అని విలేఖరుల ప్రశ్నించగా, నెల రోజులకు ముందు పార్టీ ఏ స్థితిలో ఉండేదో ఆ స్థితిలోనే పార్టీ వ్యవహారాలు కొనసాగుతాయని ఆ పార్టీతో పొత్తు లేనట్లేనని సూచన ప్రాయంగా నిర్మల్‌కుమార్ తెలియజేశారు.

# మార్కెట్

## త్వరలో భారత్‌కు మైక్రోసాఫ్ట్ సీఈవో..

### ఏఐ కాన్ఫరెన్స్‌లో పాల్గొననున్న సత్య నాదెళ్ల..!



మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల త్వరలో భారత్‌లో ప్రకటించనున్నారు. డిసెంబర్‌లో ఢిల్లీ, ముంబయితో పాటు బెంగళూరు నగరాలను ఆయన ఈ పర్యటనలో సందర్శించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు, మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఉద్యోగులను కలుస్తారని పలు నివేదికలు తెలిపాయి. రాయిటర్స్ నివేదిక ప్రకారం.. సత్య నాదెళ్ల తన పర్యటనలో అనేక కీలకమైన ఏఐ సంబంధిత సమావేశాల్లో ప్రసంగిస్తారని పేర్కొంది. కంపెనీ అధికారికంగా ఆయన పర్యటనను ధ్రువీకరించనప్పటికీ.. ఈ పర్యటన మైక్రోసాఫ్ట్‌కు వ్యూహాత్మకంగా కీలకమైందిగా భావిస్తున్నారు. భారత్–అమెరికా సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. ఇటీవల రెండు దేశాలు విభేదాలను పక్కనపెట్టి సాంకేతిక భాగస్వామ్యంపై దృష్టి సారిస్తున్నాయి. మరో వైపు భారత ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా యాప్‌లు, సేవలను ప్రోత్సహిస్తున్నది. జోహో కార్పొరేషన్ వంటి భారతీయ కంపెనీలు మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలకు ప్రత్యామ్నాయంగా నిలువబోతున్నాయి. ఇదిలా ఉండగా.. సత్య నాదెళ్ల ఈ ఏడాది జనవరిలోనూ భారతలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా దేశంలో ఏఐ రంగంలో మూడు బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టలనున్నట్లు మైక్రోసాఫ్ట్ సీఈవో ప్రకటించారు. ఈ పర్యటన ఆయన దార్శనికతను ముందుకు తీసుకెళ్లే దిశలో మరో ముందడుగుగా భావిస్తున్నారు. భారత్‌లో రంగంలో పోటీ వేగంగా పెరుగుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ డేటా సెంటర్‌ను నిర్మించడానికి రాబోయే ఐదు సంవత్సరాలలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని గూగుల్ ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ మద్దతు ఉన్న ఓపెన్ ఏఐ భారతీయ వినియోగదారులకు చాట్‌జీపీటీ గో ఏడాది ఫ్రీ సబ్‌స్క్రిప్షన్‌ను ప్రకటించింది. నాదెళ్ల పర్యటన భారతదేశంలో ఏఐ, క్లౌడ్ టెక్నాలజీ అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని అందిస్తుందని భావిస్తున్నారు.

# స్వచ్ఛందంగా వెళ్లిపోండి

దిగ్గజ సంస్థల్లో లేఆఫ్‌లు కొనసాగుతోన్న వేళ.. ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ వాలంటరీ ఎగ్జిట్ ప్లాన్‌ను ప్రకటించింది. అమెరి కాలో పనిచేస్తోన్న కొంతమంది ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీలను ఆఫర్ చేసింది. కృత్రిమ మేధ దూసుకొస్తున్న నేపథ్యంలో యూట్యూబ్ భారీ మార్పులకు సిద్ధమవుతోంది. అందులో భాగంగానే సీఈవో నీల్ మోహన్ ఈ ప్రకటన చేశారు. కృత్రిమమేధకు అనుగుణంగా పదేళ్లలో తొలిసారి యూట్యూబ్ తన ప్రొడక్ట్ డివిజన్‌ను పునర్నిర్మిస్తున్నట్లు సిబ్బందికి పంపిన నోట్‌లో నీల్ మోహన్ వెల్లడించారు. అందుకోసం బలవంతపు తొలగింపులు చేయడం లేదని తెలిపారు. అయితే కంటెంట్ క్రియేషన్, యూజర్ ఎక్స్‌పీరియన్స్‌లో ఏఐ పాత్రను దృష్టిలో ఉంచుకొని వాలంటరీ ఎగ్జిట్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. తన సిబ్బందికి రాసిన నోట్‌లో నీల్ మోహన్ యూట్యూబ్ జర్నీని ప్రస్తావించారు. రెండేళ్ల నుంచి అమెరికాలో నంబర్ వన్ స్ట్రీమర్‌గా కొనసాగుతోన్న ఈ ప్లాట్‌ఫామ్.. క్రియేటర్లు, భాగస్వాములకు 100 బిలియన్ డాలర్లకు పైగా చెల్లించిందని చెప్పారు. "మనం భవిష్యత్తు ప్రణాళికలు వేస్తున్నప్పుడు.. ప్లాట్‌ఫామ్‌లో ప్రతి విభాగాన్ని మార్చగల సామర్థ్యం ఏఐకు ఉందని అర్థమైంది. దానిని అందిపుచ్చుకునేలా మార్పులు ఉండాలి" అని వెల్లడించారు. అర్హత కలిగిన అమెరికా ఉద్యోగులకు ఈ వాలంటరీ ఎగ్జిట్ ప్లాన్‌ను ఆఫర్ చేశారు. దానికి అంగీకరించిన వారికి పరిహార ప్యాకేజీ అందనుంది. అయితే ఈ ప్లాన్ గురించి, ఎంతమందికి దీనిని ఆఫర్ చేశారనే విషయాలు మాత్రం వెల్లడి కాలేదు. యూట్యూబ్ తన పునర్నిర్మాణంలో భాగంగా.. ప్రొడక్ట్ డివిజన్‌ను వ్యూయర్ ప్రొడక్ట్స్, క్రియేటర్ అండ్ కమ్యూనిటీ ప్రొడక్ట్స్, సబ్‌స్క్రిప్షన్ ప్రొడక్ట్స్ వంటి మూడు విభాగాలుగా విభజించనుంది. కొత్త మార్పులు నవంబర్ 5 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే అమెజాన్, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలు ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. తమ శ్రామికశక్తి విషయంలో పునరాలోచిస్తున్నాయి. భారీ సంఖ్యలో లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి. ఇక, వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ గూగుల్ ఆధ్వర్యంలో నడుస్తోంది. గూగుల్ కూడా తన ఉత్పత్తులు, సేవల విభాగాల్లో ఏఐ వాడకాన్ని విస్తృతం చేస్తోంది. ఏఐ టూల్స్‌ను సమర్థమంతంగా వినియోగించి, ఉత్పాదకతను పెంచాలని సీఈవో సుందర్ పిచాయ్ తన బృందాలకు సూచించిన సంగతి తెలిసిందే.




# మరో 900 మంది ఉద్యోగాలు ఊస్ట్..!

### లే ఆఫ్స్ ప్రకటించిన పూమా..!

జర్మనీకి చెందిన ప్రముఖ స్పోర్ట్స్ వియర్ బ్రాండ్ పూమా బుధవారం కీలక ప్రకటన చేసింది. వచ్చే ఏడాది చివరి నాటికి 900 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. మార్చిలో ప్రకటించిన ఖర్చులను తగ్గించే కార్యక్రమంలో భాగంగా కంపెనీ ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 500 మంది ఉద్యోగులను తొలగించింది. కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆర్థర్ హెూయెల్డ్ ఆధ్వర్యంలో కంపెనీ పనితీరును మెరుగుపరుకునేందుకు ప్రయత్నిస్తుండగా.. తాజాగా ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు పేర్కొంది. కంపెనీ ఉత్పత్తులకు డిమాండ్ తగ్గిపోవడం, సుంకాల ప్రభావంతో కంపెనీ లాభాలు తగ్గాయి. మూడో త్రైమాసికంలో కరెన్సీ సర్దుబాటు ప్రాతిపదికన అమ్మకాలు 10.4శాతం తగ్గాయని కంపెనీ చెప్పింది. ఇది కంపెనీ అందించిన పోల్‌లో విశ్లేషకులు అంచనా వేసిన 1.98 బిలియన్ల కంటే కొంచెం తక్కువ. ఇదిలా ఉండగా.. పునర్నిర్మాణంలో అమెజాన్ భారత్‌లో 800 మంది నుంచి వెయ్యి మంది ఉద్యోగులను తొలగించాలని




యోచిస్తున్నట్లుగా ది ఎకనామిక్ టైమ్స్ ఓ నివేదిక తెలిపింది. అమెరికాకు చెందిన ఈ–కామర్స్ దిగ్గజం సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవడంతో పాటు ఖర్చులను తగ్గించుకునేందుకు కృత్రిమ మేధస్సుపై దృష్టి సారించింది. ఈ తొలగింపులు అమెజాన్ ఇండియాలోని ఆర్థిక, మానవ వనరులు, టెక్నాలజీ సహా మల్టిపుల్ విభాగాలను ప్రభావితం చేస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు కంపెనీ వర్గాలను ఉటంకిస్తూ ఈటీ కథనం వెలువరించింది. ఉద్యోగాలు కోల్పో ఉద్యోగులు గ్లోబల్ టీమ్ కింద పని చేసేవారని సమాచారం.


## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ కట్టా భాస్కరరావు, తండ్రి పిచ్చయ్య (మరణించినారు) ........రుణగ్రహీత, 2. శ్రీమతి కట్టా సుశీల, భర్త కె. భాస్కర్ రావు .....సహ-రుణగ్రహీత, డోర్ నెం. 6-168, బొమ్మనంపాడు గ్రామం, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా – 523201. డోర్ నెం 6-168, బొమ్మనంపాడు గ్రామం, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా – 523201. చట్టపరమైన వారసులు: 1. కట్టా హర్ష వర్ధన్, తండ్రి కె. భాస్కర్ రావు, 2. కట్టా అక్షు అన్న తండ్రి భాస్కర్ రావు, ఇరువురి మైనర్లు మరియు గార్డియన్ తల్లి కట్టా సుశీల ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అందరి నివాసం: డోర్ నెం: 6-168, బొమ్మనంపాడు గ్రామం, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా – 523201. రుణ మొత్తం: రూ. 7,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000211. | 1/6/2025 | డిమాండ్ నోటీసు తేది 02/09/2025 21-01-2025 నాటికి బకాయి మొత్తం: రూ. 7,15,379/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రార్ బాపట్ల మరియు సబ్ రిజిస్ట్రార్ అద్దంకి పరిధిలో ఆంధ్రప్రదేశ్ 523201, ప్రకాశం జిల్లా, అద్దంకి మం॥, బొమ్మనపాడు గ్రా॥ వద్ద సర్వే నెం. 220లో 230 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి డోర్ నెం. 6-168 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: సిమెంట్ రోడ్డు, తూర్పు: జెర్రిపోతుల పుల్లయ్య, పడమర: కట్టా సుబ్బా రావ్ ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ ఎస్.పి. అయుబ్ బాషా (మరణించినారు) తండ్రి ఎస్.పి. మస్తాన్ సాహెబ్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎస్.పి. గులాబి భర్త ఎస్.పి .అయుబ్ బాషా ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 7-147/ఎ, బజార్ వీధి నగరి, చిత్తూరు జిల్లా-పిన్-517590. చట్టపరమైన వారసులు: 1. శ్రీమతి ఎస్.పి. సాహీన తండ్రి ఎస్.పి. అయుబ్ బాషా, 2. శ్రీమతి ఎస్.పి. రిహానా తండ్రి ఎస్.పి. అయుబ్ బాషా, 3. శ్రీమతి ఎస్.పి. సాధిక తండ్రి ఎస్.పి. అయుబ్ బాషా, 4. శ్రీమతి ఎస్.పి. యాస్మిన్ తండ్రి ఎస్.పి. అయుబ్ బాషా, 5. శ్రీమతి ఎస్.పి. రిజ్వాన తండ్రి ఎస్.పి. అయూబ్ బాషా, 6. శ్రీమతి ఎస్.పి. మొహమ్మద్ వసీమ్ తండ్రి ఎస్.పి. అయూబ్ బాషా, అందరి నివాసం: ఇంటి నెం ..7-147/ఎ, బజార్ స్ట్రీట్ నగరి, చిత్తూరు జిల్లా, పిన్-517590. రుణ మొత్తం: రూ. 16,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000346. | 05/11/2024 | డిమాండ్ నోటీసు తేది 21/08/2025 11-11-2024 నాటికి బకాయి మొత్తం: రూ. 16,99,093/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి సబ్ జిల్లా, నగరి మండలం, నెం. 93, నగరి రెవెన్యూ గ్రామం, సర్వే నెం. 252/2, 3, నగరి గ్రామ రెసిడెన్షియల్ ఏరియా, ప్రకాశం రోడ్డు తూర్పు వైపు, 10వ వార్డు, డోర్ నెం: 10-7-170/ఎ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కళాశాల కాంపౌండ్ గోడ & 4.5 అడుగుల వెడల్పు లేన్, పడమర: పి.పి. నటరాజన్ కు చెందిన స్థలం, ఉత్తరం: శ్రీనివాసులు నాయుడుకి చెందిన ఇల్లు, దక్షిణం: 4 అడుగుల లేన్ మరియు లేదా పి.పి. నటరాజన్ మధ్య ఉన్న స్థలం. కొలతలు: తూర్పు-పడమర: 29 1/2 అడుగులు, పశ్చిమం వైపు ఉత్తరం-దక్షిణం: 17 అడుగులు, తూర్పు వైపు దక్షిణం: 16 అడుగులు, 54.1 చ॥గ॥ల విస్తీర్ణం, పూర్తిగా మరియు దానిపై స్థలం. | | |
| 3 | 1. శ్రీ దేవరపల్లి రవికుమార్ రెడ్డి (మరణించినారు) .....రుణగ్రహీత, 2. శ్రీమతి దేవరపల్లి కనకలక్ష్మి ....సహ-రుణగ్రహీత, నివాసం: శివాలయం వీధి, జలదంకి, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524223. చట్టపరమైన వారసులు: 1. శ్రీమతి దేవరపల్లి రోహిత్ రెడ్డి తండ్రి డి.రవికుమార్ రెడ్డి, 2. శ్రీమతి దేవరపల్లి తేజస్వి తండ్రి డి. రవికుమార్ రెడ్డి, నివాసం: శివాలయం వీధి, జలదంకి, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524223. రుణ మొత్తం: రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP-NLR-VERN-A000000275. | 05/12/2024 | డిమాండ్ నోటీసు తేది 21/08/2025 23-12-2024 నాటికి బకాయి మొత్తం: రూ. 6,65,795/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రార్ కార్యాలయం, జలదంకి మండలం, జలదంకి గ్రామ పంచాయతీ ప్రాంతం, జలదంకి గ్రామం, చిత్తడి నేల సర్వే నెం. 797లో ఎ. 0.35 సెంట్ల భూమిని గృహ స్థలాలుగా విభజించారు, దీనిలో 38 1/2 అంకణాలు లేదా 308 చ॥గ॥ల ఖాళీ స్థలం ఉంది, దీనిని రెండు బిటములుగా విభజించారు, అంటే 24 అంకణాలు లేదా 192 చ॥గ॥ల ఖాళీ స్థలం 1వ బిటం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నలబోతు వెంకటేశ్వర్లు ఇల్లు, స్థలం, దక్షిణం: పాతల వీరయ్య స్థలం, ఇల్లు, పడమర: కార్యనిర్వాహకుడికి చెందిన స్థలం, ఉత్తరం: 10 అడుగుల వెడల్పు గల మార్గం. స్థలం ఈ సరిహద్దులలో పైన పేర్కొన్న ఖాళీ స్థలం: 2వ బిటం 14 1/2 అంకణాలు లేదా 116 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాజా వీధి, దక్షిణం: పాతాల వీరయ్య ఇల్లు, స్థలం, పడమర: పోసా శేషయ్య ఇల్లు, స్థలం, ఉత్తరం: 10 అడుగుల వెడల్పు గల స్థలం మార్గం. ఈ సరిహద్దులలో పైన పేర్కొన్న ఖాళీ స్థలం, మొత్తం 38 1/2 అంకణాలు లేదా 308 చ॥గ॥ల ఖాళీ స్థలం, ఉత్తరం వైపు 10 అడుగుల వెడల్పు గల మార్గం, దానిలోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 4 | 1. శ్రీ బానావత్ గోపి కృష్ణ నాయక్ తండ్రి బి. చంద్ర నాయక్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి రమావత్ కళ్యాణి బాయి భర్త బి. గోపి కృష్ణ నాయక్ ....సహ-రుణగ్రహీత, డి.నెం. 4-184, నాగరాజు పల్లి, మార్టూర్, బాపట్ల – 523301. రుణ మొత్తం: రూ. 16,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000305. | 06-02-2025 | డిమాండ్ నోటీసు తేది 21/08/2025 21-02-2025 నాటికి బకాయి మొత్తం: రూ. 16,47,576/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నాగరాజుపల్లి గ్రామ పంచాయతీ, నాగరాజుపల్లి గ్రామం, సర్వే నెం. 246, ఆర్‌సిసి లింటెల్ లెవెల్ హౌస్ యొక్క డోర్ నెం: 4-184 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జసవత్ పరిస్య నాయక్ స్థలం – ఈ వైపు కొలత 90'-00", దక్షిణం: రామావత్ మమతా బాయి ఇల్లు – ఈ వైపు కొలత 24'-02", పడమర: రామావత్ సత్య నాయక్ స్థలం – ఈ వైపు కొలత 90'-00", ఉత్తరం: బజార్ – ఈ వైపు కొలత 24'-02". ఈ సరిహద్దులలో 242 చ॥గ॥లు లేదా 202.312 చ॥అ॥ల స్థలం, దానిలో ఆర్‌సిసి లింటెల్ లెవెల్ హౌస్ 1080 చ॥అ॥ల విస్తీర్ణంలో ఉంది. అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో పాటు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 31.10.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

### అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు & చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ రమేష్ తడికమల్ల .....రుణగ్రహీత, 2. శ్రీమతి స్వాతి తడికమల్ల, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం: 1-363, జొన్నలగడ్డ, జొన్నలగడ్డ గ్రామం, నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా, అర్బన్, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్, ఇండియా – 521185. రుణ నెం. AP/VWD/VJDA/A0000000832. | 20-11-2024 రూ. 7,71,137/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల నూట ముప్పై ఏడు మాత్రమే) | 29-10-2025 రూ. 9,17,482/- | 25-10-2025 |
| | ఆస్తి వివరణ: ఎన్.టి.ఆర్. జిల్లా, నందిగామ ఉప జిల్లా, నందిగామ మం॥, జొన్నలగడ్డ గ్రామ పంచాయతీ పరిధి, జొన్నలగడ్డ గ్రా॥, ఆర్.ఎస్. నెం. 60/1 లో 242 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి దాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బజారు, దక్షిణం: బజారు, పడమర: కేసపోగు భూషి ఆస్తి, ఉత్తరం: గడ్డం రామబాథం ఆస్తి. | | | |
| 2 | 1. శ్రీ దుర్గ శ్రీధర్ ఏద్పుగంటి .....రుణగ్రహీత, 2. శ్రీమతి ఏద్పుగంటి మణికుమారి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం: 99-1-91, వల్లభనేని, వల్లభనేని, జంగంగూడెం, నూజివీడు మం॥, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ – 521201. రుణ నెం. AP/VWD/GDVD/A000000008. | 26.09.2024 రూ. 6,46,923/- (రూపాయలు ఆరు లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై మూడు మాత్రమే) | 26.09.2024 రూ. 6,46,923/- | 30.10.2025 |
| | ఆస్తి వివరణ: ఎన్.టి.ఆర్. ఎలూరు జిల్లా, ఎస్ఆర్ఓ నూజివీడు, నూజివీడు మం॥, జంగంగూడెం గ్రా॥, జంగంగూడెం గ్రామ పంచాయతీ, ఆర్ఎస్ నెం. 141/3 వద్ద 314 చ॥గ॥లు లేదా 284.6 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ భవనముతో కూడిన భూమి మరియు ఆర్‌సిసి భవనము, అన్ని సౌలభ్య హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వల్లభనేని సాయి బాబు స్థలం 76 లింకులు, దక్షిణం: కొడాలి కనక రత్నం కు చెందిన స్థలం 91 లింకులు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. | | | |

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం: విజయవాడ, తేది: 31-10-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


### ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించినా..

# నష్టాల్లో ముగిసిన సూచీలు



మార్కెట్ అంచనాలకు అనుగుణంగానే అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లలో పావు శాతం కోత విధించింది. అదే సమయంలో భవిష్యత్ వడ్డీరేట్ల కోతపై కీలక సంకేతాలు ఇచ్చింది. ఈ ఏడాదిలో మరోసారి రేట్ల కోత ఉండబోదని ఫెడ్ చీఫ్ జెరోమ్ పోవెల్ హింట్ ఇచ్చారు. దీంతో మదుపర్ల సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో ప్రపంచ మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొ న్నాయి. అదే సమయంలో అమెరికా– చైనా మధ్య వాణిజ్య ఒప్పం దం కుదురుతుందన్న వార్తల వేళ మదుపర్లు అప్రమత్తత పాటిం చారు. ముఖ్యంగా మెటల్, ఐటీ, ఎఫ్ఎంసీసీ, ఫార్మా స్టాక్స్‌లో అమ్మ కాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 84,750.90 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,997.13) నష్టాల్లో ప్రారంభ మైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. చివరికి 592.67 పాయింట్ల నష్టంతో 84,404.46 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 176.05 పాయింట్లు నష్టపోయి 25,877.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.70గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎల్‌అండ్‌టీ, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, అదానీ పోర్ట్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.53 ఆలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3986 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### 600 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. అమ్మకాలతో ఒత్తిడితో మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌లో పోలిస్తే స్వల్ప నష్టాలతో మొదలైన మార్కెట్లు ఏ దశలోనూ కోలుకో లేదు. గురు వారం ఉదయం సెన్సెక్స్ 84,750.90 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 84,906.95 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 84,312.65 పాయింట్లకు పడిపో యింది. చివరకు 592.67 పాయింట్లు తగ్గి.. 84,404.46 వద్ద ముగిసింది. నిఫ్టీ176.05 పాయింట్లు తగ్గి.. 25,877.85 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,808 షేర్లు రాణించగా.. 2,167 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ ఒక్కొక్కటి 0.1 శాతం పడిపోయాయి. హెల్త్‌కేర్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మా స్టాక్స్ భారీగా నష్టపో యాయి. నిఫ్టీ హెల్త్‌కేర్ ఇండెక్స్ 0.81 శాతం పడిపోయింది. ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు ఒక్కొక్కటి 0.7 శాతం తగ్గాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఆటోరంగాల షేర్లు స్వల్ప నష్టా లను చవిచూశాయి. రియాల్టీ మాత్రమే స్వల్పంగా లాభపడింది. 0.13శాతం పెరిగింది.



కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్, గ్యాస్ సూచీలు స్వల్పంగా దిగజారాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో కోల్ ఇండియా, లార్సెన్, భారత్ ఎలక్ట్రికల్స్, హిందాల్కో, నెస్లే, మారుతి సుజుకీ, టీఎంపీవీ, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, జేఎస్ డబ్ల్యూ సిమెంట్ లాభపడ్డాయి. డాక్టర్ రెడ్డీస్, సిప్లా, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, భారతి ఎయిర్‌టెల్, ఇంటర్‌గ్లోబ్, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఆటో, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్ నష్టపోయాయి.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఏసీపీ చక్రపాణి



కాప్రా, అక్టోబర్30 (నినాదం) :పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని నాచారం పోలీసుల సారధ్యంలో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రసాద్ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఏసిపి చక్రపాణి, నాచారం ఇన్స్పెక్టర్ ధనంజయ్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో 20 మంది ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.

# గ్రామానికి నాభి శిల ప్రధానమైనది

## ఎమ్మెల్యే కాలె యాదయ్య



**వికారాబాద్, అక్టోబర్ 30(నినాదం):** గ్రామీణ ప్రాంతంలో గ్రామ నడి బొడ్డున ప్రతిష్టించే నాభి శిల బొడ్రాయి పవిత్రమైనదని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద్దలో నాభి శిల బొడ్రాయి, శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిస్టాపన మహొత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్రాయికి గ్రామంలో సముచిత స్థానం ఉన్నదని అన్నారు. ప్రతి శుభాకార్యంను అక్కడి నుండే ప్రారంభించే ఆచారం ఉందన్నారు. ఈ శుభ కార్యంలో పాల్గొనడం ఎంతో సంతోషం గా ఉందని చెప్పారు.గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. గ్రామాల్లో ఎంత భక్తి భావం అలవడితే అంత శాంతి భద్రతలు పెంపొందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉమ్మెంతల పీఠాది పతి వెంకటదాసు,పీ ఏ సీ ఎస్ చైర్మన్ పోలీసు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డినాయకులు రమేష్, రాంరెడ్డి బందయ్యగౌడ్, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం అక్టోబర్ 30 ( నినాదం) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్పేట్ పాత గ్రామపంచాయతీ సర్కిల్ లో కొత్తగా ఏర్పాటైన పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు బ్యాంకింగ్ సేవలు సులభంగా అందుబాటులోకి రావడం ఆనందదాయకమని తెలిపారు. బ్యాంక్ విస్తరణతో ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు సుర్జగంటి అర్జున్, పెద్దబావి ఆనందరెడ్డి, ఏనుగు రామిరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పుట్టగళ్ళ సంతోష్, పెద్దబావి మహేందర్ రెడ్డి, కర్రె బల్వంత్, అర్కల కామేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో హస్తవ్యస్తమైన పారిశుధ్యం

## ప్రమాదంలో కార్పొరేషన్ ప్రజల ఆరోగ్యం





**జవహర్ నగర్, అక్టోబర్ 30 (నినాదం) :** జవహర్ నగర్ అధికారుల నిర్లక్ష్యంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి మినీ డంపింగ్ యార్డ్ లుగా తయారవుతున్న పలు కాలనీలు. జవహర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాల పేట, శాంతినగర్, వైఎస్సార్ నగర్, కేసీఆర్ నగర్, న్యూ దేవేందర్ నగర్ పరిసర ప్రాంతాలలో చెత్తతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు పెద్దయెత్తున పేరుకుపోవడంతో పదుల సంఖ్యలో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధంతో నిండిపోయి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి ప్రాణాంతక జ్వరాలు, విపరీతమైన తల నొప్పి, థైరాయిడ్, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతోపాటు అంతుచిక్కని చర్మ రోగాలతో చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఒకవైపు దుర్గంధంతో కూడిన డంపింగ్ యార్డ్ దాని నుండి వెలువడే విష వాయువులను పీల్చుకోలేక నిత్యం నరకం అనుభవిస్తున్న ప్రజలకు ఇంటి పక్కన వెలుస్తున్న మినీ డంపింగ్ యార్డ్ లు ప్రాణాంతకంగా మారాయి. ప్రతిరోజు ఇంటింటి చెత్తను సేకరించి పరిసరాలను, కాలనీలను పరిశుభ్రంగా ఉంచాల్సిన మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారి అమాయక ప్రజల ప్రాణాలను తోడేస్తోంది. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద ప్రజలు కూలి నాలి చేసుకుని సంపాదించిన తమ సంపాదనలో సగానికి పైగా రోగాలకే ఖర్చు చేస్తూ దిగాలు పడుతున్నారు.వెంటనే ఈ ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ పరిశీలించి ఈ సమస్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకొని ఈ ప్రాంతాన్ని నివాసయోగ్యంగా మార్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అకాల వర్షంతో అపార నష్టం



**సిద్దిపేట (దుబ్బాక) నినాదం:** అకాల వర్షం తో రైతులకు అపార నష్టం వాటిల్లిందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుపాన్ మూలంగా మండలంలోని వెంకట్రావు పేట లో నష్టపోయిన పంట చేలను, మొలకెత్తిన వరి, మొక్కజొన్న ధాన్యం ను ఆయన పరిశీలించారు. అరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతులకు పంట చేతికి వొచ్చిన సమయంలో వర్షాల మూలంగా తీరని నష్టం వాటిల్లిం దని ఆందోళన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా వర్షాల మూలంగా చేతికి వొచ్చిన పత్తి చెజారి పోతుందని, వరి, మొక్కజొన్న ధాన్యం తడిచి మొలుకెత్తుతున్నాయన్నారు. ఆలస్యంగా మొక్కజొన్న కేంద్రాలు ప్రారంభించడంతో రైతులకు నష్టం జరిగిందన్నారు. తడిసిన ధాన్యం ను, పత్తి ని కొనుగోలు చేసి ఆదుకోవాలని ప్రభుత్వం ను ఆయన డిమాండ్ చేశారు.

# ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు**
**తలెత్తకుండ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**
**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్30, (నినాదం):** ప్యారడైజ్ నుంచి బోయిన్ పల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను ప్రారంభించారు. పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు ట్రాఫిక్ ఆంక్షలను విధించి వాహనాలను దారి మళ్ళిస్తున్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయ కులతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పర్యటిం చారు. ట్రాఫిక్ అడిషనల్ డిసిపి వేణుగోపాల్ రెడ్డి, హెచ్ఎండిఏ డిప్యూటీ ఇంజనీర్ విద్యాసాగర్ ఇతర అధికారులతో మాట్లాడి వాహనదారులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని చేపట్టిందని దీనివలన ట్రాఫిక్ ఇబ్బందులకు ప్రజలు గురి కావద్దని కావున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా బాలంరాయి చౌరస్తా, అన్న నగర్ చౌరస్తా లలో తీవ్ర ట్రాఫిక్ జామ్ అవుతుందని, దీని వల్ల స్థానిక బస్తీల వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే వాహనదారులతో కూడా స్వయంగా మాట్లాడి వారి సూచనలను పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

# నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం



**మహేశ్వరం, అక్టోబర్ 30 (నినాదం):** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్న వి.నవీన్ యాదవ్‌లి కు మద్దతుగా కల్వకుర్తి శాసనసభ్యులు కాసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం జరుగుతున్నది అందులో భాగంగా నేడు వెంకటగిరి కాలనీలో (229) బూతులో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మరియు చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విరివిగా ప్రచారం చేయడం జరిగింది స్థానిక ప్రజల నుండి అనూహ్య స్పందనతో పాటు నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తాడని స్థానికులు చెప్తున్నారు

# మహిళలపై వేధింపుల నివారణ చర్యలపై అవగాహన సదస్సు

## బాలానగర్ షీ టీం సభ్యులు లాల్ బహదూర్ ఏఎస్ఐ



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 (నినాదం):**మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యలు, జాగ్రత్త పై షీ టీం, బాలానగర్ ఆధ్వర్యంలో చింతల్ లోని భాగ్యరథి డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహిళలపై వేధింపులు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, భద్రతపై విద్యార్థులకు విలువైన సూచనలు బాలానగర్ షీ టీం ఏఎస్ఐ లాల్ బహదూర్ షీ టీం సభ్యులు ఏఎస్ఐ లాల్ బహదూర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వైలెన్స్, సైబర్ క్రైమ్‌పై యువత జాగ్రత్తగా ఉండాలి. మొబైల్ ఫోన్‌లో అవసరంలేని యాప్స్‌కి అనుమతులు ఇవ్వకూడదు.ఫోన్‌లో అన్ని సేఫ్టీ సెట్టింగ్స్ ఆన్ చేయాలి, టి- సేఫ్ యాప్ ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి.ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు ఫోన్ చేసి, 8 నెంబర్ ను నొక్కితే మొబైల్ ట్రాకింగ్ ప్రారంభమవుతుంది. ప్రతి 2 నిమిషాలకు ఒకసారి భద్రతా అలర్ట్‌లు వస్తాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, భద్రతపై మాట్లాడుతూ బైక్ ద్విచక్ర వాహనాలు నడిపేవారు, వెనుక కూర్చునే వారు ఇద్దరూ సరైన హెల్మెట్, నీ ప్యాడ్స్, గ్లౌజులు ధరించాలి.మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలి, మంచి ప్రవర్తన నైతికతను పాటించాలని సూచించారు. మహిళలపై వేధింపులపై సవరణ చేసిన నూతన చట్టాల ప్రకారం వేధింపులకు పాల్పడిన వారికి శిక్ష 14 సంవత్సరాల నుంచి జీవిత ఖైదు లేదా మరణదండన విధించబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జయశంకర్ గౌడ్, షీ టీమ్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ జి శివయ్య, రాజేష్, కానిస్టేబుల్ సునీల్ కుమార్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ సైనితి షా తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి తాళిబొట్టు అందజేసిన



**కీసర, అక్టోబర్ 30, (నినాదం) :** దమ్మైగూడ మున్సిపల్ ఆర్ జి కే కాలనీ వాస్తవ్యులు పుష్ప కుమార్తె శ్యామల వివాహానికి తాళిబొట్టు మెట్టలు అందజేసిన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడ్చల్ బి బ్లాక్ మహిళా ప్రెసి డెంట్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, ఆర్‌జికే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమా ర్, ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ ప్రెసి డెంట్ ముప్పరామారావు, ఆర్ జి కే కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్ జి కె ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈగ రాజు ముదిరాజు, నూతన దంపతులను ఆశీర్వదించారు.

# క్రమశిక్షణ, నీతిగా ఉండడమే మనం అమర వీరులకిచ్చే గౌరవం

## జవహర్ నగర్ ట్రాఫిక్ సీఐ శివశంకర్





**జవహర్ నగర్, అక్టోబర్ 30 (నినాదం):** క్రమశిక్షణ, సత్ప్రమానత, నిజాయితీగా ఉండడమే నేటి యువకులకు ప్రధాన ఆయుధాలని ఇవే యువకుల నడవడికి గొప్ప మార్గాలన్నారు. ఈ మార్గాలే సమాజంలో ప్రజలకు సేవ చేస్తూ తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరులకు ఇచ్చే గౌరవ మార్గాలని జవహర్ నగర్ ట్రాఫిక్ సిఐ శివశంకర్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం రాంపల్లిలోని పాంచ జన్య జూనియర్ కళాశాలలో 200 మంది విద్యార్థులతో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ శివ శంకర్ మాట్లాడుతూ, సాధారణంగా ప్రజలు వృద్ధాప్యంలో వ్యాధుల కారణంతోనో రోడ్డు ప్రమాదాల కారణంతోనో ఇతర కారణాలతోనైనో మరణించడం జరుగుతుందని కానీ దేశం కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించే వారు ఎవరైనా ఉన్నారంటే వారు కేవలం పోలీసులు మాత్రమేనన్నారు. పోలీసులకు వానా లేదు ఎండా లేదు రాత్రి లేదు పగలు లేదు ఎవరికైనా ఆపద వచ్చిందంటే సహాయం చేయడంలో ముందు వరసలో ఉండేవారు కేవలం పోలీసు లేనని తెలిపారు. అనంతరం రాంపల్లి చౌరస్తాలో విద్యార్థులతో ఫుట్ ర్యాలీ మానవహారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ జోజి, ఇంద్రారెడ్డి, ఏఎస్ఐ అంజయ్య, విద్యార్థులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓయో రూమ్స్‌ఆకస్మిక తనిఖీ



**అల్వాల్, అక్టోబర్ 30 (నినాదం) :** అల్వాల్ లోని పలు ప్రాంతాల్లో ఓయో రూమ్స్ తనకీ చేస్తున్న అల్వాల్ పోలీసులు .ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సడన్ డ్రైవ్ చేపట్టిన పోలీసులు.అనునిత్యం ఆధార్ కార్డు పై దృష్టి సారించాలని ఓయో యజమానులకు సూచించిన పోలీసులుమైనర్లకు ఆధార్ కార్డు లేని వారికి ఓయో రూమ్స్ లో అనుమతించొద్దని తెలిపిన పోలీసులుతనిఖీల్లో భాగంగా అల్వాల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రశాంత్ కుమార్, ఎస్ఐ దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు

# తృటిలో తప్పిన పెను ప్రమాదం



**అల్వాల్, అక్టోబర్ 30 (నినాదం) :** గౌతమ్ నగర్ మల్లికార్జున నగర్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న గుట్టపై నుంచి ప్రమాదవశాత్తు పెద్ద బండరాయి రోడ్డుమీద పడింది దీంతో రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన ఇంటింటికి చెత్తను సేకరించే జిహెచ్ఎంసి ఆటో రిక్షా ధ్వంసం అయింది సమాచారం తెలుసుకున్న గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు .అధికారులను అప్రమత్తం చేసి సంఘటన స్థలానికి రప్పించారు ధ్వంసమైన ఆటో బాధితులకు త్వరగా నూతన ఆటో ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు రోడ్డుపై బండరాయి ఉండటం వల్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని త్వరగా రోడ్డు క్లియర్ చేయాలని జిహెచ్ఎంసి మరియు రెవెన్యూ ఎమ్మార్వో తో పాటు హైడ్రాధికారులకు సూచించారు బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో పాటు నాయకులు రాము యాదవ్, బైరు అనిల్, సిద్దిరాములు, కావలి శ్రీనివాస్, జిహెచ్ఎంసి అధికారులు ఈఎంహెచ్ఓ మంజుల, ఏఈ దివ్య జ్యోతి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణ

**అక్రమ నిర్మాణాలపై బాచుపల్లి నూతన తహసీల్దార్ ఉక్కు పాదం**
**పలు సర్వే నెంబర్లలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన తహసీల్దార్ వాణి రెడ్డి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి, నిజాంపేట ప్రాంతాలలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన అక్రమార్కులపై బాచుపల్లి నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు తీసుకున్న వానిరెడ్డి ఉక్కు పాదం మోపారు. బాధ్యతలు తీసుకున్న తొలి రోజునే బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ 290, 292 సర్వే నంబర్, సర్వే నెంబర్ 191 నిజాంపేట్ ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు నిర్మించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కూల్చివేతలు చేపట్టారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న ఎమ్మార్వో కు, రెవెన్యూ సిబ్బందికి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్నందుకు ఆకుల సతీష్ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఇదే విధంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోనీ ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పార్కు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రజాషెల్టర్ అపార్ట్మెంట్స్ పరిధిలో గల పలు సమస్యలను, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పిఎసి చైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ పరిధి లో తలెత్తినటువంటి డ్రైనేజీ మంచినీటి కొరత, సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. పార్కు అభివృధి పనులను త్వరలోనే చేపడతామని, డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని అన్నారు. మియాపూర్ డివిజన్లో ప్రతి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, ముఖ్యంగా మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండడం జరుగుతుందని తెలిపారు. డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ ఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్లు నవీన్, అన్వర్, స్థానిక నాయకులు, ప్రతాప్ రెడ్డి నరేందర్ రెడ్డి, శివయ్య, కాసర్ల శ్రీనివాస్, గోపాల కృష్ణ, శివారెడ్డి, శంకర్, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు
# అల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక



**కరీంనగర్, అక్టోబర్31 (నినాదం):**క్రికెట్ విశ్వక్రీడని, ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రత్యేకత కలిగిన క్రీడగా గుర్తింపు పొందినదని అల్ఫోర్స్‌విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఎస్జీఫ్ జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా నిర్వహించినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి వార్షిక ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వివిధ కార్యక్రమాలలో అద్భుతం ప్రదర్శన కనబరిచిన వారిని వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ప్రోత్సహించడమే కాకుండా అందులో విజయం సాధించడమే లక్ష్యంగా శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ అకాడమీలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి ఎస్జీఫ్ జిల్లా స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలలో అండర్ 17 విభాగంలో పాఠశాలకు చెందినటువంటి ఏ.అశ్వత్రావు, కె ఋషి రెడ్డి మరియు కే.ఆశ్రిత్ పటేల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించబోయే జోనల్ సాయి పోటీలకు ప్రాతినిధ్యం ఇవ్వబోతున్నారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలు అందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి జోనల్ స్థాయి పోటీలలోను విశిష్ట ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి**
**పంట కొనుగోళ్ల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట,అక్టోబర్ 30 (నినాదం):**అకాల వర్షానికి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, తడిసిన ధాన్యం ఏ కండిషన్లో ఉన్న కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. హుజురాబాద్ మండలం జూపాకలో అకాల వర్షానికి దెబ్బతిన్న రోడ్లను, పంట పొలాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతిందని, అనేక ప్రాంతాల్లో పంట పొలాలు నీటిలో మునిగిపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిలిందన్నారు. అనేక ప్రాంతాల్లో వడ్ల కుప్పలు వర్షాలకు కొట్టుకపోయాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల కు పంటను తీసుకువచ్చిన అటువైపుగా అధికారులు రాలేని పరిస్థితులు , పంట కొనుగోలు చేయలేని దుస్థితి ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలుపై చేస్తున్న అలసత్వం నిర్లక్ష్యంకారణంగా నేడు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి తలెత్తిందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగం పట్ల వ్యవహరించినతీరుమాదిరిగానే కాంగ్రెస్‌ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. జిల్లావ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి తక్షణం చర్యలు చేపట్టాలని, అలాగే తాలూ, తరుగు తేమ పేరిట రైతాంగాన్ని వేధించకుండా, ఇబ్బంది పెట్టకుండా పంట ఏ స్థితిలో ఉన్న కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసి, వడ్లను కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో రైతులపక్షానబిజెపి ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తుందనిఆయన హెచ్చరించారు. కార్యక్రమంలోమండల అధ్యక్షులు రాముల కొముు రయ్య, ప్రధాన కార్యదర్శి మోడెపు వినయ్, ఉపాధ్యక్షులు ముప్పు మహేష్, కార్యదర్శి చిదురా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి విజేందర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు నరేడ్ల చైతన్య రెడ్డి, జూపాక బూత్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, పంజాల గణేష్, మండల నాయకులు పంజాల రాజయ్య, పంజాల రాజేష్, సల్పల ప్రశాంత్, బంటు నవీన్, రావుల పున్నం చందర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి..

**యువత రక్తదానం చేయడం అభినందనీయం: ఏసిపి వాసంశెట్టి మాధవి**



**జమ్మికుంట, అక్టోబర్ 30 (నినాదం):**పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా హుజురా బాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యం లో హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జమ్మి కుంటకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు రక్తదా నం చేశారు. ఎసిపి మాధవి జమ్మి కుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ పిలుపుమేరకు పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల ప్రవీణ్ తెలిపారు. ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం దేశ భద్రత కోసం ఎంతోమంది సైనికులు ఎండకు ఎండకు మనకు తడుస్తూ మంచును సైతం లెక్కచేయకుండా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశం కోసం అమరులైన పోలీస్ అమరవీరులకు మేము ఘన నివాళులు అర్పిస్తున్నామని ఆయన తెలిపారు. వారిని స్మరించుకుంటూ అమరవీల దినో త్సవం పురస్కరించుకొని తమ మిత్రబృందంతో కలిసి రక్తదాన శిబిరంలో భాగస్వామ్యం అవడం మాఅదృష్టంగా భావిస్తున్నామని ప్రవీణ్ పేర్కొన్నారు.అనంతరం ఎసిపి మాధవి మాట్లాడుతూ, అమరవీ రుల దినోత్స వం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జమ్మికుంట ప్రాంతానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని వీరు పలువురికి ఆదర్శంగా నిలిచారని ఆమె పాతకాల ప్రవీణ్ బృందాన్ని అభినందించారు. భవిష్యత్తులో మీరు ఇలాంటి సేవలు మరిన్ని చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో జమ్మికుంట ఏఎంసీ డైరెక్టర్ మానుపాటి సూర్య యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ జమ్మికుంట 15వ వార్డు అధ్యక్షులు మహిసా సురేష్ 20వ వార్డు అధ్యక్షులు దొడ్డే నవీన్ రాజకుమార్ షరీఫ్ ప్రశాంత్ శివకుమార్ శివ రాజు కిరణ్ సంతోష్ ఉమేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలో బాంబే హై కోర్టు
# న్యాయమూర్తి ప్రత్యేక పూజలు



**వేములవాడ, అక్టోబర్ 30 (నినాదం):** వేములవాడ శ్రీ రాజరా జేశ్వరస్వామి వారి అనుబంధ ఆలయం శ్రీభీమే శ్వరాలయంలో బాంబే హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ నందేశ్ ఎస్‌దేశ్ పాండే కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన వారికి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
## -మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్





**వేములవాడ,అక్టోబర్ 30(నినాదం) :** తుఫాను ప్రభావంతో కురిసిన అకాల వర్షాలకు పంటలతో పాటు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా దెబ్బ తిన్నదని, ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. కొనుగోలు సిబ్బంది తేమ శాతం చూడకుండా తడిచిన ధాన్యం కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వేములవాడ నుండి బోయినిపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో స్థంభంపల్లి వద్ద ఉన్న గంజి వాగుపై వేసిన తాత్కాలిక రోడ్డుకు బుంగ పడడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం మధ్యలో ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని గ్రామా మాజీ సర్పంచ్ అక్కేనపల్లి జ్యోతి కరుణాకర్ డిమాండ్ చేశారు.

# రైస్‌మిల్లుల్లో ధాన్యం వెంటనే అన్ లోడ్ చేయాలి





**కొండాపూర్‌లో లెవెల్ కల్వర్టుకు మరమ్మతు చేపట్టాలి**
**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**మల్కపేట కొనుగోలు కేంద్రం తనిఖీ**
**వెంకట్రావుపేట చెరువు పరిశీలన**

**వేములవాడ, అక్టోబర్ 30(నినాదం) :** కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లుల్లో అన్ లోడ్ చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వడ్ల కుప్పలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు అందుబాటులో ఉండాలని, అన్ని వసతులు కల్పించాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్ తో స్వయంగా ఫోన్లో మాట్లాడి కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఆపకుండా వెంటనే అన్ లోడ్ చేయాలని సూచించారు. కొండాపూర్ గ్రామ శివారులో గల లో లెవెల్ కల్వర్టుకు మరమ్మత్తు చేసి రాకపోకలు పునరుద్ధరించాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. వర్షానికి పేంటి వాగు ప్రవహించి కొండాపూర్ లో లెవెల్ కల్వర్టు దెబ్బతినగా గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కల్వర్టుకు పక్కాగా మరమ్మత్తులు పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వెంకట్రావుపేటలోని ఘట్ చెరువు లీకేజీ కాగా అధికారులతో కలిసి కాలినడకన వెళ్లి పరిశీలించారు. చెరువు సామర్థ్యం, పరివాహక ప్రాంతం ఇతర వివరాలు నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రవహిస్తున్న వరద కాలువను దాటి చెరువు కట్ట మీదికి వెళ్లి పరిశీలించారు. కట్టకు ప్రమాదం లేకుండా స్లూయిజ్ గేట్లు, మత్తడి ద్వారా వరద ప్రవాహాన్ని కింద ఉన్న కేశవరావు చెరువుకు పంపిస్తున్నట్లు అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. నీటి సామర్థ్యం తగ్గిన తర్వాత పూర్తి స్థాయిలో లీకేజీ కి మరమ్మత్తులు చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, జిల్లా పౌరసరఫరాల అధికారి చంద్ర ప్రకాష్, ఆర్ అండ్ బి డీఈ శాంతయ్య, నీటి పారుదల శాఖ డీఈ క్రాంతి కుమార్, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పారమిత విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర పర్యటన




**కరీంనగర్, అక్టోబర్ 30(నినాదం):** పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థుల భువనగిరి వన్ డే కిసాన్ వ్యవసాయ క్షేత్ర పర్యటన అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు సుమారు 200 మంది, ఉపాధ్యాయులుఇతర సిబ్బంది పర్యవేక్షణలో భువనగిరి సమీపంలోని వన్‌డే కిసాన్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా ఈ పర్యటనలో విద్యార్థులు పంటల సాగు విధానాలు, సేంద్రీయ ఎరువుల తయారీ, పశు సంరక్షణ, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు వంటి అంశా లను ప్రత్యక్షంగా వీక్షించారు. రైతులు డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, మోట ఎలా కొట్టేవారు. యంత్ర సహాయంతో వ్యవసాయం చేస్తున్న విధానాలు వారికి ఆసక్తికరంగా అనిపించాయి.అలాగే విద్యార్థులు పూర్వకాలంలో రైతులు వ్యవసాయం చేసిన పద్ధతులను, వారు ఉపయోగించిన పరికరాలను కూడా చూశారు. అప్పట్లో కుందెన ధాన్యం వడకట్టే పరికరం. రుబ్బురోలు ధాన్యం లేదా పప్పులు రుబ్బడానికి వాడే రాయి పరికరం, కుమ్మరి చక్రంతో కుండలు ఎలా తయారు చేస్తారో నేర్చుకున్నారు.ఎద్దుల దున్నె, కోడవలి, గొడ్డలి వంటి సాధనాలతో రైతులు కష్టపడి వ్యవసాయం చేసేవారని తెలుసుకున్నారు.పూర్వీకులు ప్రకృతిని సంరక్షిస్తూ, వర్షాధార వ్యవసాయం చేసేవారు. తమ శ్రమతోనే కుటుంబానికి, సమాజానికి ఆహార భద్రత కల్పించేవారని విద్యార్థులు గ్రహించారు.ఈ పర్యటన ద్వారా విద్యార్థులు పంటల పెరుగుదలలో నేల గుణాత్మకత, నీటి వినియోగం, రైతుల కృషి, సేంద్రీయ సాగు ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. వారిలో వ్యవసాయ పట్ల గౌరవభావం, స్వావలంబన, ప్రకృతి ప్రేమ పెరిగినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వి.యూ. ఎం. ప్రసాద్ , ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి కన్నెర్ర.. రైతన్న కంట కన్నీరు...

**దెబ్బతిన్న పంటలు..తడిచిన ధాన్యం..**





**వేములవాడ, అక్టోబర్ 30(నినాదం) :** ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతన్న కంట కన్నీరు మిగిలింది. ముంతా తుఫాన్ బీభత్సం కారణంగా వేములవాడ నియోజకవర్గంలోని మండలాల్లో, పలు గ్రామాల్లో పంటలు నీట మునగడంతో పాటు వరిధాన్యం తడిచిపోవడంతో రైతులు తీరని ఆవేదనలో మునిగిపోయారు. తుఫాను కారణంగా అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ భారీ వర్షంతో అటు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యంతో పాటు పలు చోట్ల చెరువులు, ప్రాజెక్టులు నిండి పొంగి ప్రవహించడంతో కోతకు వచ్చిన పంట పొలాల్లో నీరు చేరడంతో పొలాలు నీట మునిగాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికందే సమయానికి ప్రకృతి ప్రకోపానికి నేలపాలు కావడంతో రైతన్నలు దిక్కు తోచని స్థితిలో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కొంతమంది కౌలు రైతులు భూమిని కౌలుకు తీసుకొని సాగు చేయగా పంట చేతికి వచ్చే సమయానికి భారీ వర్షాలకు తడిసిపోయి దెబ్బతినడంతో దిక్కుతోచని స్థితిలో విలపిస్తున్నారు. పలువురు బిఆర్ఎస్, బిజెపి నేతలు దెబ్బ తిన్న పంటలను, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఇలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయడంతో పాటు నష్టపోయిన రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.

# పోలీస్ అమరవీరులు భావితరాలకు స్ఫూర్తిదాయకం
## హుజురాబాద్ ఏసిపి మాధవి



జమ్మికుంట, అక్టోబర్ 30 (నినాదం): ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తూ, విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరులు భావితరాలకు స్ఫూర్తిదాయకమని హుజురాబాద్ ఏసీపీ వాసంశెట్టి మాధవి అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం హుజురాబాద్ క్లబ్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించిన ఏసీపీ మాధవి మాట్లాడుతూ... ప్రజల భద్రత కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల అమరత్వం తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. “పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల సేవలో నిమగ్నమై ఉంటారని అన్నారు.శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు పోషించే పాత్ర కీలకమని, వారి నిస్వార్థ సేవకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని ఆమె అన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడానికి మరియు వారి ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లడానికి ఈ వారం రోజుల పండుగ ఒక గొప్ప అవకాశం అని ఆమె అన్నారు. రక్త కొరతను తీర్చడంలో, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడంలో రక్తదానం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పోలీసులతో పాటు, హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాలకు చెందిన యువకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. హుజురాబాద్, జమ్మికుంట టౌన్ సిఐలు కరుణాకర్, రామకృష్ణ గౌడ్, రూరల్ సిఐలు పులి వెంకట్, లక్ష్మీనారాయణ, ఎస్సై యూనస్ అహ్మద్ అలీ, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, పోలీసు అధికారులు, సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# లయన్ చింతల కిషన్ పటేల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు



**కరీంనగర్, అక్టోబర్ 30(నినాదం):** డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ చింతల కిషన్ పటేల్, ఆధ్వర్యంలో గురువారం రోజున బొమ్మకల్ కృష్ణానగర్ డివిజన్ కు చెందిన జింక మల్లవ్వ, జింక శాంతవ్వ, లకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగినది. బీదవారికి ఈ రోజు వరకు 200 మెంబర్స్ పైగా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరిగినది. వారికి పండ్లు బ్రెడ్ ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి ఎనివేరోమెంట్, క్లాత్ బ్యాగ్స్ డిస్టిక్ కోఆర్డినేటర్ లయన్ చింతల కిషన్ పటేల్ ఎంజేఫ్, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఇందుకు సహకరించిన ఆసుపత్రి డాక్టర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## హరీష్‌రావును పరామర్శించిన మాజీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 30(నినాదం):** మాజీ మంత్రి శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల పరమపదించడంతో హరీష్ రావును పరామర్శించిన కరీంనగర్ మాజీ మేయర్ బిజెపి నాయకులు యాదగిరి సునీల్‌రావు మొదటగా తన్నీరు సత్యనారాయణరావు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం హరీష్‌రావును పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధర్యాన్ని కల్పించారు.

## ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..

**లలిత దంత వైద్యశాల డాక్టర్. శ్రీకాంత్ రాజు**



జమ్మికుంట, అక్టోబర్ 30 (నినాదం) జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ లో గల శ్రీ లలితా దంత వైద్యశాలలో నవంబర్ ఒకటో తేదీ అనగా శనివారం రోజున ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. లలితా దంత వైద్యశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం రోజున ఉచిత దళిత వైద్యశాల ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని పట్టణ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. తమ మాతృమూర్తి లలిత దేవి పేరు మీద స్థాపించిన ఈ ఆసుపత్రి ప్రజల ఆశీర్వాదంతో 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా శనివారం రోజున ఉచిత కన్సల్టెన్సీ తో పాటు ఉచిత వైద్యం అందించి మందులు కూడా అందిస్తామని డాక్టర్ శ్రీకాంత్ రాజు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఎంతోమందికి మెరుగైన దంత వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వినియోగించుకోవాలని తెలిపారు. కొండూరు కాంప్లెక్స్ సంతోషిమాత గుడికి ఎదురుగా ఆసుపత్రి లో ఉచిత దంత వైద్య సేవ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్
# గెలుపు ఖాయం

**గడప గడప ప్రచారంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు**



**జమ్మికుంట, అక్టోబర్ 30 (నినాదం) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపు ఖాయమని యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ, ఏఐసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ హుజురాబాద్ నియోజక వర్గం చెందిన పలువురు యూత్ కాంగ్రెస్ నేత లను 171 బూత్ ఇన్చార్జిగా నియ మించారని వారి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ లోని రహమత్ నగర్ డివిజన్ లో గడప గడప ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రచారంలో భాగంగా ఏ ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని స్వచ్ఛందంగా మహిళలు యువకులు హామీ ఇస్తున్నారని నవీన్ యాదవ్ ను గెలిపిస్తేనే మాకు న్యాయం జరుగుతుందని వారు తెలుపుతున్నట్లు సందీప్ పేర్కొన్నారు. కచ్చితంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తాడని సందీప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్‌యాదవ్ ఇల్లంతకుంట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుమన్ కరీంనగర్ జిల్లా ఎన్ఎస్ఈఐ ప్రధాన కార్యదర్శి మహేష్ ఇల్లంతకుంట ఎన్ఎస్సిఐ అధ్యక్షులు అన్వేష్ ఇల్లంతకుంట పట్టణ ఎన్ఎస్ఈ అధ్యక్షులు వంశీ హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరవింద్ కమలాపూర్ నాయకులు కుమార్‌తో పాటు రెహమత్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## హుజురాబాద్ బార్‌అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

**ఏకగ్రీవంగా ఎన్నుకున్న బార్ అసోసియేషన్ సభ్యులు**



**జమ్మికుంట, అక్టోబర్30 (నినాదం):** హుజురాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏరోళ్ళ రమేష్ అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బార్‌అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షుడు అరుణ్ కుమార్ న్యాయవాదుల సంక్షే మానికి విరుద్ధంగా, న్యాయవాదులను కించపరుస్తు, ఎగ్జిక్యూటివ్ బాడిమెంబర్‌లను అవమాన పరుస్తూ అడ్వాకేట్ల సంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరించడం ఒంటెద్దు పోకడలతో అడ్వకేట్లకు అన్యాయం చేస్తున్నందున అందరూ న్యామనాదులు ఏకగ్రీవంగా అరుణ్ కుమార్‌ని అధ్యక్ష పదవి నుండి తొలగించి రీకాల్ పద్ధతిలో అతని స్థానంలో నూతాల శ్రీనివాస్‌ని అధ్యక్షుడు గా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసుని 30 మంది న్యాయవాదులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఏకగ్రీ వంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. బార్ అసోసియే షన్ అభివృద్ధికి తను ఎల్లవేళలా పనిచేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని తెలిపారు. ఈ సమావేశంలో అందె వెంకటేశ్వర్ రావు, బండి కళాధర్, కడార్ల సాంబ మూర్తి, ఏభూషి లింగారెడ్డి, కనకం తిరు పతి, ములుగు కొండయ్య, కన్నెబోయిన అనిల్, మొలుగు సదయ్య, పొట్లపల్లి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## కపిల్ బాల కుటీర్ సిసిఐ హోమ్‌లో స్వచ్ఛభారత్



**కరీంనగర్, అక్టోబర్ 30(నినాదం):** కరీంనగర్‌లోని కపిల్ బాల కుటీర్ సీసీఐ హోమ్‌లో గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. అంతకు ముందు సీసీఐ హోంం ను సిడబ్ల్యుసి మెంబర్ కళింగ శేఖర్, డిసిపిఓ పర్వీన్ , డిసిపియు,పూదరి శాంతలు సందర్శించి, మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్‌లో పాల్గొని సీసీఏ హోమ్ నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆశ్రమంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు.స్వచ్ఛభారత్ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ, హోమ్‌లో ఉంటున్న విద్యార్థిని విద్యార్థులు మన చుట్టూ ఉన్న ప్రాంతాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడేఆరోగ్యంగా ఉంటారని,అనారోగ్యం దరిచేరద న్నారు. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న పిల్లలందరూ లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థితికి రావాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో కపిల్ బాలకుటీర్ ఉపాధ్యక్షులు రాజారెడ్డి, ఇంచార్జ్ వకుళా దేవి , కృష్ణవేణి, శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాలయంలో ముస్లిం మహిళ అన్న ప్రసాద వితరణ

**అభినందించిన అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు..**



**జమ్మికుంట, అక్టోబర్ 30 (నినాదం):** మతాలు వేరయినా దేవుడు ఒక్కడే.. పూజించే విధానం వేరైనా ప్రార్థన ఒక్కటే.. ఎవరు తిన్నా ఆ అన్నమే.. ఎవరు తాగినా ఆ నీళ్లే.. మంచి మనసు ఉండాలి కానీ.. స్వీకరించే మనస్సులు చాలా ఉన్నాయని నిరూపించిన ఘటన జమ్మికుంట లో చోటు చేసుకుంది. జమ్మికుంట పట్టణంలోని బొమ్మలగుడి శివాలయంలో ముస్లిం కుటుంబానికి చెందిన మహమ్మద్ అబేదభాను - ఉస్మాన్ ల కూతురు అస్మా జన్మదినం సందర్భంగా అన్నపూర్ణ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమం ద్వారా 200 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ... తమ కూతురు అస్మా జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం 10మందికి అన్నదానం చేసేదని, అస్మా ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం లండన్ లో చదువుతోందని ఆమె కోరిక మేరకు పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. దేవుడు అందరికీ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని.. హిందూ ముస్లింలు అనే బేధం మనం ధరించే వేషానికే దుస్తులకు తప్ప.. మనసుకు కాదని.. అందరం ఒక్కటే.. అందరి దేవుడు ఒక్కడేనని.. శివుడు, అల్లా అయిన మనే చేసే పూజని బట్టి సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన ముస్లిం కుటుంబం ను హాజరైన భక్తులు ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ చేసిన భాను కుటుంబాన్ని అన్నపూర్ణ సేవా సమితి భక్తులు సభ్యులు భాను ని శాలువతో సత్కరించి, కులమతాలకు అతీతంగా అన్న ప్రసాద వితరణ చేసినందుకు గాను అభినందించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చిదురాల నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణమూర్తి రాధిక కొమురవెల్లి వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్వాతి - మురళీకృష్ణ, మహమ్మద్ అస్మా పుట్టినరోజు సందర్భంగా భాను - ఉస్మాన్ అన్న ప్రసాద వితరణ చేసినట్లు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు.

# రైతులను నిండా ముంచిన మొంథా

## తుఫాన్ ప్రభావంతో నష్ట నివారణ వివరాలు సేకరించాలి

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ అక్టోబర్ 30( నినాదం):** తుఫాను ప్రభావంతో నష్టపోయిన వివరాలను సమన్వయంతో సేకరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. గురువారం క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ దాటికి దెబ్బతిన్న రోడ్లను ఆర్ అండ్ బి శాఖ అధికారులు గుర్తించాలన్నారు. రైతులు ధాన్యం రవాణాకు ఇబ్బంది కలగకుండా గ్రామాల నుంచి వచ్చే రోడ్లలో గుంతలను గుర్తించి తక్షణమే మరమ్మత్తులు చేయాల ని సూచించారు. ముఖ్యంగా పంట చేతికి వచ్చే వేళ తుఫాను రైతన్న తీవ్ర నిరాశకు, ఇబ్బందులకు గురిచేసిందని రైతులకు అధికారులు అండగా నిలవాలని కోరారు. పంట నష్టం అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా ప్రతీ గ్రామానికి వెళ్లి పంట పొలాలను పరిశీలించి సర్వే నిర్వహించి నివేదికలు అందజేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లర్లు పెద్ద మనసుతో రైతు సంక్షేమం కోసం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్స్ ను కోరారు. మిల్లుల వద్ద రైతుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గ్రామస్థాయిలో ఏ సమస్యలున్న గుర్తించి సంబంధిత అధికారులకు తెలియచెప్పే బాధ్యతను ఉపాధ్యాయులు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరుగుతుందని అందులో అధికారులు గుర్తించిన సమస్యలను, చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు చేంవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి రాజశేఖర్ రాజు ఎంపీడీవో శేషగిరి శర్మ, తహసిల్దార్ సురేష్ కుమార్ ఇన్చార్జి ఏ డి ఏ సైదా నాయక్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి నిర్మాణం పనులు వేగంగా చేపట్టాలి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 30 (నినాదం) :** పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ముప్పై పడకల ఆసుపత్రి స్థలం తో పాటు నిర్మాణ మ్యాప్ ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కన ఉన్న భవనాల్లోకి తరలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని, టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ వివరాలను హెల్త్ యాప్ లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

### హైబ్రిడ్ వరి వంగరాలే నేలకొరిగాయి
### నల్లగా మారిన పింజ, మొక్కలు వస్తున్న కాయలు
### 50% దిగుబడి తగ్గే అవకాశం
### ప్రభుత్వం మాత్రమే ఆదుకోవాలి





**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 30 (నినాదం):** మొంథా తుఫాన్ రైతులను ఆగమాగం చేసి నిలువునా ముంచింది. నల్లగొండ ఉమ్మడి జిల్లా పరిధిలో పంటలు చేతి కొచ్చే సమ యంలో గత మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో ఎడతెరపు లే కుండా వర్షంతో వరి, పత్తి పంటలు నేలకొరిగాయి. వరి కోతలకు వచ్చే సమయంలో గాలివాన విజృంభించ దంతో పైర్లు నేలకొరిగి గింజలు రావడమే కాకుండా పంట నీట మునిగాయి. పత్తి పరిస్థితి మరి దయనీయంగా మారింది. రైతులకు పెట్టుబడులు పెరిగాయి. ఆ తర్వాత వర్షాలు కురిసిన, పైరు ఎదుగుదల లేదు. దీంతో దిగుబడి తగ్గింది. తాజాగా పండిన కొద్దీ పత్తి పంట పత్తి తీసే దిశలో తుఫాన్ నిండా ముంచింది. పత్తి పూర్తిగా తడిసి ముద్దయిం చడంతో భారీగా నష్టపో యే పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి నల్ల గొండ జిల్లాలో ముఖ్యంగా వరి పత్తిని సాగు చేస్తారు. ఆ పంటలే నేడు తుఫాన్ రూపంలో తీవ్ర నష్టాన్ని మిగిలించాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15. 50 లక్షల ఎక రాల్లో వరి.పత్తి పంటలపై తుఫాన్ ప్రభావం తీవ్రంగా చూపింది. ప్రధా నంగా బోరుబావుల కింద వరి సాగు చేసిన రైతులు కొంతమేరకు ధాన్యా న్ని విక్రయించినప్పటికీ, ముఖ్యంగా నాగార్జున సాగర్ నాగారం సాగర్ ఆయకట్టు, మూసి ఆయకట్టు, నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గాలితో కూడిన వాన రావడంతో వరి పైర్లు ఎక్కడికక్కడే నేలకొరిగి అంకులు నీళ్లల్లో మునిగాయి. ముఖ్యంగా హైబ్రిడ్, ప్రైవేట్ సీడ్ రకాలు రైతులను తీవ్రంగా ముంచాయి గాలివానకే పొట్ట దశ, పాలు పోసుకునే దశలో ఉన్న పొలాలు కూడా నేల కొరక దంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. కనీసం పెట్టుబడులు సితి కూడా లేకపోయింది. హైబ్రిడ్ రకాలు సాగు చేస్తే 40, 50 బస్తాలు వస్తాయని రైతు నమ్మి హైబ్రిడ్ రకాలను సాగు చేశారు. అవి పొట్ట, గింజలు పోసుకునే దశలోనే నేలకొరిగాయి. కనీసం 15. 20 బస్తాలు కూడా ఏ పరిస్థితి లేదు దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వమే క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట నష్టం వివరాలను సేకరించి రైతులు ఆదుకోవాలనిడిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల పరిస్థితి మరియు దయనీయంగా తయారైంది. ఐకెపి సెంటర్లను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత 20 రోజుల కిందనే ప్రారంభించినప్పటికీ నేటికీ పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు నడవడం లేదు. కొన్ని కేంద్రాలు నేటికీ కొనుగోలు ప్రారంభించకపోవడం శోచనీయం. కొనుగోలు ప్రారంభించిన కేంద్రాల్లో కూడా తేమ, మ్యాచర్ సరిగా లేదని కాంటాలు వేయకపోవడంతో వర్షానికి ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. తుఫాన్ ప్రభావంతో రాశులు నీళ్లలో దాన్యం కొట్టుకుపోయాయి. మరికొన్ని కేంద్రాల్లో ధాన్యం తడిసి మొక్కలు వచ్చాయి ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల ద్వారా తడిసిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించినట్లయితే రైతులకు ఎంతో కొంత నష్టాన్ని నివారించవచ్చని రైతులు వాపోతున్నారు.



## పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ




**నల్లబెల్లి, అక్టోబర్ 30 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కొండా పూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ముప్పు కృష్ణా అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో శుభ నివాస్, వ్యవసాయ అధికారి బన్న రజిత, ఉప పోలీస్ అధికారి ఏఎస్ఐ లక్ష్మణ్ రెడ్డి, ఏ పీ ఎం సుధాకర్, అసిస్టెంట్ రికార్డ్ ఇన్స్పెక్టర్ చామంతి, గ్రామ పంచాయతీ అధికారి తదితర అధికా రులు పాల్గొన్నారు. అధికారులు ఈ సందర్భం గా పౌర హక్కుల ప్రాధాన్యత, ప్రజాస్వా మ్యంలో ప్రతి పౌరుడి బాధ్యతలపై అవగా హన కల్పించారు. గ్రామ పెద్దలు యువ కులు మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశా రు. తహసీల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ, పౌర హక్కులు ప్రతి మనిషికి సమానంగా లభించేవి. వాటిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని పేర్కొన్నారుఎ బి బి. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ భవన్‌కు స్థలం కేటాయించాలని వినతి



**మహాముత్తారం, అక్టోబర్ 30(నినాదం):** మహాముత్తారం మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ భవన్ కు ఎకరం స్థలం కేటాయించాలని కోరుతూ డిప్యూటీ తాసిల్దారు సందీప్ కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. నాయకుల వినతిపై సానుకూలంగా స్పందించిన తహశీలార్ మాట్లాడుతూ ఈ విషయాన్నిఉన్నతాధికారులకు నివేదిస్తానని, ప్రపోజల్ రాగానే మండల కేంద్రంలో స్థలం కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు లింగమల్ల సడవలి రావ్. మండల అధ్యక్షులు రామగిరి రాజు, ముఖ్య సలహాదారులు గంధం రాజు, ప్రధాన కార్యదర్శి లింగమల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి పులియాల సురేష్,కార్యవర్గ సభ్యులు రాదారపు వెంకటేష్ పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓకు ఘన సన్మానం



**మహాముత్తారం, అక్టోబర్ 30(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన నిశాంత్ ను పిఏసిఎస్ చైర్మన్ సోమశాంత కుమార్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మార్క రాము గౌడ్, జాటోత్ రూపా నాయక్, శ్రీపతి సురేష్ గౌడ్, చందుపట్ల వేణుగోపాల్ రెడ్డి, బొబ్బిలి వెంకటయ్య, రాజయ్య ఉన్నారు

## వధూవరులకు ఆశీర్వాదం



**మహాముత్తారం అక్టోబర్ 30 (నినాదం):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాముత్తారం మండల పిఏసీఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, శ్రీహిత వివాహం మీనాజీపేటలో గురు వారం జరగగా పిఏసిఎస్ చైర్మన్ సోమశాంత కుమార్ నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు మార్క రాము గౌడ్, జాటోత్ రూపా నాయక్, శ్రీపతి సురేష్ గౌడ్, అజ్మీర్ పూల్ సింగ్, బొబ్బిలి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతన్నను ఆదుకోవాలి



**మిర్యాలగూడ అక్టోబర్ 30 (నినాదం):** పంట నష్టపోయిన రైతు లను ప్రభుత్వమే ఆదు కోవాలి మిర్యాల గూడ టిడిపి మండల అధ్యక్షుడు చిలకల వెంకన్న యాదవ్ అన్నారు. గురువారం మండలంలో పంట నష్టపోయిన రైతు పొలాలను పరిశీలిం చిన అనంతరం మాట్లాడుతూ గత రెండు రోజుల గా కురుస్తున్న భారీ వర్షాలకు అపారంగా నష్టపోయిన రైతన్న చేతికి వచ్చే సమయానికి తుఫాన్ రూపంలో రైతులను తీవ్రంగా గాలి వానలకు నష్టపరిచిన వర్షం మిర్యాలగూడ మండల పరిధిలో పలు గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా వరి పొలాలు పడిపోయినాయి రైతులకు అపార నష్టము వాటిలినది రైతులకు కన్నీరే మిగిలినది కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు జరిగిన అపార నష్టాన్ని ఎకరాకు 20వేల రూపాయలు నష్టపోయిన రైతులకు చెల్లించాలని మిర్యాలగూడ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు డిమాండ్ చేశారు .

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం




వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 30 (నినాదం) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని పిడిఎస్యు జాతీయ నాయకులు ఇ.విజయ్ కన్నా పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు గురువారం వనపర్తి పట్టణ కేంద్రంలో జరిగాయి. రాష్ట్ర అధ్యక్షుడు ఎం. వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సభలో విద్యారంగం – ప్రస్తుత పరిస్థితులు అనే అంశంపై జాతీయ నాయకులు ఇ.విజయ్ కన్నా బోధించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక విద్యారంగంలో మత పరమైన అంశాలను, మూఢవిశ్వాసాలను చేర్చుతూ నూతన విద్యా విధానం పేరిట విద్యారంగాన్ని కాషాయకరణ చేయాలని చూస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే యూనివర్సిటీలలో అనేక నిబంధనలను సడలిస్తూ స్వయం ప్రతిపత్తి కలిగిన యూనివర్సిటీలను తమ ఆధీనంలోకి తీసుకుంటు న్నారని అన్నారు. జ్యోతిష్యంలో డిగ్రీ పట్టా ఇవ్వడం దేనికి నిదర్శనమని.? విద్యను కాషాయం చేయడమే కాకుండా వ్యాపార సరుకుగా మారుస్తూ కార్పొరేట్ శక్తులకు ఎర్ర తివాచి పరుస్తూ విద్యను కార్పొరేటికరణ చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం మీద అనేక హామీలను గుప్పిస్తూ అధికారంలోకి వచ్చి విద్యారంగంపై కమిటీల మీద కమిటీలు వేస్తున్నారు తప్ప ఎలాంటి ఆచరణ లేదని, కార్పొరేట్ విద్యాసంస్థలకు పరోక్షంగా అండగా నిలుస్తూ విద్య వ్యాపారి కరణకు మద్దతు తెలియజేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వాలు లాగానే విద్యారంగానికి రాష్ట్రంలో నిధులను తగ్గించి పేదవాడికి విద్యను అందని ద్రాక్షలా చేస్తున్నారని, అటు కేంద్రం ఇటు రాష్ట్రం రెండు ప్రభుత్వాలు కూడా విద్యను వ్యాపారికరణ, కాషాయకరణ చేస్తూ పాలకులు సామాజిక బాధ్యతనుండి తప్పిస్తున్నా రని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ప్రతిఘటిం చాలని, అందుకు ఉద్యమాలను తీవ్రతరం చేయాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసాంబ, రాష్ట్ర ఉపాధ్య క్షులు సతీష్, పవన్ కుమార్, రంజిత్, సహాయ కర్యదర్శి గణేష్, నాయకులు పాల్గొన్నారు.

## గౌరమ్మ షార్ట్ ఫిలింకు దక్కిన అరుదైన గౌరవం

### షార్ట్ ఫిల్మ్ దర్శకుడు మహేష్




**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ కార్యక్రమంలో మూడు నిమిషాల నిడివిలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రభుత్వ పథకాలను ప్రతిబింబించేలా రూపొందించిన గౌరమ్మ అనే షార్ట్ ఫిలిం ఎంపికైంది. ఈ షార్ట్ ఫిలిం కు దర్శకుడు నిర్మాత మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామం కు చెందిన పెద్దబోయిన మహేష్ యాదవ్ వ్యవహరించాడు. తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేసి ఎంపికైన చిత్రాలకు తగిన పారితోషికాలు గుర్తింపులు ఇవ్వబడతాయని పేర్కొంది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు దేశమంతట పరిచయం చేసే ఉద్దేశంతో ఈ సినిమా రూపొందించామని తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. కాగా ఆయన ఇప్పటికే ఎన్నో సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్ కో డైరెక్టర్ చేసి తన ప్రత్యేకతను చూపించారు. ఆయన ప్రతిభను గుర్తించి తన షార్ట్ ఫిలిం ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

## నేలకొరిగిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో అంచనా వేస్తున్నాం

### ఇన్చార్జి ఏడిఏస్ సైదా నాయక్



**మిర్యాలగూడ అక్టోబర్ 30( నినాదం):** తుఫాన్ తో నేలకొరిగిన వరి పొలాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో అంచనాలు తయారు చేస్తుందని ఇన్చార్జి ఏ డి ఏ సైదా నాయక్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు, వెంకటాద్రిపాలెం, గోగు వారి గూడెం గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో కూడా గత మూడు నుండి నాలుగు రోజులుగా కురుస్తున్న ముందే తుఫాను వర్షాల ప్రభావంతో వరి పంటలు నేలవాలినట్లు గుర్తించబడింది. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ తమ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి, పంటల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. మిర్యాలగూడ మండలంలో మొత్తం 42,500 ఎకరాలలో వరి పంట సాగు చేయబడగా, అందులో సుమారు 6,720 ఎకరాలు వర్షాల కారణంగా నేలవాలినట్లు నిర్ధారించబడింది. ఈ వివరాలను పై అధికారుల సూచనల మేరకు నివేదించామని, అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యవసాయ అధికారి మిర్యాలగూడ తెలిపారు. వారి వెంట ఏఈఓలు షఫీ, రమేష్, కృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు. రైతులు లింగయ్య, రవీందర్, రాంబాబు ఇతరులు కూడా హాజరయ్యారు.

## ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి



**కోదాడ( నినాదం):** మండలంలో గత రెండు రోజులుగా మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని చనుపల్లి గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల భారీ వర్షాలకు పాలేరు వాగు పరివాహక ప్రాంతంలోని పంట పొలాలు కూడా నీట మునిగాయన్నారు. ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులను పంపించి నీట మునిగిన,నేలవారి నష్టపోయిన పంటలపై నివేదికను తీసుకోవాలని వారు కోరారు. రైతులు ఇప్పటికే వరి పంటకు ఎకరానికి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి కోత దశలో ఉండగా తుఫాన్ తీవ్రరూపం దాల్చడంతో తీవ్రమైన పంటనష్టాన్ని చవిచూడవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. దాన్యాన్ని ప్రభుత్వమే కనీస మద్దతు ధర తో కొనుగోలు చేసి రైతులపై అప్పుల భారం పడకుండా చూడాలన్నారు.

## వర్షాల కారణంగా పట్టణంలో పారిశుద్ధ్య చర్యలు

### - కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ అక్టోబర్ 29(నినాదం):** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మురుగు కాలవల్లో, రోడ్లపై పేరుకు వర్షపు నీరు, మురుగును తొలగించే కార్యక్ర మం చేపట్టినట్టు మునిసి పల్ కమీషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మిర్యాల గూడ పట్టణంలోని పల్లపు ప్రాంతాలు, ఈదూలగూడ చౌరస్తా తదితర ప్రాంతాల్లో వర్షానికి, వరదకు పేరుకు పోయిన మురుగు కాలవలను సందర్శించి శుభ్రం చేయించామని, వర్షపు నీరు ఆగకుండా తొలగించామని తెలిపారు. వరద నీరు వెళ్లిపోయే విధంగా జెసిబితో అడ్డంకులు తొలగించామన్నారు. తెల్లవారు జామున జిల్లా పరిషత్ బకాల్వాడ పాఠశాలలో పాక్షికంగా కూలిన చెట్టు, అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయం వద్దపాక్షికంగా కూలిన చెట్టు కొమ్మలను తొలగిం చామని తెలిపారు. పట్టణంలో ఎలాంటి భారీ నష్టం జరగలే దని తెలిపారు. శితిలావస్థలో ఉన్న పాత భవనాలు గుర్తించి తొలగించాలని నోటీసులు ఇచ్చామని, మళ్లీ గుర్తు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వెంకన్న, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలు న్నారు.

## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలి

### సిపిఐ మండల కార్యదర్శి ఎరసాని రవి



**కోదాడ (అనంతగిరి), నినాదం :** మొంథా తుఫాన్‌తో పంటలు ఆగమాగం అయి రైతాంగం తీవ్రంగా నష్ట పోయారని, తక్షణమే సర్వే చేయించి రైతులకు పరిహారం చెల్లించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎర్రసాని రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అనంతగిరి మండల పరిసర ప్రాంతాల్లో తుఫాన్ కు నీటమునిగిన, నేలమట్టమైన పంటలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నీట మునిగిన పొలాలను చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వానాకాలం నాట్లు వేసింది మొదలు నిన్న మొన్నటి వరకు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతాంగం అష్టకష్టాలు పడి పంటలను కాపాడుకు నేందుకు తీవ్రంగా శ్రమించారన్నారు. తీరా 15, 20 రోజుల్లో పంటలు చేతికొ స్తుందన్న దశలో తుఫాన్తో రైతు ఆశలు నీరుగారి పోయాయన్నారు. పంటలను పరిశీలించిన వారి లో డేగ వీరయ్య, దండు రాములు, అల్లబోయిన కోటయ్య ఉన్నారు.

## కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

### 23వ రోజు 620 మంది అయ్యప్ప మాలదారులు బిక్ష స్వీకరణ



**కోదాడ(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్ర మంలో భాగంగా 24వ రోజు గురువారం 620 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. అన్నప్రసాద మిత్రులకు దాతలుగా కోదాడ వాస్తవ్యులు సాయి జ్యోతి టెంట్ హౌస్ నిర్వాహకులు వల్లారపు కాంతారావు ఇందిరా దంపతులు, వారి కుమారులు సాయి సూర్య వ్యవహరించారు. అత్యంత నిష్టతో అయ్యప్ప మాల దారులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు సహకారం అందించాలని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురు స్వామి కోరారు. ఈ కార్యక్రమం లో కొండపల్లి కిషన్ రావు, గాదం శ్రీను, పాలిక నరసింహరావు,ఐ. వెంకటేశ్వర్లు, కొమెర వెంకన్న, చింతకుంట రామకృష్ణ, పాల్గొన్నారు.

## నేడు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

**మిర్యాలగూడ అక్టోబర్ 30 (నినాదం):** గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని ఈ నెల 31 న శుక్రవారం ఉదయం 10 గంటలకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో వేల ఎకరాల పంట నష్టపోయిందని రైతులందరికీ పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. దీనికోసం ఈ నెల 31 న శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని నియోజవర్గానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ అక్టోబర్30 (నినాదం)** తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు గురువారం మండలంలోని కిష్టాపురం రుద్రారం లక్ష్మీపురం గూడూరు గ్రామాల తుఫాన్ దాటికి పడిపోయిన పంటపొలాలను సందర్శించ పంట నష్టం జరిగిన రైతులను ఓదార్చి. అనంతరం వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి వెంటనే పడిపోయిన పంటపొలాలను సందర్శించి జరిగిన నష్టాన్ని పరిశీలించాలని సూచించారు. తుపాను కారణంగా నష్టపోయిన రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందని ఆయన అన్నారు.

### అకాల వర్షంతో
# అన్నదాతలకు అపార నష్టం
### కోత దశలో పంటలు నేలపాలు
### మొంథా తుఫాన్ ప్రభావంతో రైతన్నలు విలవిల



**సుల్తానాబాద్, అక్టోబర్ 30 (నినాదం) :** మొంథా తుఫాన్ ప్రభావంతో పంట చేతికొచ్చే సమయానికి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కు మండలంలో పలు ఎకరాల్లో వరిపైరు నేలకొరిగి పంట నీటమునిగిపోవడంతో రైతులు బోరున విల పిస్తున్నారు. వరి పొట్ట దశలో ధాన్యం తయారు కా బోతున్న తరుణంలో ఈ వర్షాలతో వరి పంట నేల కొరిగి నీట మునిగిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకున్నారు. సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో గడ్డం రవి 8 ఎకరాల పొలంలోని పంట మునిగింది. ప్రభుత్వం సన్న వడ్లు వేస్తే బోనస్ వస్తుందని, పంట వేస్తే కన్నీరే మిగిలిందని రైతన్నలు గడ్డం ఐలయ్యగౌడ్, శంకరయ్య, మల్లారెడ్డి, మల్లయ్య, రంగస్వామిలుతీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆ లు మానేరు వాగు ఎల్ ఎండి గేట్లు ఎత్తడంతో వ రద ఉధృతి పెరగడంతోపాటు, తుఫాన్ ప్రభావం తో భారీ వర్షాలతో వరిపంటలనేలకొరిగి నీటము నగడంతో రైతులకు అపార నష్టం జరిగిందని రై తులు వాపోతున్నారు. ప్రభుత్వం దెబ్బతిన్న పం టలను సర్వే చేసి నష్టపరిహారం అందజేయాలని రైతులు వేడుకుంటున్నారు.

**పంటను నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**-గడ్డం రవి గౌడ్ తొగర్రాయి**



అకాల వర్షాల వల్ల రైతులకు నష్టం కలిగి కన్నీరే మిగిలిందని, పంట నష్టపోయిన రైతన్నలను ప్రభు త్వమే ఆదుకోవాలని సుల్తానాబాద్ మండలం తొ గర్రాయి గ్రామానికి చెందిన గడ్డం రవి గౌడ్ డిమాం డ్ చేశారు. లక్షల పెట్టుబడి పెట్టి పంటలు సాగు చే స్తే, అకాల వర్షం తుఫాను ప్రభావం పంట మునిగి పోయి నష్టం వాటిల్లిందని, దీంతో దిక్కు తోచని స్థి తిలో ఉన్నామని, పంట నష్ట తీవ్రతను ప్ర భుత్వం గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని కోరా రు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన పడాల అజయ్ గౌడ్



**సుల్తానాబాద్, అక్టోబర్ 30(నినాదం):** రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ అండ్ క మ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖలు, శా సన వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్లశ్రీధర్ బాబు నిగర్రెపల్లి మాజీ సర్పంచ్,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంత అభి వృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక అవసరాలపై చర్చించా రు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపెద్దపల్లి ఎ మ్మెల్యే విజయ రమణా రావు నాయకత్వంలో పా ర్టీ బలోపేతానికి, గెలుపు సాధనకు కృషి చేస్తున్న ట్లు మంత్రి కి తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ సింగిల్ విండో చైర్మన్: కల్లేపల్లి జానీ, మాజీ సర్పం చ్ సత్యనారాయణ రావు,చక్రధర్,బీసీ నాయకు లు రాజకుమార్, రమణ రావు తదితరులు ఉన్నా రు.

# నాణ్యమైన పత్తి పంటకు తప్పనిసరిగా మద్దతు ధర

### కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 30.(నినాదం):** జిల్లాలో రైతులు పండించిన నాణ్యమైన పత్తి పంటకు రైతులందరికీ మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి, పట్టణంలోని కేదార్నాథ్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, పత్తి పంట కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని వివరించారు. పత్తి రైతులంద రికీ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మద్దతు ధర అందివ్వాలని అన్నారు. రైతులు పండించిన పంటను మొత్తం సిసిఐ ( కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారానే సేకరించాలని అన్నారు. ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు పంటను అమ్మిన వెంటనే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. పత్తి పంటను అమ్మేందుకు వచ్చిన రైతుతో మాట్లాడుతూ, సాగు చేసిన విస్తీర్ణం, పంట పెట్టుబడి, దిగుబడి, తదితరాంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పత్తి పంటకు క్వింటాకు 8 వేల 110 రూపాయల మద్దతు ధర అందిస్తుందని అన్నారు. పత్తి రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన తేమశాతం ప్రకారం అమ్మి, మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు తమ పంటను అమ్మి, రైతులు నష్టపోవద్దని సూచించారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా పంట అమ్మకానికి సంబంధించి స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పారు.

**-పత్తి పంట అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదు: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

పత్తి పంట అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదని నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రైతులందరికీ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను అందించాలని పేర్కొన్నారు. తేమ నిర్ధారణ ప్రామాణికంగా జరగాలని చెప్పారు. రైతులకు తమ పంటను అమ్మేందుకుగాను కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ గురించి అవగాహన కల్పిస్తూ ఉండాలని చెప్పారు. పత్తి పంట కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సమయానికి పత్తి పంట కొనుగోలును పూర్తి చేస్తూ ఉండాలని సూచించారు. తేమశాతం లేని పంటను తీసుకువస్తే రైతులు మద్దతు ధర పొందవచ్చునని తెలిపారు. పత్తి పంట కొనుగోలు విధానాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యేలకు జిన్నింగ్ మిల్లు నిర్వాహకులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడి జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, అక్టోబర్ 30(నినాదం):** వాకర్స్ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా క్టర్ సుంకరి ఆళ్వార్ దాస్ 96 వ పుట్టినరోజులు పురస్కరించుకొని 304 డిస్ట్రిక్ట్ కరీంనగర్ ఉమ్మ డి జిల్లాలోని 9 జిల్లాల అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు,వాకర్స్ ఇంటర్నేషనల్ డే ఉత్సవాలు ఘనంగా జరుపుకో వాలని నూతన జి ల్లా కరీంనగర్ 304 డిస్ట్రిక్ట్ జోన్ గవర్నర్, అన్నమనేని సుధాకర్ రావు,చీఫ్ కో ఆర్డినే టర్ బుర్ర జగ దీశ్వర్ గౌడ్ లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులను కోరా రు. ఈ సందర్భంగా ఆరోగ్యమే మహాభాగ్యం, నడవండి నడి పించండి, యోగా, జిమ్ము, స్వి మ్మింగ్, లాఫింగ్ క్లబ్‌లలో చేరి ఆరోగ్యవం తమైన సమాజాన్ని నిర్మించాలని సందేశాన్నించిన మహనీయుని జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావే శంలో గుడి పాటి రమణారెడ్డి డి. జీ. ఈ గొట్టి ముక్కుల రవీందర్ శెక్రట రీ, వాకర్ ఇంటర్నేషనల్ ప్రతిని ధులు, వివిధ వాకర్ అసోసి యేషన్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో వేధింపులు యువకుడు అరెస్టు



**చెన్నూర్ అక్టోబర్ 30(నినాదం):** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని వెంచపల్లి గ్రామానికి చెందిన యువతి ని ప్రేమ పేరుతో వేధిస్తున్న ఆలుగామ గ్రామానికి చెందిన అంబాల సాయి కుమార్ అనే యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ తెలిపారు వివరాల్లోకి వెళ్తే బ్లాక్ మెయిల్ చేయడంతో పాటు ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తు గ్రామంలో పోస్టర్లు అంటించగా యువతి పిర్యాదు మేరకు విచారణ జరిపి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు కోటపల్లి పోలీసులు తెలిపారు.

### సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
# బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 30.(నినాదం):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఏఎంసి మార్కెట్ యార్డ్ లో ఎఫ్ ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. కనీస మద్దతు ధర క్వింటాల్ కు 5328/- ఉందని, దళారుల ను నమ్మి ప్రైవేట్ మార్కెట్లో మోసపోకుండా రైతులు ఈ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు సంభవిస్తున్న సందర్భంగా ప్రభుత్వం సైతం తడిసిన ధాన్యాన్ని, ప్రతీ గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు మేడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, నాయకులు సాదం అరవింద్, మార్కెట్ కమిటీ చైర్మన్, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ తో పాటు పట్టణ కౌన్సిలర్లు, పట్టణ బీజేపీ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి, (సారంగాపూర్) అక్టోబర్ 30.(నినాదం ):** సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముభారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి నాయకులు ముత్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపె విలాస్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నరేష్, మండల సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్ గౌడ్, రాజేందర్ రెడ్డి, రాంశంకర్ రెడ్డి, సాహెబ్ రావ్, , గంగారెడ్డి, ముత్యం రెడ్డి, కేవ్లా నాయక్, ప్రకాష్, దావోజి నాయక్, నారాయణ, జమాల్ , మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, విజయ్,మధు, మండల నాయకులు రాజరెడ్డి, సత్యపాల్ రెడ్డి, నర్సయ్య, లింగారెడ్డి, సాగర్ రెడ్డి, గంగాధర్, పోతన్న , చెన్న రాజేశ్వర్, లక్ష్మణ్ , శేఖర్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నాటు సారా బంద్
### - యువత ఏకగ్రీవ తీర్మానం



**కాగజ్ నగర్ నినాదం అక్టోబర్ 30:** కొమరం భీం జిల్లాలోని పెంచికల పేట మండలం ఆగర్ గూడ గ్రామంలో నాటు సార బంద్ చేయాలని గ్రామంలోని యువకులు తీర్మానం చేశారు ఈ మేరకు నాటు సారా తయారీ విక్రయాన్ని నిషేధించాలని గ్రామ యువకులు ముందుకు వచ్చి గ్రామంలో నివసిస్తున్న పలువురికి సూచనలు చేశారు నాటు సారా తో జీవితాలు నాశనం అవుతున్నాయని గ్రామస్తులకు అవగాహన కల్పించారు తయారీ విక్రయం బంద్ చేయాలని ప్రతిజ్ఞ చేస్తూ యువకులు తీర్మానం చేశారు ఎవరైనా ఒకవేళ నాటు సారా అమ్మిన తయారుచేసిన వారిపై చట్టరీత్యా చర్యలకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని యువకులు పేర్కొన్నారు.

### అడవి పందులతో
# పంట నష్టం కలుగుతుందని రైతుల ధర్నా

### రైతులకు మద్దతు పలికిన బిఆర్ ఎస్ పార్టీ



**కాగజ్ నగర్ అక్టోబర్ 30 (నినాదం):** కాగజ్ నగర్ మండలంలోని కోసిని, రేగుల గూడ, కూసుగుడా, దరిగాం వేంపల్లి ఇతర గ్రామాల రైతులు తమ పత్తి పంటను అడవి పందులు మొత్తం తిని నష్టం చేస్తున్నాయని తమకు నష్టపరిహారం చెల్లించాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్, కాగజ్ నగర్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు శ్యామ్ రావ్ మాట్లాడుతూ కాగజ్ నగర్ మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో సన్న కారు చిన్నకారు రైతులు మాత్రమే ఉన్నారని ఒక్కొక్క రైతుకు ఒకటి రెండు మూడు నాలుగు ఎకరాలు వరకే భూమి ఉందని, అందులో వేసిన పంటతోటే వారు జీవించాలని ఈ భూమి మాత్రమే వీరికి జీవనాధారం అని ఈ భూమిపై ఆధారపడి జీవిస్తున్నారని అటువంటిది అడవి పందులు రైతుల చేనులో వచ్చి చేతికిచ్చిన పంటను నాశనం చేస్తున్నాయని గత వారం రోజుల నుండి వందల ఎకరాలలో వేల సంఖ్యలో పందులు చొరబడి పంట నష్టం చేశాయని అసలే రైతులు వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పంట మొత్తం నేల పాలు కాగా మిగిలిన పంటలు కూడా పందులు నాశనం చేశాయని వీరికి వెంటనే ప్రభుత్వం స్పందించి ఆటవి అధికారులు నష్టపోయిన వారి పంట సర్వే చేయించి తగిననష్టపరిహారం ఇవ్వాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు మనస్థాపానికి గురై ఆవేదన చెందుతున్నారని వెంటనే ఆటవీ అధికారులు పంట నష్టాన్ని సర్వే చేయించి రైతులకు తగిన నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుల పంటను పందుల బారి నుండి రక్షించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ డి ఓ రైతుల ధర్నా ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరగా రెండు రోజులలో ఆటవి బృందాలను పంపి రైతుల పంట నష్టాన్ని సర్వే చేయించి నష్టపరిహారం ఇవ్వడానికి హామీ ఇచ్చారు. అదేవిధంగా రైతుల చేనులలో అడవి పందులు చొరబడకుండా ఉండడానికి సోలార్ ఫెన్సింగ్ పెట్టుకోవడానికి అనుమతిని ఇచ్చారు. రైతుల పంటలను అడవి పందుల నుండి రక్షించడానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీనితో రైతులు ధర్నాను విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 10గ్రామాలలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# పిల్లలందరూ చదువుకునేలా చర్యలు

### -కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 30 (నినాదం):** జిల్లాలోని అనాథ,పాక్షిక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీ కృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో ఉన్న అనాథ, పాక్షిక అనాథ పిల్లలను పూర్తి స్థాయిలో గుర్తించాలని అన్నారు. పిల్లల తల్లి తండ్రుల పేరు మీద ఏవైనా ఆస్తులు ఉంటే అన్యాక్రాంతం కాకుండా పిల్లలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అనాథలు, పాక్షిక అనాథలను గుర్తించి వారికి విద్య అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా సంక్షేమ శాఖ నుంచి వచ్చే అనాథ, పాక్షిక అనాథ బాలికల జాబితా ను ఆమోదించి కేజీబీవీ లల, గురుకులాలో సీట్లు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. చదువు ముగిసిన అనాథ పిల్లలు ఏం చేస్తున్నారు అనే అంశం ట్రాక్ చేయాలని అన్నారు. అనాథ పిల్లలు ఎవరికైనా ఏ.టి.సీ. కోర్సులలో ఆసక్తి ఉంటే నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. చైల్డ్ కేర్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు వచ్చే ప్రతి ఫిర్యాదు అటెండ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. పోక్సో కేసులకు సంబంధించి పరిహారం ఫైల్ మన వద్ద పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. బాల సదనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన తర్వాత స్నాక్స్ అందించడం, ఎంగేజ్ చేయడం వంటి ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు. బాలసదనం లో పిల్లలకు మంచి ఆహారం మేన్యూ ప్రకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. బాల సదనంలో పిల్లలు ఎవరు కింద నిద్రపోకుండా బెడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. సుల్తానాబాద్ లో మంజూరు చేసిన బాల సదనం పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడ పనులు ఆలస్యం కాకుండా నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా పిల్లలు భిక్షాటన చేస్తూ కనిపించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్, దేవాలయాలు, బస్టాండ్, జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో రెగ్యులర్ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలను అనుమతి లేకుండా నడపడానికి ఆస్కారం లేదని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయకుండా నడిపే ఆశ్రమాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలని, అనాథ పిల్లలు, పాక్షిక అనాథ పిల్లల, బాల్య వివాహాలు సమాచారం ప్రజల నుంచి మనకు నేరుగా వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ బాల్యవివాహాలు జరగడానికి వీలు లేదని అన్నారు.జిల్లాలో జరిగే ప్రతి అబార్షన్ కేసు ట్రాక్ చేయాలని అన్నారు. ఆడపిల్ల పుడుతుంది అనే కారణం తో జరిగే అబార్షన్‌లను నిలువరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు ట్రాఫిక్ నియమాల గురించి పాఠశాలలో అవగాహన



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 30(నినాదం) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ నాయకత్వంలో ప్రతీ వారం లాగే నిన్న (బుధవారం) రోజున కూడా లి"నారిశక్తి"లి కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగింది. నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం "నారిశక్తి" కార్యక్రమంలో భాగంగా, ఈ వారం కూడా మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు. వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల. గురించి అవగాహన కల్పించారు.మరియు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ లికల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణాలి పై ప్రజలకు చైతన్యం కల్పించారు.అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ "నారి శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కోతిని బంధించిన గ్రామస్తులు




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (నినా దం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని విజయనగరం గ్రామంలో గత పది రోజులుగా పలువురిని గాయపరిచిన కోతిని ఎట్టకేలకు గురువారం గ్రామస్తులు బంధించారు. గ్రామంలో ప్రతిరోజు సంచరిస్తూ దాదాపు పది మంది మహిళలను గాయపరిచింది. కోతి భయానికి గ్రామస్తులు కట్టెలు పట్టుకొని పక్క ఇళ్లకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కౌటాల సెక్షన్ అధికారి తులసి దాస్ నాయక్, బీట్ ఆఫీసర్ శ్రీదేవి గ్రామాన్ని సందర్శించి కోతిని పట్టుకునేందుకు గ్రామస్తుల సహకారం కావాలని కోరారు. గ్రామంలో గత రెండు రోజులుగా ప్రయత్నించి నప్పటికీ కోతి చిక్కలేదు. గురువారం ఉదయం పదకొండు గంటల ప్రాంతంలో గ్రామంలోని రాయప్ప అనే వ్యక్తి ఇంటి లోకి రాగా అతడు దానిని చాకచక్యంగా పట్టుకొని గోనే సంచి లో బంధించాడు. పట్టుకున్న కోతిని ప్రాణాలతో సిర్పూర్ అడవి లోని రైల్వే బ్రిడ్జిపై వదిలేశారు. గత పది రోజులుగా కోతి భయంతో బిక్కుబిక్కుమని గడిపిన గ్రామస్తులు కోతిని బంధించడంతో ఊపిరి పీల్చుకున్నారు. సంతోషంలో మునిగిపోయారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసుల సైకిల్ ర్యాలీ



**కాగజ్ నగర్ నినాదం అక్టోబర్ 30:** శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివి ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ కాగజ్ నగర్ పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 09:30 నుండి, ప్రారంభమైన సైకిల్ ర్యాలీ కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్ నుండి హనుమాన్ మందిర్, రాజీవ్ చౌక్, మార్కెట్ ఏరియా, అంబేద్కర్ చౌరస్తా వరకు తిరిగి అంబేద్కర్ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా మీదుగా లారీ చౌరస్తా వరకు కొనసాగింది విధినిర్వాహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన పోలీసులను స్మరించుకుంటూ సైకిల్ ర్యాలీ పట్టణంలో ప్రధాన వీధుల గుండా కొనసాగింది ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డి.ఎస్.పి వహీయుద్దీన్ టౌన్ సిఐ ప్రేమ్ కుమార్ వివిధ మండలాల సిఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నిర్మల్ నుంచి అరుణాచలానికి ఆర్టీసీ సర్వీస్



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 30 (నినాదం):** నిర్మల్ నుండి అరుణాచలానికి ఆర్టీసీ బస్సు..పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి నవంబర్ 7 వ తేదీ రోజు కలియుగ కైలాసం అయిన అరుణచలానికి సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. ఈ బస్సు నవంబర్ 7 వ తేదీ రోజు మధ్యాహ్నం ఒంటి గం!!కు నిర్మల్ బస్టాండ్ నుండి బయలు దేరి మరుసటి రోజు ఉ!! 6 గం!! లకు ఆంధ్రప్రదేశ్ లోని కానిపాకం చేరుకుంటుంది.కానిపాకంలో గల వార సిద్ధి వినాయకుణ్ణి దర్శించుకొని మధ్యాహ్నం తమిళనాడులోని లక్ష్మి అమ్మవారి గోల్డెన్ టెంపుల్ చూసుకొని సాయంత్రం తిరువన్నామలైలోని అరుణా చలం చేరుకుంటుంది. సాయంత్రం అరుణాచలేశ్వరుణ్ణి దర్శించుకొని కార్తీక దీపాలు వెలిగించి 14 కి.మీ. గిరి ప్రదక్షిణ చేస్తాము.ఆ రోజు అరుణాచలంలోనే బస .తెల్లవారు కలియుగ వైకుంఠం అయిన తిరుపతి చేరుకుంటాము. అక్కడ దిగువ తిరుపతిలో శ్రీనివాస కంప్లెక్స్ లో ఎస్.ఎస్.డి. టోకెన్ లు తీసుకొని వారు ఇచ్చిన సమయంలో శ్రీవారిని దర్శించుకొంటాము.దిగువ తిరుపతిలో గల గోవింద రాజులు,అలివేలు మంగ దర్శనం, కొండపైన శ్రీవారి పాదాలు, పాప నాశనం,ఆకాశాగంగా వివిధ గుళ్ళు గోపురాలు దర్శించుకొని తిరిగి 5 వ రోజు నిర్మల్ చేరుకొనును.ఈ యాత్ర 5 రోజులు ఉంటుంది.ఒకరికి రాను పోను కలిపి ఒకరికి 6300/- రూ!! లు ఉంటుంది. భోజన వసతి సౌకర్యం ప్రయాణికులవే ఉంటాయి.ఈ యాత్ర వెళ్లదలచిన వారు ముందస్తుగా ఆన్ లైన్ ద్వారా కాని నిర్మల్ బస్టాండ్ లో కాని ముందస్తు బుకింగ్ చేసుకోవాలని ఆయన తెలిపారు.మరిన్ని వివరాలకు 9959226003, 83280 21517, లేదా 7382842582 లో సంప్రదిం చాలని డిపోమేనేజర్ తెలిపారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
### -జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు



**సుల్తానాబాద్, అక్టోబర్ 30(నినాదం):** అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని పెద్దపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకెపి సెంటర్లను ప్రారంభించి,తడిసిన ధా న్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాల ని, లేనియెడల పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీ ఆధ్వ ర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించా రు.గురువారం సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ఆ ధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ యన మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలోని బిజెపి శ్రేణులు రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. బిజెపి పార్టీ ఎప్పు డు రైతులకు అందుబాటులో ఉంటుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, వైస్ ప్రెసిడెంట్ శనిగరపు రమేష్, కా ర్యదర్శులునాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు అందిస్తా

**విశ్రాంత సిటీఓ అయోధ్య శర్మ**



**చింతపల్లి, అక్టోబర్ 30(నినాదం) :** విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించడం తో పాటు ప్రతిభ కలిగిన విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు అందించడమే తన లక్ష్యమని రిటైర్డ్ సిటిఓ, ఆది త్యుని అయోధ్య శర్మ అన్నారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలను అందించేం దుకు పాఠశాలలో గురువారం జరిగిన సమావే శంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు రామవత్ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన కుమారుడు స్వర్గీయ నవీన్ కుమార్ శర్మ జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతిని అందజేస్తానని అన్నారు. అదేవిధం గా అత్యంత పేదవారికి సహాయం చేయడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి క్రమశిక్షణతో మెలిగిన విద్యార్థులకు బీటెక్, ఎంబిబిఎస్ లాంటి చదువులను చదివించడానికి ఆర్థిక సాయం అందజేస్తానని ఆయన హామీ ఇచ్చా రు. పాఠశాల ఆవరణలో అసంపూ ర్తిగా ఉన్న డ్రామా స్టేజి నిర్మాణం కోసం ఆర్థిక సాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాఠ శాలలో చదివిన విద్యార్థిగా, తన గ్రామ పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం తనకు ఎంతో సంతోషా న్ని ఇస్తుందన్నారు. ప్రధా నంగా విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించి, ఉత్తమ ఫలితా లు సాధించాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా గత ఏడాది పది లో ఉత్తమ ఫలితాలు సాధించిన కీర్తనకు 20వేల రూపాయలు వి .లోకేష్, కే. శ్రావణి లకు 15 వేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. అదేవిధంగా లోకేష్ తల్లి కవితకు కుట్టు మిషను కొనుగోలు చేయడానికి 7,000 లను బహుమతిగా అందజే శారు. మాజీ సర్పంచ్, మాజీ ఎంపి టిసి, నట్వ గిరిధర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అయో ధ్య శర్మ అందిస్తున్న ఆర్థిక సహకారం మరువ లేనిదన్నారు. ముందు ముందు పాఠశాల అభివృ ద్ధికి మరింత సహకారం అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు రామావత్ లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి సహకారం అంది స్తున్న అయోధ్య శర్మకు కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ రాజకుమార్, ఉపాధ్యాయులు కే. జగ్రామ్ , అనంతరెడ్డి , కిషన్ లాల్ , అచ్చాలి , సుందర య్య ,శ్రీధర్ రావు , ఏడుకొండలు, వెంకటయ్య, వినోద్ , ఉపారాణి ,సంధ్య ,వనజ, కిరణ్ కుమా ర్, అంజనేయులు, రవి , కృష్ణ, మాజీ సర్పంచ్ కొమిరిశెట్టి వెంకటయ్య, పిల్లి వెంకన్న, విగ్రహాల మన్మధ చారి , ఎన్నం శేఖర్ , బొలుసాని సత్యనా రాయణ, ఉప్పల యాదయ్య, వీరమల్ల యాదయ్య , ఎల్లంకి రవి, నామ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టానికి పరిహారం అందేలా ప్రభుత్వం కృషి





**పంట నష్టం అంచనాల తయారీకి ఆదేశాలు జారీ**

**మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 30: (నినాదం):** మొంథా తుఫాన్ కారణంగా పేద ప్రజలు కోల్పోయిన ఇండ్లు, పశువులు, పంట, ఇతర నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి గురువారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన కాల్వ ఒడ్డు బ్రిడ్జ్, నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ లలో పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వాతావరణ శాఖ మొంథా తుఫాన్ పై సమాచారం అందించిన వెంటనే జిల్లా కలెక్టర్, యంత్రాంగంను అప్రమత్తం చేసి ముందస్తు చర్యలో భాగంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను రిలీఫ్ క్యాంపులకు తరలించడం జరిగిందని అన్నారు. రిలీఫ్ క్యాంపులో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన భోజన సౌకర్యాలు కల్పించామని అన్నారు.రాత్రి నిద్ర పోకుండా ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదను ప్రతి అరగంటకు ఒకసారి మానిటర్ చేస్తూ జిల్లా యంత్రాంగం పని చేసిందని మంత్రి ప్రశంసించా రు.మున్నేరు నది 26 అడుగుల ఎత్తులో ప్రవహించిందని, నెమ్మదిగా నీటి ప్రవాహం తగ్గుతుందని మంత్రి అన్నారు. మున్నేరు నది పరివాహక ప్రాంతంలో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడిన కలెక్టర్, పోలీసులకు, మున్సిపల్ కమీషనర్, ఇతర యంత్రాంగానికి మంత్రి అభినందనలు తెలియజే శారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట నష్టం అంచనాలను తయారు చేయాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి తెలిపారు. జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పక్కా రిపోర్టు అధికారులు తయారు చేస్తారని మంత్రి తెలిపారు.తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయిన నష్టపోయిన ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 11 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు.ప్రస్తుత సీజన్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేస్తే భవిష్యత్తులో ఖమ్మం నగరానికి ఎటువంటి ప్రమాదం ఉండదని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ పూర్తి చేయడంలో ప్రజలు సహకారం అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.అనంతరం మంత్రి దంసలాపురం వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించి పరిశీ లించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్**





**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 30 (నినాదం) :** తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు,లారీల ఏర్పాటులో నిర్లక్ష్యం వహించినందుకు గాను ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేశారు . తుఫాను కారణంగా గత రెండు, మూడు రోజులు గా వర్షం వల్ల కొనుగోలు కేంద్రం లోని ధాన్యం తడిసిపోయింది. కొంత మంది రైతులనుండి ధాన్యం కొన్నప్పటికి సకాలంలో లారీ రాకపోవటం ,టార్పాలిన్లు లేకపోవడంతో ధాన్యం తడిసి పోయింది.సెంటర్ ఇన్చార్జి తమకు టార్పాలిన్లు ఇవ్వలేదని, కొన్న ధాన్యాన్ని తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయలేదని రైతులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసారు. ఈ విషయంపై ఆగ్రహించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకుగాను కేంద్రం ఇంచార్జ్ కి షో కాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ధాన్యంకొనుగోలు కేంద్రాల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని, దీనివల్ల ధాన్యం తడిసిపోయి రైతులు ఇబ్బందులు పడతారని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి , డి ఎస్ ఓ వెంకటేష్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ ,మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ఉన్నారు.

## విద్యార్థులు నిత్యం కొత్త నైపుణ్యాన్ని పెంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 30 (నినాదం) :** విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు కలెక్టర్ కు ఘన స్వాగతం పలికి కళాశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్ లు ఇతర సదుపాయాలను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. బోధన సౌక ర్యాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల గురించి అధ్యాపకు లను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్మితమైన హాస్టల్ భవనాన్ని సంద ర్శించి అందులో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. రెండు మూడు రోజుల్లో హాస్ట ల్ భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు వసతి కల్పించే విధంగా అన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ హాస్టల్ ఆవరణలో మొక్కను నాటారు. అనం తరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా ర్థులకు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని, ఇప్పుడు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిల్లో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా చదువుకోవాలన్నారు. గతంలో హాస్టల్ విషయంలో ఇబ్బంది ఉండేదని ఇప్పుడు ఇక్కడే వసతి గృహం కూడా ప్రారంభం కాబోతోందని తెలి పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ వచ్చి చదువుకునే విద్యార్థులకు ఈ కళాశాల ఆహ్లాదకర వాతావర ణాన్ని అందించే విధంగా కాపాడుకోవాలన్నారు. కలెక్టర్ కళాశాల సందర్శనకు వచ్చిన సందర్భంగా సిబ్బంది కలెక్టర్ ని శాలువాతో సత్కరించి మొమెంటో అందజేశారు. కళా శాల ప్రిన్సిపల్ జయచంద్ర, అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆంజనేయులు, మునిసిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర అధికారులు, విద్యార్థులు, కలెక్టర్ వెంట ఉన్నారు.

## బీఆర్ఎస్‌కు ఓటు వేయండి

**మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి**


**అల్వాల్, అక్టోబర్ 30 (నినాదం) :** గత బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకొని మరోసారి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ క్లస్టర్ శ్రీ నగర్ కాలనీ పరిధిలో మాజీ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి , స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.



NINADAM CINEMA

# నా నటనకు రిటైర్మెంట్ లేదు

**మాస్ జాతర హీరో రవితేజ**




'మాస్ జాతర' అంటూ ఆడియన్స్‌ను అలరించడానికి సిద్ధమయ్యారు హీరో రవితేజ. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో రవితేజ ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చినట్లు తెలిపారు. నటనకు రిటైర్మెంట్ తీసుకోను. నా చివరి శ్వాస వరకూ నటిస్తూనే ఉంటాను. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోను. అందుకే అవి నన్ను ప్రభావితం చేయవని రవితేజ తెలిపారు.ఈ సినిమా కొంచెం ఆలస్యమైంది. దీని చిత్రీకరణలో నాకు కొన్ని గాయాలు అయ్యాయి. వాటి కారణంగానే చాలాసార్లు వాయిదా పడింది. సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నాం, తర్వాత వేసవిలో రావాలనుకున్నాం, వినాయక చవితికి రిలీజ్ చేద్దాం అనుకున్నాం.. ఆ తేదీలేవీ కుదర్లేదు. ఇన్ని రోజులకు విడుదల చేస్తున్నాం. ఇదే సరైన సమయమని అనుకుంటున్నా. ఏది జరిగినా మన మంచికే. నా కెరీర్‌లో సినిమా ప్రారంభించిన తర్వాత ఇంత ఆలస్యం ఎప్పుడూ కాలేదు. మొదటిసారి ఇలా జరిగిందన్నారు. జయాపజయాలను నేను పట్టించుకోను. నా పని చేస్తూ వెళ్తాను. ఎవరికైనా నేను ఇచ్చే సలహా ఇదే. మన పనిని వందశాతం కష్టపడి చేస్తూ వెళ్తే ఏదో ఒకరోజు దానికి తగిన ఫలితం వస్తుందని నమ్ముతాను. ఆత్మవిశ్వాసం తగ్గిపోతే ఏదీ సాధించలేరు. అన్నిటికంటే మనపై మనకు నమ్మకం ముఖ్యం.

## వశిష్ట మల్లిడిని లైన్‌లో పెట్టిన రవితేజ



టాలీవుడ్ యాక్టర్ రవితేజ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులు, ఫాలోవర్లను ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే. భాను బోగవరపు డైరెక్షన్‌లో నటిస్తోన్న మాస్ జాతర నేటినుంచి థియేటర్లలో సందడి చేయనుంది. రవితేజ మరోవైపు కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్‌టీ 76 ప్రాజెక్ట్‌ను కూడా లైన్‌లో పెట్టగా.. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ రెండు సినిమాలు విడుదల కాకముందే రవితేజకు సంబంధించిన మరో ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. రవితేజ ఈ సారి చిరంజీవి డైరెక్టర్‌తో సినిమా చేసే చేస్తున్నాడన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఇంతకీ అతడెవరనే కదా మీ డౌటు. బింబిసారతో సూపర్ హిట్ అందుకుని ప్రస్తుతం చిరంజీవితో విశ్వంభర తెరకెక్కిస్తున్న వశిష్ఠ మల్లిడి. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ ఇటీవలే రవితేజకు ఓ ఐడియా చెప్పాడని వార్తలు వస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ క్రేజీ కాంబోలో సినిమా ఒకే అవుతుందా..? అనేది ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే ఇప్పటికే రవితేజ, నవీన్ పొలిశెట్టి కాంబోలో సినిమా వస్తుందని.. పాపులర్ రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈ ఇద్దరి కోసం ఓ కథ రెడీ చేశాడని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. మరి వశిష్ఠ డైరెక్ట్ చేయబోయేది ఈ ప్రాజెక్టేనా..? లేదంటే సెపరేట్ సినిమా ఉండబోతుందా..? అనేది తెలియాల్సి ఉంది.

## రాజమౌళి-మహేశ్‌బాబు కాంబో

**కొత్త సినిమా విశేషాలు పంచుకోనున్న రాజమౌళి**





రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా ఒక సినిమా రూపొందుతోంది. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాని 'ఎస్-ఎస్ఎంబి 29' అని, గ్లోబ్ ట్రాట్టింగ్ మూవీ అని రకరకాలుగా పిలుస్తు న్నారు. అయితే ఈ సినిమాకి సంబంధించిన పూజా కార్యక్రమం చాలా సీక్రెట్‌గా జరిపించారు రాజమౌళి. హైదరా బాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్లో చాలా సీక్రెట్‌గా, పగడ్బందీగా ఓపెనింగ్ జరిపి, ఆ రోజు నుంచే కొన్నాళ్లపాటు షూటింగ్ కూడా జరిపారు. ఇటీవలే ఒక షెడ్యూల్ షూటింగ్ కోసం కెన్యా కూడా వెళ్లి వచ్చింది టీమ్. ఇప్పుడు ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, నవంబర్ 15వ తేదీన హైదరాబాద్ వేదికగా ఈ సినిమాకి సంబంధించి ఒక పెద్ద ఈవెంట్ నిర్వహి స్తున్నారు. రాజమౌళి. కే.ఎల్. నారాయణ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకి విజయేంద్ర ప్రసాద్ కథ అందించారు. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఈవెంట్‌లో సినిమాకి సంబం ధించిన అనేక విషయాలను వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా రాజమౌళి తన సిని మాలు మొదలుపెట్టేముందు ఒక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, సినిమా ఎలా ఉంటుందో ముందే చెప్పేస్తారు. కానీ ఈ సినిమా విషయంలో మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నారు.

## మార్చి 19న లాక్ చేసిన టాక్సిస్

'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ నటుడు యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్ యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు వార్తలు వచ్చాయి. సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండడంతో విడుదల తేదీ మారబోతుందని టాక్ వచ్చింది. అయితే ఈ రూమర్స్‌పై తాజాగా చిత్రబృందం స్పందిస్తూ.. విడుదల తేదీలో మార్పులు లేవంటూ ప్రకటించింది. చెప్పిన డేట్ ప్రకారమే వచ్చే ఏడాది మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కియారా అద్వానీ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.




## మహాకాళిగా కన్నడనటి భూమిశెట్టి






తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబవు తోంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ చిత్రంలో మహాకాళిగా కన్నడ నటి భూమి శెట్టి నటించనున్నట్లు తెలిపారు. 'విశ్వంలోనే అత్యంత శక్తిమంతమైన సూపర్ హీరోలు రానున్నారు' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. భూమి శెట్టి ఇటీవల 'కింగ్డమ్'లో కనిపించిన విషయం తెలిసిందే. అందులో సత్యదేవ్ భార్యగా ఆమె అలరించారు. ఇక 'మహా కాళి' షూటింగ్ ఇప్పటికే 50 శాతం పూర్తయినట్లు సమాచారం . ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటిస్తున్నారు. గతంలో ఈ సినిమా గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.

## నేడు బాహుబలి : ది ఎపిక్ విడుదల

**బాహుబలి-3పై ప్రేక్షకుల్లో ఉత్కంఠ**




తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన 'బాహుబలి: ది బిగినింగ్' , 'బాహుబలి: ది కన్‌క్లూజన్ సినిమాలు ఇప్పుడు ఒకే వెర్షన్‌గా 'బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' టైటిల్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్స్ గురువారం రాత్రి నుంచే ప్రారంభం కానుండగా, అన్ని ఫార్మాట్లలో సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. కొద్ది రోజులుగా ' బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' చివర్లో బాహుబలి 3 పై ప్రకటన ఉంటుందంటూ ప్రచారం జోరుగా సాగింది. అయితే, నిర్మాత శోభు యార్లగడ్డ ఇప్పటికే ఈ రూమర్లపై క్లారిటీ ఇచ్చారు. బాహుబలి 3 ప్రాజెక్ట్ గురించి ఇంకా చాలా వర్క్ చేయాల్సి ఉందని, ప్రస్తుత ఎడిట్‌లో అలాంటి ఎలాంటి ప్రకటన లేదని ఆయన స్పష్టం చేశారు. బాహుబలి 3 ప్రస్తావన లేకపోయినా, ఓ సర్ప్రైజ్ మాత్రం ఉండవచ్చని శోభు ఇటీవలే సూచించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అదేంటో తెలుసుకోవడానికి అందరూ ఎదురు చూస్తుండగా, ఇప్పుడు రాజమౌళి పరోక్షంగా దానిపై క్లారిటీ ఇచ్చినట్లు కనిపిస్తోంది. 'బాహుబలి: ది ఎపిక్' ప్రమోషన్స్‌లో భాగంగా విడుదలైన రాజమౌళి, ప్రభాస్, రానా చిట్‌చాట్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గంటకుపైగా నిడివి గల ఈ వీడియోలో సినిమా వెనుక జరిగిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బాహుబలి: ది ఎపిక్'లో అవంతిక లవ్ స్టోరీ, కొన్ని పాటలు, కొన్ని సన్నివేశాలు కటింగ్‌లో తొలగించాం. కథాంశాన్ని మరింత సూటిగా చూపించడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు. అలాగే, అందరూ బాహుబలి 3 వస్తుందని అనుకుంటున్నారని ప్రస్తావిస్తూ, అది కాదు అని స్పష్టంచేశారు. కానీ, ఒక స్పెషల్ సర్ప్రైజ్‌ను మాత్రం కన్ఫర్మ్ చేశారు. రాజమౌళి వెల్లడించిన ప్రకారం, బాహుబలి ఎపిక్ వెర్షన్ ఇంటర్వెల్‌లో 3డి యానిమేషన్ టీజర్ ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ టీజర్ ద్వారా బాహుబలి యూనివర్స్ కొనసాగనుందని చెప్పారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787